*Issued on 12-12-61*

Volume. III

No. 5

10th March, 1961
( Friday )
19th Phalguna 1882 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Government Motions ... | 320–323 |
| re: Constitution of the Committee on Public Accounts | |
| re Constitution of the Committee on Estimates | |
| re Constitution of the Committee of Privileges | |
| Annual Financial Statement (Budget) for 1961-62 | |
| Voting of Demands for Grants : | |
| Demand No. XXIII—Co-operation—Rs. 1,84,78,800 (Passed) .. | 324–379 |
| Demand No. XXXV—Local Administration —Rs. 68,13,800<br>Demand No. XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works —Rs. 5,34,19,300 (Not concluded) | 379–419 |

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[Part II - Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

---

*Twenty sixth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 10th March, 1961*

The House met at Half Past Eight of the Clock

*[Mr Speaker in the Chair]*

QUESTIONS AND ANSWERS

( SEE PART I )

## GOVERNMENT MOTIONS

### *Constitution of the Committee on Public Accounts*

**The Chef Minister (Sri D. Sanjivayya):* Sir, I beg to move:

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (2) of rule 165 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1961-62."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (2) of rule 165 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1961-62."

The motion was adopted.

*Sri D. Sanjivayya.* Sir, I beg to move :

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Public Accounts of this House for the financial year 1961-62"

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr Speaker :* The question is :

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Public Accounts of this House for the financial year 1961-62."

The motion was adopted.

*Mr. Speaker :* In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 3 p. m. on 15th March, 1961 as the date on or before which notice of nominations for election to the Committee on Public Accounts should reach the Secretary, Legislature.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, eighteen, there will be an election, the date and time of which will be intimated later.

*Constitution of the Committee on Estimates.*

**Sri D Sanjivayya :* Sir, I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 185 of the Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Estimates for the financial year 1961-62"

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker* · The question is :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 1`5 of the Rules of Procedure and Condnct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Estimates for the financial year 1961-62."

The motion was adopted

*Sri D. Sanjivayya*: Sir, I beg to move:

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1961-62."

*Mr. Speaker*: Motion moved

(Pause)

*Mr. Speaker :* The question is:

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1961-62."

The motion was adopted.

*Mr. Speaker :* In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 3 P M. on 13th March, 1961 as the date on or before which notice of nominations for election to the Committee on Estimates should reach the Secretary.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, eighteen, there will be an election, the date and time of which will be intimated later.

## *Constitution of the Committee of Privileges*

**Sri D. Sanjivayya :* Sir, I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 172 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, fifteen members from among their number to be members of the Committee of Privileges for the financial year 1961-62."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 172 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, fifteen members from among their number to be members of the Committee of Privileges for the financial year 1961-62."

The motion was adopted.

*Mr Speaker :* In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional reprsentation by means of single transferable vote, I fix 3 P. M. on 14th March, 1961, as the date on or before which notice of nominations for election to the Committee of Privileges, should reach the Secretary, Legislature.

If the number of candidates nominated exceeds the number of vacancies, to be filled, namely 15, there will be an election, the date and time of which will be intimated later.

14 మార్చి 1961 సాయంత్రం 3 గంటలలోపుగా నామినేషన్స దాఖలు చేయవలెను. అవసరమైనదానికంటె సంఖ్య ఎక్కువఅయితే. తరువాత ఎన్నిక తేది నిర్ణయించెదను.

# ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961-62—VOTING OF DEMANDS FOR GRANTS

## *DEMAND No XXIII—Co-operation Rs.* 1,84,78,800

*శ్రీ బసవ మానయ్య (ఆంథోల్) : అధ్యక్షా, ఈ కో-ఆపరేషన్‌కు సంబం
ధించిన పద్దులో ప్రభుత్వం సూచించినదానిలో నామినేషన్‌పద్ధతి సరైనటు
వంటిది కాదు. ఇది ప్రభుత్వం గట్టిగా ఆలోచించాలి

తెలంగాణాప్రాంతానికి సంబంధించి **grain banks** ప్రతి గ్రామానికి
ఒకటి స్థాపించబడియుండెను. గ్రామానికి సంబంధించిన పటేల్, పట్వారీలు,
యితరవ్యక్తులు మొదలైనవారు దీనికి అధికారులు. అప్పుడు లెవీఅని ప్రతి
మణుగుకు ౫, 10 శేర్లు చొ. వసూలు చేసెడివారు ఇది కో-ఆపరేటివ్ విధానం
మీదనే తయారయినది నూర్లు, వేల, మణుగులు వసూలుచేసి ప్రతిసంవత్సరం
రైతులకు ధాన్యం వాడుకొనుటకు యిచ్చి మళ్ళీ వసూలుచేసే విధానం
ఉండేది దానికి ౫, 6, 10 సంవత్సరాలనుంచికూడ ఆడిట్ లేదు. ఎంత వసూలు
అయినది, ఎంత నిలవఉన్నది—ఆడిట్ లేదు. ఈవిధంగా చిన్నరైతులనుంచి
ప్రతిగ్రామంలో వసూలుచేసి ఉంచినధాన్యం, పెత్తందార్లు తమ స్వంతానికి
వాడుకొని తినేశారు. కొన్నికోట్లు నష్టం జరిగింది. ప్రభుత్వం ఎందుకు అడిట్
చేయించలేదు ? ప్రత్యేకంగా రైతులకు సహాయం జరుగుతుందని ప్రతి
మణుగుకు కొన్ని శేర్లు చొ. వడ్లు వసూలుచేసి ఉంచిన ధాన్యాన్ని అధ్యక్షులు,
కార్యదర్శులు మొదలైన పెత్తందార్లు అంతా దుర్వినియోగం చేశారు పేద
రైతులకు సహాయం జరుగుతుందని, అసలు సహకారసంఘాల ద్వారా పరస్పర
సహాయం జరుగుతుంది అనేదానికే విరుద్ధముగా, చేశారు

తెలంగాణాలో ప్రతి తాలూకాకు "టాకా" లు ఉన్నవి. మెంబర్సు
నుంచి రు ౫0లు చొ వసూలుచేశారు. ఈ "టాకా" లు ప్రతి తాలూకాలలో
రైతులకు అవసరమైనటువంటి ఇనుము, యితరవస్తువులు తెచ్చి సప్లైచేయుటకు
స్థాపించారు. 1946, 47 లో నైజాం ప్రభుత్వకాలంలో వాటిని స్థాపించారు
కొన్ని లక్షలరూపాయలు వాటికి అప్పుయిచ్చారు. ప్రజలనుంచి షేర్సుధనం
వసూలుచేశారు. ఇదంతా కొన్నిలక్షలు, కోట్లు, యీ టాకాలలో ఉండిపోయి
నది. అవి తాళాలువేసిఉన్నవి జోగిపేట టాకాకుకూడ తాళం ఉన్నది. ఆడిట్
కూడ లేదు. కొన్నిలక్షల రూపాయలు ఎవరో కొందరు అధ్యక్షులు, కార్య
దర్శులు స్వంతానికి వినియోగం చేసుకొంటున్నారు. టాకాలలో లక్షలు,
కోట్లు ఉన్నడబ్బు ఆడిట్ చేయించి, ఎవరివద్ద సొమ్ము రావాలో రాబట్టేందుకు
ప్రభుత్వం గట్టిచర్య తీసుకోవాలి. ప్రభుత్వం దీనిపై ఆలోచిస్తుందని ఆశిస్తున్నాను.

వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీస్, ఉన్ని కో-ఆపరేటివ్ సొసైటీస్, సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీస్-మొదలైన కో-ఆపరేటివ్ సొసైటీస్ ఎన్నో ఉన్నవి బలవంతరాయ్ మెహతా కమిటీ రిపోర్టు ప్రకారం ప్రతి పల్లెటూరిలో ఉన్న రైతులు, వారు ఏ వృత్తులవారైతే ఆ వృత్తులకు సంబంధించి సహకార సంఘాల ద్వారా సంబంధం పెట్టుకొని ప్రగతిగా పోవాలనే దృక్పథంతో ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అది జయప్రదంగా సాధించాలి కో-ఆపరేటివ్ సొసైటీలలో ఆడిట్ జరిగినప్పుడు ఆడిట్ రిపోర్టు 4, 5 సంవత్సరాలు అయినా సొసైటీలవారికి రావడంలేదు జోగిపేట వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ, రంగంపేట మెదక్ తాలూకా మొదలైన గ్రామాల లిస్టు గృహపరిశ్రమల మంత్రికి, కో-ఆపరేషన్ మంత్రికి పంపాను ఆడిట్ జరిగిన తరువాత తొందరగా సొసైటీలకు రిపోర్టుపోతే వారు ఏ విధంగా మార్పులు తేవాలో తెలుస్తుంది. అందుచేత ఆడిట్ రిపోర్టు తొందరగా ఆ సొసైటీలకు ప్రభుత్వం పంపాలి.

చేనేతవారం జరిగినప్పుడు ధరలు తగ్గించి అమ్మటకు ప్రభుత్వం సబ్సిడీ యిస్తోంది. రూపాయకు అణా, రెండణాలు యిస్తారు. అయితే ఈ సబ్సిడీ 2, 3, 4 సంవత్సరాల వరకు రావడంలేదు ఈ సబ్సిడీ ఇవ్వడంలో చాల ఆలస్యం జరుగుతున్నందున ఆ సంఘాలకు చాల కష్టమవుతోంది ఆ సంఘాలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ తొందరగా పంపే ఏర్పాటు చేయాలి వివిధప్రాంతాల నుంచి వత్తిడి ఇచ్చిన తరువాత డిపార్టుమెంటులో staff లేదని ప్రైవేటు ఆడిటర్సుచేత ఆడిట్ చేయించుకోవలెనని అన్నారు అయితే ప్రైవేటు ఆడిటర్సుచేత ఆడిట్ చేయిస్తే నష్టము వస్తోంది వారికి రోజుకు 10 రూపాయలు యివ్వాలి. ఆడిట్ అయి శాంక్షన్ అయిన తరువాత మళ్ళీ ప్రభుత్వ ఆడిటరుకు ఇవ్వాలి. ఆడిట్ చేయని ప్రభుత్వ ఆడిటర్‌కు ఆడిట్ పేరుమీద తీసుకొంటున్నారు శ్రమచేసిన వారికి ప్రతిఫలం లేదంటే సహకార సంఘాల ద్వారా సహాయం చేస్తామని చెప్పే ప్రభుత్వ పాలసీకి విరుద్ధముగా జరుగుతోంది. ప్రైవేటు ఆడిటర్సునుంచి ఆడిట్ చేయించిన తరువాత కూడ గవర్నమెంటు ఆడిటర్‌కు ఫీజు ఇవ్వాలంటే కష్టముగా ఉన్నది ఇది ప్రభుత్వం తీసివేయాలి సంఘాలు కోరితే ప్రభుత్వ ఆడిటర్సు తప్పక ఆడిట్ చేయాలి. జోగిపేట వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీవారికి నాలుగు వేల రూపాయల ఆదాయం వచ్చిందని వార్షిక రిపోర్టులో చూపించారు. కాని రెండు వేలు ఆడిటరుకు అయినది అక్కడ సభ్యుల సంఖ్య 700 వారు శ్రమచేసిన ఫలితము నుంచి అంత డబ్బు ఆడిటరుకు పోతున్నదంటే, ఇది కో-ఆపరేటివ్ సంస్థల ధ్యేయానికే విరుద్ధము. ఇది ఆలోచించి ప్రభుత్వ ఆడిటర్సుచేత ఆడిట్ చేసే ప్రయత్నం చేయించాలి.

హౌసింగ్ సొసైటీస్ గురించి చెప్పాలి తాలూకా ప్రాంతాల్లో, జిల్లా ప్రాంతాల్లో ఇండ్లులేక చాల కష్టముగా ఉన్నది. ఇండ్ల సొసైటీలు రిజిస్ట్రేషన్ చేయించాలంటే కొన్ని సంవత్సరాలు ఆలస్యం అవుతోంది రిజిస్టరు అయితే డబ్బు శాంక్షన్‌కు ఒక సంవత్సరం ఆలస్యం. శాంక్షన్ అయిన తరువాత ఇవ్వడానికి ఒక సంవత్సరము ఆలస్యం. ఉదాహరణకు జోగిపేట హౌసింగ్ సొసైటీ రిజిస్ట్రేషన్‌కు ఒక సంవత్సరం అయినది డబ్బు శాంక్షన్‌కు ఒక సంవత్సరం అయినది ప్రపోజల్సు పోయినా శాంక్షన్ అయి రావడంలేదు. సహకారసంఘాల ఉద్దేశం ఏమిటి? మార్కెటింగ్ సొసైటీలు ఉన్నాయి. ధాన్యం పెట్టి డబ్బు తీసుకోవా లన్నారు ఇందుకు సంబంధించి సొసైటీలు, చేనేతకు సంబంధించి సొసైటీలు, గృహపరిశ్రమలకు సంబంధించి సొసైటీలు, ఇన్ని రకాల సొసైటీలు స్థాపించుకోవలసి వచ్చినప్పుడు సమయానికి రిజిస్ట్రేషన్ కాకపోవడం, డబ్బు దొరకకపోవడంవల్ల, అసలు ఉద్దేశానికి దూరం అయిపోతున్నాం మా కాన్‌స్టిట్యూయన్సీ లోని జోగిపేటలో ఉన్నటువంటి బిచ్చగాళ్లందరూచేరి, తాము బిచ్చమెత్తుకొనే వృత్తి వదలివేసి, చాపలు అల్లుకొని బ్రతుకుతామని చెప్పి, "మేచ్ మేకర్స్ సొసైటీ" అని ఒక సొసైటీని స్థాపించుకొంటే ఆ సొసైటీని రిజిస్టర్ చేయటానికి ప్రభుత్వానికి ఆరునెలలు పట్టింది. తాము చాపలు అల్లుకొని, మార్కెట్‌లో అమ్ముకొని బ్రతకటానికి అవసరమైన సౌకర్యాలు కల్పించండి, ఆర్థికసహాయం చేయండి అని వారు ప్రభుత్వాన్ని కోరితే, ఇంతవరకు ఆర్థిక సహాయం చేయలేదు పంజాబ్‌లో ప్రతి వీధిలోను కుటీరపరిశ్రమలు, గృహ పరిశ్రమలు కో-ఆపరేటివ్ సొసైటీపద్ధతి ప్రకారం అభివృద్ధి చెందిఉన్నవి అక్కడ ప్రభుత్వం ఆ సొసైటీలకు అప్పులిచ్చి, ఆ పరిశ్రమలను అభివృద్ధిలోకి తీసుకువస్తున్నది చేతివృత్తులకు సంబంధించిన సహకార సంఘాలకు ప్రభుత్వం డబ్బు సహాయం చేయవలసిఉన్నది గ్రామాలలోని ప్రజలు ఏదో ఒక సహకార సంఘంతో సంబంధం కలిగిఉంటారు కాబట్టి ఆ సహకార సంఘాలకు ప్రభుత్వం సమయానికి అప్పులిచ్చి, సహాయం చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : 'హాండ్‌లూమ్‌స్ గురించి స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ డిమాండ్ క్రింద వస్తుందా? కో-ఆపరేషన్ డిమాండ్ క్రింద వస్తుందా?' అన్న సమస్య వచ్చింది. హేండ్‌లూమ్‌స్‌కు సంబంధించిన కో-ఆపరేటివ్ సొసైటీస్ గురించి ఇప్పుడు మాట్లాడండి. హేండ్‌లూమ్‌స్‌కు చేయవలసిన ఆర్థికసహాయము మొదలైన విషయాలు గురించి స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ డిమాండ్ సందర్భములో మాట్లాడండి.

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) అధ్యక్షా, హేండ్ లూమ్‌కు సంబంధించిన మొత్తము ఖర్చు కో-ఆపరేషన్ డిమాండ్ నుండి మీట్ కావటం జరుగుతున్నది. ఇంతకుముందు కో-ఆపరేషన్ మినిస్టర్ గారే, కో-ఆపరేషన్ డిమాండ్స్ మూవ్ చేసేటప్పుడు, తాము ఇచ్చే నోట్‌లో ఒక పేరా హేండ్ లూమ్‌కు ఎలాట్ చేయటం సంభవించింది. మొత్తం కో-ఆపరేటివ్ సొసైటీలతోపాటు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కూడ ఉన్నవి. అవి చాలా పెద్ద కో-ఆపరేటివ్ సొసైటీస్ కో-ఆపరేషన్ మినిస్టరుగారు వివరంగా కాకపోయినా, స్థూలంగానైనా హేండ్ లూమ్ గురించి తన నోట్‌లో ఇదివరకు మాదిరే ప్రస్తావిస్తారని అనుకొన్నాము కాని హేండ్ లూమ్ గురించి ఒక మాటకూడ ప్రస్తావించలేదు హేండ్ లూమ్ కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ క్రిందనే ఉన్నది. అది స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ క్రిందకు రాదు. హేండ్ లూమ్ చాలా ప్రధానమైన విషయము. కాని దానిని గురించి మంత్రిగారు తమ నోట్‌లో చెప్పకపోవటం—డిపార్ట్‌మెంట్ లెవెల్ నుండి ప్రభుత్వ స్థాయివరకు యీ హేండ్ లూమ్ విషయములో ఎంత నిర్లక్ష్యం చేయబడుతున్నదనే భావం ఏర్పడుతున్నది మంత్రిగారి 80 పేజీల ప్రసంగంలో హేండ్ లూమ్ గురించి ఒక్క మాటకూడ లేదు వ్యవసాయము తర్వాత ముఖ్యమైన పరిశ్రమ హేండ్ లూమ్ అంత ముఖ్యమైన పరిశ్రమ ఎడల —హేండ్ లూమ్ ఎడల—ఇంత నిరాదరణ ప్రభుత్వ స్థాయిలో ఎందుకు జరుగుతున్నదో అర్థంకాదు ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను

*సహకార దేవాదాయ ధర్మాదాయశాఖల మంత్రి (శ్రీ కె చంద్రమౌళి)· శ్రీ కోటయ్యగారు చెప్పిన ఒక్క విషయంతో నేను ఏకీభవిస్తున్నాను హేండ్ లూమ్ చిన్న ఇండస్ట్రీస్ క్రిందకు రాదు అది కో-ఆపరేషన్ క్రిందనే ఉన్నది. అయితే, హేండ్ లూమ్ వ్యవహారం ఎవరు డీల్ చేస్తున్నారో, ఆ మంత్రిగారు ఎక్కువ విషయాలు చెప్పగలరు అనే ఉద్దేశంతో అది జరిగింది. వేరే దురుద్దేశం ఏమీలేదు. హేండ్ లూమ్ ఇండస్ట్రీ ప్రాధాన్యతను గమనించకుండా, దానిని నిర్లక్ష్యము చేయాలనే దురుద్దేశము ప్రభుత్వానికి లేదు. దానికి ఉన్న ప్రాధాన్యత దానికి ఉన్నది. నాకు తెలిసినంతవరకు చెప్పటానికి నాకు అభ్యంతరం లేదు. కాని దానికి సంబంధించిన మంత్రిగారు చెబితే, సమగ్రంగా ఉంటుందనే ఉద్దేశముతో నేను హేండ్ లూమ్ గురించి పేర్కొనకపోవటం జరిగింది. అంతకుమించి వేరే అపోహ పడవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు సంబంధించిన విషయాలన్నీ—కో-ఆపరేటివ్ ఫార్మింగ్ వగైరాలన్నీ—కో-ఆపరేషన్ డిమాండ్

క్రిందకు వస్తాయి హేండ్‌లూమ్—వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు సంబంధించిన విషయాలన్నీ కో-ఆపరేషన్ డిమాండ్ క్రింద మాట్లాడండి. వాటికి సహాయం చేసే విషయాలు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డిమాండ్ చర్చ సందర్భములో మాట్లాడండి. అంతకంటే ఇందులో వేరే పెద్ద సమస్య ఏమిలేదు.

Small scale industries కు ఏమి సహాయం చేస్తున్నారో hand looms కు ఏమి సహాయం చేస్తున్నారో reply లో చెప్పవచ్చు.

*శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట): మీ నిర్ణయంతో ఏకీభవిస్తున్నాము. వచ్చిన సమస్యల్లా time. రోజంతా co-operation inlcuding handlooms కే కేటాయించి మరొక demand తీసుకోకపోతే న్యాయం జరుగుతుంది అది ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్: చూదాము. Opposition వైపునుంచి కొద్దిమందే పేర్లు యిచ్చారు. ఉన్నవారంతా కాంగ్రెసు వారే. అందుచేత ఒక్కొక్కరికి 6 నిముషాలు యిస్తాను

*శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం-జనరల్): అధ్యక్షా, సహకారసేద్యం యొక్క ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించింది అని సహకార సేద్యానికి ఎక్కువ ప్రాధాన్యం యిచ్చి ఆంధ్ర ప్రదేశ్‌లో దానిని విస్తరణ చేయడానికి పూనుకుంటుంది అని మంత్రిగారు యిచ్చిన note లో ఉన్నది. అందుకు చాల సంతోషిస్తున్నాము సహకార సేద్యం ప్రవేశపెట్టవలసిందే, దానికి ఎట్టి అభ్యంతరం లేదు. కాని సహకారసేద్యం ప్రవేశపెట్టడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సమిష్టి వ్యవసాయ క్షేత్రం అని పశ్చిమ గోదావరి జిల్లాలో ఒకటి, కృష్ణా జిల్లాలో ఒకటి పూర్వమే పెట్టామని మంత్రిగారు చెప్పారు. ఈ note లో 6 వ పేజీలో దానిని గురించి ఉన్నది. పశ్చిమ గోదావరి జిల్లాలో తోకపల్లి Co-operative Collective farm అని పెట్టారు అది 1105 ఎకరాలకుమాత్రమే పరిమితమై ఉన్నది. మొదట్లో ఒక G.O. వచ్చినది. G. O M. S. No. 1894, 13-10-1958. ఈ భూములు అంతకుపూర్వం నిరుపేద లంతా 25, 30 సంవత్సరాలనుంచి ఏక్‌సాల్ లీజెస్ మీద చేస్తున్నారు. అట్టిసందర్భంలో Joint farming Society పెట్టవలెనని సంకల్పించేస్తూ ప్రభుత్వం G. O ను Pass చేసినది. ఆ G. O. లో లోగడ ఆ భూములను సాగుచేస్తున్న కౌలుదారులను తప్పించకూడదు అని చెప్పారు. తప్పించిన ఎడల వారికి ప్రత్యామ్నాయ భూమిని సేద్యం నిమిత్తం ఏర్పాటు చేయవలెననికూడ G.O. లో ఉన్నది. ఆ G.O.ను

అనుసరించి సొసైటీలో members ను చేర్చుకొనే ప్రయత్నం చేసినారు. Deputy Collector, Deputy Registrar of Co-operative Societies ఇద్దరు కూర్చుని Revenue accounts, cultivation accounts ఆధారంగా తీసుకొని పూర్వం నుంచి ఎవరైతే, ఆ భూములలో సేద్యం చేస్తున్నారో వారిని మాత్రమే అందులో members గా చేర్చుకోవాలని చెప్పారు. G. O. ప్రకారం Deputy Registrar, Deputy Collecter, cultivation accounts ను ఆధారంగా తీసుకుని 325 మెంబర్లను చేర్చుకున్నారు. 551 మంది మెంబర్లను అందులో చేర్చుకోవాలని ఉన్నది 1100 ఎకరం కనుక member 1 కి 2 ఎకరాలు వస్తుందని, అలా వచ్చినట్లయితే economic holding గా ఉంటుందని ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యం. ఆ భూములన్నీ నా area లో ఉన్నాయి నా constituency తాడేపల్లి గూడెం. 325 మెంబర్లను చేర్చుకున్న తరువాత పెంటపాడు constituency కి సంబంధించిన M L. A. మూర్తి రాజుగారియొక్క ఒత్తిడివల్ల, ఆయన ప్రాబల్యంవల్ల కడమ 225 మంది మెంబర్లను రెవెన్యూ ఎకౌంట్సుకు సంబంధం లేకుండా, ఎప్పుడూకూడా ఆ భూమి చేయనివాళ్ళను మెంబర్లుగా చేర్చుకోవలసిందని వారి పేర్లు Deputy Registrar, Deputy Collecter దగ్గరకు వచ్చినప్పుడు వారు నిరాకరించారు ఎప్పుడైతే నిరాకరించారో అప్పటినుంచి ఆ G O. ను follow అవడం మాని వేసి వెంటనే యిక్కడకువచ్చి—అప్పుడు కళా వెంకటరావుగారు రెవెన్యూ మినిష్టరుగా వున్నప్పటికీ co-operation మీద ఆయనయొక్క ప్రాబల్యం ఉండేది. ఆ కారణంచేత—Board of Directors అని ఆరుగురు డైరక్టర్లను appoint చేస్తూ అందులో మూర్తిరాజుగారిని M. L A. అయినాకూడ—landless and poor persons కే ఆ సొసైటీ పరిమితమైవున్నప్పటికీ—ఒక భూఖామందును అందులోచేర్చి డైరక్టర్ గా వేయడంజరిగింది కొన్ని bye-laws frame చేసి వాటిప్రకారం Board of Directors కు ఇవ్వడంవల్ల, Deputy Collector, Deputy Registrar మెంబర్లను select చేయవలెనన్న పంథాలు వదిలేసి ఏ members ను ఐతే Deputy Collector, Deputy Registrar నిరాకరించారో ఆ 225 మందినే మెంబర్లుగా చేర్చారు పట్టికచూస్తే నాకు చాల ఆశ్చర్యంగాకూడ ఉన్నది. నియమావళి ప్రకారం 550 మందికే membership ఇవ్వవలసివుంటే ఇందులో 654 అని చెపుతున్నారు దీనికి వేరే కారణం వున్నది. 30 సంవత్సరాలనుంచి సేద్యం చేస్తున్నవారందరినీ నిరాకరించి Board of Directors వెనువెంటనే ఎన్నడూ సేద్యం చేయనివాళ్ళను, వాళ్ళ అనుకూలుర నందరినీ అందులో మెంబర్ల క్రింద చేర్చారు. చాలమంది bogus members. అసలు మనుష్యులేలేరు. ఆ ప్రాంతానికి సంబంధించనివాళ్ళు దూరప్రాంతానికి

సంబంధించినవాళ్ళు అయిఉన్నారు. దీనినిగురించి సొసైటీ పెట్టకపూర్వంనుంచి కూడ నేను కలెక్టరుకు చెపుతూఉన్నాను Joint Registrar గా ఉన్న నరసింహులుగారికి Registrar గారికి మంత్రివర్గంలో ఉన్న మంత్రులకు ఎన్నో సార్లు చెప్పాను Last year కూడ Co-operation Demand వచ్చినప్పుడు అక్కడ జరిగిన అక్రమాన్ని సరిచేయవలసిందని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఈ అక్రమాన్ని సరిచేయడంలేదు. దానివలన చాలమంది అంతకుపూర్వం 25, 30 ఏళ్ళనుంచి ఈ భూములను చేస్తున్నవారంతా నిర్వాసులు అయిపోయినారు. వాళ్ళు జీవనోపాధికి వృత్తిలేక చాల యిబ్బంది పడుతున్నారు ఈ note ప్రకారం 654 మెంబర్లు అని ఉన్నది ఇది చాల అక్రమం 654 మంది మెంబర్లు ఎలావచ్చారో చెపుతాను 1105 ఎకరాలకే పరిమితం అవవలసిందని మొట్ట మొదట G. O. ప్రకారం ఉన్నది అది సర్వేచేశారు సర్వేచేస్తే 1300 ఎకరాల పైచిల్లర వచ్చినది. 200 ఎకరాలు ఎక్కువవస్తే, అంతకుముందు సేద్యం చేస్తున్నవారికి ఈ 200 ఎకరాలు, ఆ 200 ఎకరాలు విడదీసి యివ్వవలెనని రెవెన్యూమంత్రిగారు lease order కూడ వేశారు. ఆ order యిప్పటికికూడ implement అవడంలేదు. మళ్ళీ ఈ పదుకూడ రెండునెలలక్రిందట Deputy Collector గారు order యిచ్చారు. 200 ఎకరాలలో 130 ఎకరాలు లోగడ సేద్యం చేసినవారికి యివ్వాలని, 70 ఎకరాలు ఆకుమళ్ళకొరకు వీరికే యివ్వాలని చెప్పారు. Registrar తో సబంధంలేదు వారంతట వారే additional members ను చేర్చుకొని 1300 ఎకరాలలో సెంటుకూడ యివ్వడానికి వల్లకాదు, 1100 ఎకరాలకు మించి 200 ఎకరాలు వచ్చినాసరే యివ్వడానికి వల్లకాదు ఆ 200 ఎకరాలుకూడ మాకే ఉండాలని, 200 ఎకరాలకు సరిపడ్డ మెంబర్లను సృష్టించి చేర్చుకొనడం జరిగింది. ఈ విషయం గమనించినాకూడ పరిశీలించకుండా note లో కూడ దానిని ఆమోదించినట్లు 654 మంది మెంబర్లు అని యింత గ్రుడ్డితనంగా note ను తయారుచేయడం చాల విచారకరంగా ఉన్నది ఈ మెంబర్లను యిప్పటివరకు Deputy Registrar గారు approve చేయలేదు Byelaws of the Society ప్రకారం Registrar approval ఉండవలె. సొసైటీకే అధికారం యిచ్చినట్లయితే వారంతటవారు లేని మనుష్యులను కూడ సృష్టించి సొసైటీ మెంబర్లక్రింద చేర్చడం జరుగుతోంది దేవరగోపవరం హారిజన్స్ ఉన్నారు. వారు 72 ఎకరాలలో ఉన్నారు వాళ్ళు 140 order ను కూడ court ద్వారా పొందారు పొందినప్పటికీ గత సంవత్సరం దౌర్జన్యంగా 70 ఎకరాలలో ఉన్న crop ను, కొన్నివేల ఖరీదుచేసేది కోసి వేసుకుని యిప్పటివరకు జమకట్టడం జరగలేదు. ఈవిధంగా పరిస్థితులు ఉంటే రెండు సొసైటీలు చాల బాగా పనిచేస్తున్నాయని ఇందులో వ్రాసుకున్నారు.

వారు deceive అవడమేకాకుండా యితరులనుకూడ deceive చేయడం జరుగుతోంది, ఇది ఎంతమాత్రం వాంఛనీయమైనది కాదని నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, దీనిని సవరించమని చెపుతున్నాను.

సొసైటీస్‌లో మాత్రం మెంబరును చేర్చుకునేప్పుడు చాలా జాగ్రత్తగా ఉండవలయును. పూర్వంనుండి సేద్యం చేస్తున్నవారికి అందులో సభ్యత్వముండవలయును. ఎందుకంటే — పెదనంద్రపల్లి అనే ప్రాంతములో 15, 20 గ్రామాలకు చెందిన ప్రజలు ఒక మహాసభను జరిపి, ఆ సభకు మమ్ములను పిలిచి వారి ఇబ్బందులను చెప్పారు. అందువలన నేను పూర్వంనుండి సేద్యం చేస్తున్న వారికి తప్పక సభ్యత్వ ముండవలయునని మంత్రిగారికి ప్రత్యేకముగా విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత కొల్లేరు ప్రాంతములో మొత్తం 48 వేల ఎకరాల భూమి వుంది అందులో 20 వేల ఎకరాలు సాగులో వుంది. 999 పైచిలుకు ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ లున్నట్లు ఈ నోట్‌లో ఉంది. వీటిని రి-ఆర్గనైజ్ చేసి, ఫార్మింగ్ సొసైటీస్‌గా కన్వర్ట్ చేసి నిరుపేదలకు కూడా అందులో సభ్యత్వ మొసగి చక్కగా నిర్వహింపబడునట్లు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

* శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) : అధ్యక్షా, మన సహకారశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ యీ సందర్భములో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

ఆంధ్రప్రదేశ్ నిరాదరణ చేయబడుతున్న విషయమును మనం కేంద్రమునకు గట్టిగా తెలియచేసి, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరిగే విధముగా కృషి చేయవలసిన అవసరము, బాధ్యత మన ప్రభుత్వముమీద వున్నవని నేను చెబుతున్నాను. మదరాసు రాష్ట్రములో నాలుగు లక్షల అరువదివేల మగ్గాలు వున్నవని మొన్ననే ఆర్థిక మంత్రిగారు తమ బడ్జెట్ ప్రసంగములో చెప్పారు. అందులో సహకార సంఘములలో చేరినవి రెండు లక్షల పదివేల మగ్గాలు మాత్రమే అని కూడ చెప్పారు. మన ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు లక్షల అరువదివేల మగ్గాలు రిజిష్టర్ కాబడ్డాయి. ఇంకా రిజిష్టర్ కాకుండా నలభై వేల మగ్గాలున్నాయి. అంటే అయిదు లక్షల మగ్గాలు మన ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయన్నమాట అది మన అంచనా. మన రాష్ట్రములో చేనేత సహకార సంఘములలో చేరిన మగ్గాల సంఖ్య ఇప్పటికి రెండులక్షల యాభైవేలు. అయితే మూడవ ప్రణాళికలో మద్రాసు రాష్ట్రమునకు ఏడుకోట్ల రూపాయిలకుపైగా కేటాయిస్తే, ఆంధ్రప్రదేశ్‌కు అయిదు కోట్ల యాభైలక్షల రూపాయిలు

మాత్రమే కేటాయించారు కేంద్రప్రభుత్వము ఇంత పక్షపాతముగా ఎందుకు వ్యవహరిస్తున్నది ? యీ విషయాన్ని మన ప్రభుత్వం చాలా నిర్దుష్టంగా చెప్పవలసిన అవసరమున్నది. మన శాసనసభయొక్క బలాన్ని, సహకారాన్ని చేయూతను గైకొని మన ప్రభుత్వము కేంద్రముతో పోరాడవలసిన బాధ్యత వుంది. మన బడ్జెటు ప్రసంగములో ఆ విషయము చెప్పలేదు తరువాత కూడా, యిటువంటి సందర్భములలో కూడ, యిలాంటి స్పష్టమైన విషయములు రావడము లేదు. పోతే, 1961-62 వ సంవత్సరానికి 90 లక్షల రూపాయిలు చేనేత పరిశ్రమాభివృద్ధికి ఖర్చు చేసుకోవచ్చునని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి టెక్స్టయిల్స్ కమిషన్ చెప్పినట్లుగా పత్రికలలో వార్త వచ్చినది ఈ విషయానికి సంబంధించిన డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్...యితర అధ్యక్షులతో చర్చలు సాగుతున్నప్పుడు నేను ఢిల్లీలో వుండడం తటస్థించింది అప్పుడే మన రాష్ట్రమునకు తృతీయ పంచవర్ష ప్రణాళికలో అయిదుకోట్ల, నలభై లక్షలు—మొదటి సంవత్సరానికి 90,92 లక్షలు గట్టిగా యిస్తామని చెప్పినట్లు నాకు తెలుసు. కాని మన ప్రభుత్వం మాత్రం బడ్జెటులో 78 లక్షల 80వేల రూ॥లు మాత్రమే పొందు పరచింది. ఇలా పొందుపరచినందువలన యీ సం.రం చేనేతపరిశ్రమకు 12 లక్షల రూ॥లు నష్టంవచ్చే ప్రమాదమున్నది. అంతేగాక, దేశంమొత్తంమీద మూడవ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమ నిమిత్తం 32 కోట్ల రూ.లు కేటాయించారు.అది న్యాయంకాదని మేము కేంద్ర ప్రభుత్వమునకు చెబుతూ వచ్చాము ఎందుకంటే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేనేతకు కేటాయించింది 32 కోట్లు. తిరిగి తృతీయ ప్రణాళికలో కూడ 32 కోట్లే కేటాయించడం న్యాయం కాదు. పెరుగుదల అన్ని పద్దులలో వున్నట్లు చేనేత పద్దుకు సంబంధించికూడా వుండాలి. దీనినిప్పుడు 40 కోట్లవరకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదట. అది గనుక జరిగినట్లయితే తిరిగి పదిలక్షల రూపాయలు అదనంగా మన రాష్ట్రమునకు యీ సంవత్సరం వచ్చే అవకాశం వుంది కాని మన ప్రభుత్వంమాత్రం చేనేత పరిశ్రమాభి వృద్ధియొక్క ఆవశ్యకతను గుర్తెరిగి కూడ 78 లక్షల 80 వేలు మాత్రమే కేటాయించింది. దీనివలన చేనేత పరిశ్రమకు వస్తున్న 22 లక్షల రూపాయిల నష్టం ఏవిధంగా భర్తీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందో తెలియదు ఈ రోజున పంచవర్ష ప్రణాళికా కార్యక్రమాలక్రింద ఏ పథకాన్ని ప్రారంభించాలన్నా ఆందుకు కేంద్రం 50 శాతం యిస్తే రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించడం, లేక కేంద్రం 75 శాతం యిస్తే రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం భరించడం యీ విధంగా ప్రతి పద్దు విషయంలోను జరుగుతున్నది. కాని చేనేత పరిశ్రమకు సంబంధించినంత వరకు ఇండియా ప్రభుత్వంవారు ఎంత యిస్తే అంత మాత్రమే బడ్జెటులో పొందు

పరచడం తప్ప తమ స్వంత రిసోర్ సెస్ నుంచి ఒక కానీ అయినా చేనేత పరిశ్రమాభివృద్ధికి యీ ప్రభుత్వం కేటాయించకపోవడం అనేది చాలా అన్యాయమైన విషయమని నేను స్పష్టముగా చెప్పదలచుకున్నాను అంతేకాదు. కేంద్ర ప్రభుత్వం యిస్తున్న 78 లక్షల 50 వేల రూపాయిలలో సిబ్బంది కొరకు మన ప్రభుత్వం మూడులక్షల అరవై అయిదువేల రూపాయలు ఖర్చుపెట్టుకుంటున్నది. కనీసం తమ సిబ్బంది ఖర్చు అయినాసరే తమ స్వంత రిసోర్సెస్ నుండి పెట్టుకుని కేంద్రం యిచ్చే మొత్తం చేనేత పరిశ్రమాభివృద్ధికి ఎందుకు వినియోగించరు ? యీ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించవలసి యున్నది. పోతే, వచ్చిన డబ్బును ఆంధ్ర, తెలంగాణాలకు పంపకం చేయడంలో—ఆంధ్రకు రెండు భాగాలైతే, తెలంగాణాకు ఒకభాగం అయింది. యింతవరకు జరుగుతున్న ఆచారం. కాని, యీరోజున పొందుపరచిన అంకెల ప్రకారం చూస్తే ఒక విషయం తెలుస్తుంది. ఒక్క రు. 46-47 లక్షలు మాత్రమే ఆంధ్రకు కేటాయించారు, 30-31 లక్షలు తెలంగాణాకు కేటాయించారు ఈవిధంగా 2 1 వుండవలసినది 1½ . 1 వుండినది. ఎందుకు ఆవిధంగా వుంది ? బహుశా యిది లక్ష్మణ్ గారి నెత్తిమీదకు పోతుందనే భయం నాకు వుంది. ఎందుకంటే ఆయన స్మాల్ స్కేలు శాఖకు మంత్రి ఇంతవరకువున్న ఆచారాన్ని ప్రక్కకునెట్టి, ఆంధ్ర ప్రాంతానికి దాదాపుగా 14 లక్షల రూపాయిల కేటాయింపును తగ్గించి, తెలంగాణా ప్రాంతానికి అదనం చేసుకున్నారా ? అనే ఆరోపణ లక్ష్మణ్ గారి మీదకు రావచ్చు. ఇది ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించకపోవడం వలన జరిగిందా ? ఈ విషయాన్ని ప్రభుత్వం తిరిగి ఆలోచించవలసియున్నది. చేనేత పరిశ్రమపట్ల మన ప్రభుత్వ విధానమేమిటో తెలియకపోలేదు. చేనేతపరిశ్రమ ఎడల ప్రభుత్వమునకు సంపూర్ణమైన సానుభూతిఉన్నమాట యదార్థం. కాని ఈ అంకెల గారడీతో మాత్రం తృప్తిపరచడానికి ప్రయత్నించకుండా వుండాలి. మూడవ ప్రణాళికలోదేశం మొత్తంమీద బట్టల ఉత్పత్తి ఎక్కువ కావాలని కేంద్రం అంటున్నది. ఈ సమయములో చేనేతపరిశ్రమకు వున్న కష్టనష్టాలను గూర్చి మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వమున కేమైనా చెప్పిందా ? చెప్పలేదా ? ఈ విషయంలో నాకు సందేహంవుంది ఎందుకంటే—ఇండియాప్రభుత్వం గత అయిదు సంవత్సరాలుగా అనుసరించిన వస్త్రవిధానంమాత్రమేగాక, మూడవ పంచవర్ష ప్రణాళికలో కూడ చేమగ్గాలను నిర్లక్ష్యం చేసిన విధానాన్ని గూర్చి తమ ప్రొటెస్ట్ ను ఈ ప్రభుత్వం కేంద్రమునకు తెలియజేసినదా ? ఆ విధంగా తెలియజేసినట్లు ఏ సందర్భములోను ఏ మంత్రికూడ, ఆర్థికమంత్రి అయినా కనీసం తమ పాలసీ ఏమిటో వివరించలేదు. అందువలన ఈ విషయాన్ని గూర్చి మన ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచించాలి.

చేనేత పరిశ్రమకు సంబంధించి ఇంకొక ప్రధాన విషయ మున్నది. అది చేనేతబట్టలమీద ముదరాయి స్తే, చేనేతపరిశ్రమ బాగుపడుతుందనే అభిప్రాయం. ఇది టి. టి. కృష్ణమాచారిగారు ప్రవేశపెట్టారు. మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నంతవరకు చేనేతబట్టలమీద ముదరా యివ్వడమనేది సరియైన విధానం కాదని, బోతపాలతో చేనేతపరిశ్రమను అభివృద్ధి చేయడం సాధ్యంకాదని తెలియజేస్తున్నాను. అందువలన, ఇందుకొరకు ఖర్చుచేసే డబ్బు అభివృద్ధి పథకాలకు వెచ్చించవలసి యున్నది ఆ డబ్బుతో చేనేతపరిశ్రమ కొరకు ఒక సెంట్రల్ బ్యాంక్‌ను నెలకొల్పవలసి యున్నది. చేనేత పారిశ్రామికులకు ప్రావిడెంటు ఫండ్ స్కీమును ప్రవేశపెట్టవలసి యున్నది. వారికి థ్రిఫ్ట్ ఫండ్ స్కీము వారి జీవితాలు భీమా చేయించే పథకము చేపట్టకుండా అక్కడక్కడ ఈ డబ్బు దుర్వినియోగము చేయడము జరుగుతున్నది. ఈ రిబేటు స్కీమును అక్కడక్కడ ఎందుకు అమలు జరుపుతున్నారు ? అనే విషయాన్ని మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్పష్టంగా ఆలోచించాలని నేను కోరుతున్నాను.

సెంట్రలు బ్యాంకు నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రిగారు యీ floor నుంచి అనేక సందర్భాలలో స్పష్టమైన ప్రకటనలు చేశారు. బహిరంగ సభలలోకూడ చెప్పారు. ఇదిగో, చేనేత పారిశ్రామికులకోసం ప్రత్యేకంగా సెంట్రలు బ్యాంకు తెస్తున్నాము, రిజిస్టరు చేయడానికి రిజిస్ట్రారుగారికి ఆర్డర్లు యిచ్చాము అన్నారు. కాని ఇందుకు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా అడ్డుపెట్టి నంతమాత్రంచేత సంవత్సరాల తరబడి జరిగిన కార్యకలాపాలన్నీ శాశ్వతంగా files లోనే వుండవలసిన అవసరంలేదని, వాటిని రిజిష్టరుచేసి నిర్వహించడంలో వచ్చే సాధకబాధకాలను, ప్రభుత్వం రిజర్వు బ్యాంకుతో వ్యవహరించడం బాగా వుంటుందన్న విషయంకూడ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఈనాడు చేనేత సహకార సంఘాలు పెట్టుకున్నాము, కుటీర పారిశ్రామికుల సహకార సంఘాలు పెట్టుతున్నాము, ప్రోత్సహిస్తున్నాము అని ప్రభుత్వంవారు చెప్పడమే తప్ప తమ అవసరాలకు మాత్రం చేనేతబట్టలను కొనడానికి సిద్ధంగాలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తమ విధానాన్ని స్పష్టపరచాలని కోరుతున్నాను. Labour contract societies ఉన్నాయి. పేదవారికోసం, మధ్యవర్తులను తొలగించి కార్మిక సహకార సంఘాలు ఏర్పాటుచేశారు. ఏర్పాటుచేయడం వరకే యీ డిపార్టుమెంటు జాగ్రతవహించింది తప్ప ఆ తరువాత ఏమీచేయలేదనే విషయం మనవిచేస్తున్నాను. 1960-61 సం॥లో ఒక్క తెలంగాణాకు సంబంధించి కార్మిక సహకార సంఘాలకోసం 2,15,000 రూపాయలు ఖర్చు చేస్తూ, ఆంధ్రకు సంబంధించినంతవరకు ఒక్క కానీకూడ వెచ్చించకుండాపోవడం

ఎందుకు జరుగుతున్నదో సహకార మంత్రిగారు చెప్పాలి. తెలంగాణాలో 2,15000 రూపాయలు ఖర్చుచేస్తూ ఆంధ్రలో ఒక్క కానికూడ ఖర్చుపెట్టక పోవడంలో వున్నటువంటి విషయమేమిటో స్పష్టపరచాలి 1961-62 లో ఆంధ్రకు 48 వేల రూపాయలు తెలంగాణాకు 60 వేల రూపాయలు కేటాయిస్తున్నారంటే ఏ ప్రాతిపదిక మీద ఈవిధంగా చేస్తున్నారని అడుగుతున్నాను. ఆంధ్రలో కార్మిక సహకారసంఘాల సంఖ్య తక్కువగావున్నదా? తెలంగాణాలో కార్మిక సహకారసంఘాలు విపరీతంగా ఉన్నాయా? ఏ ప్రాతిపదిక మీద ప్రభుత్వము యీ విధంగా వ్యవహరిస్తున్నారో స్పష్టమైన సమాధానం చెప్పాలి. అంతే కాకుండ చేపల పనివారిని ఉద్ధరిస్తాము, చేపల సహకార సంఘాలు పెట్టుకోండి, గ్రామాలలోని చెరువులలో చేపలు పట్టుకోడానికి అధికారము యిస్తాము అంటూ ఉన్న G O. ను రెండు సంవత్సరాల క్రితం శ్రీ తిమ్మారెడ్డి గారు revise చేసిపోతే దానిని సర్దుబాటు చేసి చేపలు పట్టుకొనే అధికారము చేపల సహకార సంఘాలకు యివ్వాలని అర్థిస్తుంటే, రిజిస్ట్రారుగారు ప్రభుత్వానికి వ్రాసినప్పటికి కూడ ఒక నిర్ణయము తీసుకోకుండా చేపల పనివారిని ఉద్ధరిస్తాము, కార్మిక సహకార సంఘాలను ఉద్ధరిస్తాము, పేదవారిని ఉద్ధరిస్తాము అన్నంతమాత్రాన ఏ విధంగా ఉద్ధరణ జరుగుతుందని నేను ప్రశ్నిస్తున్నాను. ఎందుకు యివ్వలేదు? ప్లానింగు కమిషనువారు చేపల పరిశ్రమాభివృద్ధి కోసం Co-operative Demand లో ఒక్క కానీ ప్రత్యేకించవలసిన అవసరం లేదు. Fisheries Demand లో మేము grants loans యిస్తున్నాము. Fisheries Co-operative Societies అన్నీ ఉపయోగించుకోవచ్చునని అంటే రిజిస్ట్రారుగారు ఫిషరీస్ డైరెక్టరుగారిని చేపల సహకార సంఘాలకు ఎంత డబ్బున్నదని అడిగితే, మా బడ్జటులో కాని లేదు, మళ్ళా ప్రభుత్వం దగ్గరకు వెళ్ళవలసినదేనని ఫిషరీస్ డైరెక్టరుగారు వ్రాస్తే ఎవరికి పుట్టిన బిడ్డ ఎక్కెక్కి ఏడవడానికి అన్నట్లుగా ఉన్నది. సహకారసంఘాలకు సహకార డిమాండులలో కానీ లేదు. Fisheries Demand లో కానీ లేదు రాష్ట్రము మొత్తంమీద పేదజనం కోసము ఏర్పాటైన 400 చేపల సహకారసంఘాలు బాగుపడాలంటే ఎట్లా బాగుపడతాయని అడుగుతున్నాను. కేవలం మంత్రాలతో చింతకాయలు రాలవు. నిర్దుష్టంగా ఫలాన సహాయము చేస్తున్నామని చెప్పిచేస్తేనే ఒక వృత్తి గాని, ఉద్యమంగాని, ఒక సంఘంగాని అభివృద్ధి చెందుతుంది తప్ప వట్టి మాటలతో అభివృద్ధి చెందదు.

మన రాష్ట్రంలో రైతులకు పరపతిసౌకర్యాలు కలుగజేయడానికి 200 కోట్ల రూపాయలు కావాలని అంచనావేశారు. కాని సెంట్రలుబ్యాంకులు 17,

18 కోట్ల రూపాయలకంటె అదనంగా యివ్వడంలేదు. ఈ డబ్బును ఏవిధంగా పెంచాలనేది ఆలోచిస్తున్నారు ఈ ఉద్యమాన్ని పెంచాలి, కాదని ఎవ్వరూ అనడంలేదు. రిజర్వుబ్యాంకు ఏ రేటుకు అప్పుయిస్తున్నదో, గ్రామాలలోని ప్రయిమరీ సంఘాలలో వున్న రైతులకు ఏ రేటుకు అప్పుఇస్తున్నారో చూచి నట్లయితే తెలుస్తుంది. వీరినుంచి 7½ పర్సెంట్ వడ్డీ తీసుకుంటున్నారు. ఆ వడ్డీ రేటును తగ్గించాలి. వడ్డీవ్యాపారస్తులను తొలగించి గ్రామాలలోని సన్నకారు రైతులకు తక్కువవడ్డీకి అప్పులివ్వాలనే ఉద్దేశంతో సహకారఉద్యమం ప్రారం భించినప్పటికీకూడ స్టేటుబ్యాంకుగాని, జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకుగాని, గ్రామస్థాయిలో వున్న రూరల్ బ్యాంకులు గాని, లార్జిసైజ్ బ్యాంకుగాని గ్రామాలలోని పరపతిసంఘాలుగాని తక్కువ వడ్డీలకు రైతులకు అప్పులివ్వడం లేదు. ఇవన్నీకూడ దశాకీలవలెనే వ్యవహరిస్తున్నాయితప్ప రిజర్వుబ్యాంకు యిచ్చిన ఒకటిన్నర పర్సంట్ వడ్డీకి కనీసం ఒకటిరెండు రూపాయలు కలుపు కొని మూడున్నర, లేక నాలుగురూపాయల వడ్డీకి ఇవ్వడంలేదు. ఈవిధంగా తక్కువవడ్డీకి అప్పు యిప్పించడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నదనే విషయంకూడ ఆలోచించాలి.

బస్తీలలో హౌవుస్ బిల్డింగ్ సొసైటీలు ఏర్పాటుచేస్తున్నాము. హౌవుస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీలు ఏర్పాటుచేస్తున్నాము. డబ్బున్నవారికి, స్థలం వున్న వారికి మాత్రమే భవనాలు నిర్మించుకోడానికి ప్రభుత్వం అప్పులు యిస్తున్నది. గ్రామాలలో చాలమంది ప్రజలకు పూరిపాక వేసుకోడానికైనా స్థలం లేదు. అందువల్ల హౌవుస్ బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీలకంటె, హౌవుస్ కన్‌స్ట్రక్షన్ కో-ఆపరేటివ్ సొసైటీలకంటె ముఖ్యంగా హౌవుస్ సైట్స్ కో ఆపరేటివ్ సొసైటీలు పెట్టాలని నేను ప్రతిపాదిస్తున్నాను. ఈనాడు విపరీతంగా ధనం ఖర్చుపెట్టి బస్తీలలో ఆఫీసరులకు పెద్దభవనాలు కట్టడం జరుగుతున్నది తప్ప మధ్యతరగతి ప్రజలకు ఇళ్ళులేకుండాపోతున్నాయి. గ్రామా లలో పేదప్రజలు కనీసం 5 సెంట్ల స్థలానికైనా నోచుకోని పరిస్థితివున్నది. అందువల్ల హౌవుస్ సైట్స్ కో ఆపరేటివ్ సొసైటీలు స్థాపించి ప్రభుత్వమే స్థలాలను ఖరీదుచేసి మార్టిగేజిక్రింద పెట్టుకొని అందులోని సభ్యులకు యిచ్చి నట్లయితే వారు పూరిపాకలు అయినా వేసుకొని గ్రామాలలో బ్రతకడానికి అవకాశం ఉంటున్నది. ఈ విషయం గురించి ప్రభుత్వము ఆలోచించాలని కోరుతున్నాను.

కెమికల్ ఫెర్టిలైజర్ మార్కెటింగు సొసైటీలున్నాయి. ఎరువుల పంపకం, ఇనుము సప్లయి కూడ కంట్రోలు రేటులకు యిస్తామనే ధోరణితో

పనిచేస్తున్నాయి తప్ప మార్కెటింగ్ సహకార సంఘాలు ఏర్పరచడంలోగల ఉద్దేశం నెరవేరడంలేదు. రైతులకు ఆహారధాన్యాల విషయంలో సహకార మార్కెటింగు సంఘాలు అంతగా పనిచేయలేకపోయినప్పటికినీ వాణిజ్య పంటలకు సంబంధించిన వ్యవహారం వున్నది టర్మెరిక్, గ్రౌండ్‌నట్, జూట్, ఆనియన్, ఛిల్లీస్ మున్నగు అనేకరకములైన వాణిజ్య పంటలున్నాయి వీటికి సంబంధించి ఎగుమతి వ్యాపారం వున్నది. ఈ రోజున యావత్తు వ్యాపారం కూడ వ్యక్తుల చేతులలో ఉన్నది మార్కెటింగు సొసైటీల నిర్మాణం కోసం, నిర్వహణ కోసం ప్రభుత్వం కోట్లకొలది రూపాయలు వ్యయం చేస్తున్నది. గోడౌన్స్ నిర్మాణం చేయడానికి, అప్పులు యిప్పించడానికి కోట్లకొలది రూపాయలు ఖర్చుచేస్తున్నప్పటికి కూడ రాష్ట్రంలోని యీ వ్యాపారమంతా మధ్యవర్తుల చేతులలోనే ఉన్నది. అంతేతప్ప సహకార సంఘాల స్వాధీనం కావడం లేదు. ఇప్పుడున్న యీ లోపాలన్నింటినీ ప్రభుత్వము జాగ్రతగా పరిశీలన చేసి, రైతులకు వాణిజ్యపంటల మార్కెటింగులో సరైన ధరలు రాబట్టడానికి కృషి చేయాలి. ఈ దేశంలోగాని, విదేశాలలోగాని అమ్మకం ద్వారా సరైన ధరలు రాబట్టడానికి ప్రత్యేకంగా కృషిచేయాలని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను

ఈ డిపార్టుమెంటు చాల విస్తృతంగా పెరుగుతున్నది. ప్రభుత్వంవారు అన్ని రకాల ఉద్యోగులకు సంబంధించిన జీతాల స్కేళ్ళను రెవైజ్ చేశారు. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో కో-ఆపరేటివ్ సబ్ రిజిష్ట్రారు అనే కేటగిరి ఉన్నది. గత 50 సంవత్సరాలనుంచీ వారికి డిప్యూటీ తహశీల్దారులకూ ఒకే స్కేలు ఉండేది. ప్రభుత్వంవారు డెప్యూటీ తహశీల్దారుల జీతము 120 నుంచి 150, 180 నుంచి 200 వరకు రివైజ్ చేశారు. కాని కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారుల జీతం మాత్రం యథాతథంగానే ఉంచారు. అది న్యాయంకాదు. ఈ డిపార్టుమెంటు యింకా విస్తృతం కావాలని మనం అనుకొంటున్నాము. ఈ డిపార్టుమెంటు ద్వారానే ప్రజాహిత కార్యక్రమాలు జరగవలసియున్నది. జరిపించా లనుకొంటున్నాము. అందువల్ల అందులోని సిబ్బందికి కో-ఆపరేటివ్ సబ్ రిజిష్ట్రారులకు కూడ డెప్యూటీ తహశీల్దారులకు యిచ్చిన స్కేలు యివ్వవలసిన అవసరం ఉన్నది ప్రభుత్వంవారు దీనిని సానుభూతితో పరిశీలించాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ జి. జగన్నాథరాజు (ఉండి) : అధ్యక్షా, సహకారశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. కో-ఆపరేటివ్స్, పంచాయితీలు పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యం వహించిన సంగతి మీ కందరకు తెలిసినదే. ఇపుడు

మన పరిపాలనా యంత్రాంగంచూస్తే ప్రభుత్వం ఈనాడు కో-ఆపరేటివ్స్ విషయంలో పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో అవలంబిస్తున్న విధానంమాత్రం ఎంత మాత్రం తృప్తికరంగా లేదని కేవలం నిర్మాణాత్మకంగా కాకుండా ఇతర ఉద్దేశాలు దృష్టిలో పెట్టుకొని ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు స్పష్టంగా కనబడుతోంది ఎక్కువగా దానిని గురించి విమర్శ చేయవలసిన అవసరం లేదు. కాని వెస్టుగోదావరి మార్కెటింగు ఫెడరేషన్ విషయంలోను గుంటూరు మార్కెటింగు ఫెడరేషన్ విషయంలోను ప్రభుత్వచర్యల విషయమై హైకోర్టువరకు పోయింది. వీటికి నామినేషన్ల పద్ధతిని ప్రభుత్వం ఎందుకు అవలంబించవలసి వస్తున్నదో అని మాత్రమే మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రమౌళి. వెస్టు గోదావరికి సంబంధించినంతవరకు ప్రభుత్వం వారికి సంబంధంలేదని హైకోర్టువారు చెప్పారు. మరలమరల ఆ జడ్జిమెంటుకు వ్యతిరేకంగా మాట్లాడడం న్యాయం కాదు.

శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి) : ప్రభుత్వానికి సంబంధం లేదని వారు అనలేదు.

శ్రీ కె. చంద్రమౌళి : వెస్టుగోదావరికి సంబంధించి ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : నామినేషన్లను చేయడంవరకే సభ్యులు మాట్లాడవలసి ఉంటుంది.

శ్రీ జి. జగన్నాథరాజు : జడ్జిమెంటులోని merits ను గురించి నేను మాట్లాడడం లేదు. అధ్యక్షా, నేను మాట్లాడేది నేను అర్థంచేసుకున్నంతవరకు రిజిస్ట్రారుగారి తప్పు ఉన్నదంటే కొంతవరకైనా మంత్రిగారిది కాదంటున్నారా? చర్యతీసుకోవడం అనేది వేరే విషయం. పరిపాలనా విషయంలోను డైరక్టర్ల నియామకంలోను ఎలక్షన్లను వదలి పెట్టడానికి నామినేషన్లను చేయడానికి ఎట్టి పరిస్థితి వచ్చింది ? దీనికి వారు చెప్పే సమాధానం ఏమిటి ? క్రొత్తగా ఒక bye-law-transitory bye-law No. 14 పాస్ చేశారు. దాని ప్రకారం రిజిస్ట్రారుకు ఆ అధికారం ఇచ్చారు అందుచేత నామినేట్ చేస్తున్నాము అంటున్నారు ఈ bye law ప్రకారం ప్రత్యేక కారణాలేమైనా ఉంటే నామినేట్ చేయవచ్చును అని ఉంది. ప్రథమంలోనే ఈ సంస్థలను స్థాపించినపుడు నామినేట్ చేయవలసివస్తే రావచ్చును. రెండవసారి నామినేట్ చేయవలసి వుంటే ప్రత్యేక కారణా లుండాలి. వెస్టుగోదావరి మార్కెటింగ్ ఫెడరేషన్

విషయంలో ఒక్కటి మనవిచేయవలసి వుంది. నామినేట్ చేసినపుడు ఆర్డరులో కారణాలేవీ ఉదహరించలేదు కాని హైకోర్టులో ఈ సంగతి వచ్చినపుడు ప్రత్యేక కారణాలను చెప్పారు

మిస్టర్ స్పీకర్ : పాతవి కాకుండా క్రొత్తవి చెప్పండి.

శ్రీ జి. జగన్నాథరాజు . పాకేజ్ స్కీము వెస్టుగోదావరిజిల్లాలో అమలు జరుపుతున్నాము కనుక అని అన్నారు. హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే- fertiliser distribution జిల్లాపరిషత్తుల పరమైనది , Committee No. 2 dealing with agriculture— ఆ విషయం చూస్తుంది. Fertiliser distribution కు మార్కెటింగ్ ఫెడరేషన్‌కు ఏమీ సంబంధం లేదు. అటువంటి సాకు ఎట్లా చెప్పవలసి వచ్చిందో ఆశ్చర్యంగా ఉంది. బహుశా ఈ సంస్థ సరిగా పని చేయడం లేదని సాకుచెప్పినట్లు——

మిస్టర్ స్పీకర్ : మీరు ఏమిచేయమంటారో చెప్పండి.

శ్రీ జి. జగన్నాథరాజు : ఎలక్షన్లకు విడిచిపెట్టాలని. కాని నేను మనవి చేసేది ఏమిటంటే—ఇదివరలో ప్రత్యేకంగా ప్రెసిడెంటుగా నామినేట్ చేయబడ్డ వారే ఇపుడు తిరిగి ప్రెసిడెంటుగా నామినేట్ చేయబడడానికి ప్రయత్నాలు జరగడం ప్రత్యక్షంగా చూస్తున్నాను. ఇంత గందరగోళం జరిగిన తరువాత నామినేట్ చేయడము లేకుండా ప్రజాస్వామిక పద్ధతిని ఏర్పాటు చేయడం బాగుంటుందని మాత్రమే ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఇపుడు ఏ విధమైన ప్రొవిజన్ బడ్జెటులో లేకుండా నామినేట్ చేయబడ్డ సంవత్సరంలోనే 85 వేల రూపాయలు ఖర్చుచేసారు. దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని అడుగుతున్నాను. ఏదైనా ఒక విషయం ఫెడరేషన్ తరఫున చేయవలసివస్తే జనరల్ బాడీని యింతవరకు సమావేశం చేయలేదు., జనరల్ బాడీని సమావేశపరచకుండా ఉన్నారంటే తెరవెనుక ఎంతో భాగవతం ఉందని చెప్పకతప్పదు. ప్రభుత్వానికి ఎక్కువ షేర్లు ఇందులో ఉన్నాయి కాబట్టి, నామినేట్ చేయవలసివస్తున్నదని సాకు చెప్పదలచుకున్నప్పటికి, షేర్లను redeem చేసుకోడానికి కూడా జనరల్ బాడీకి అధికారం ఉంది. ప్రభుత్వము కొన్ని షేర్లు redeem చేసుకోడానికి సాధారణ సమావేశం ఏర్పాటుచేసి అభిప్రాయం తెల్సుకొని ఆ ప్రకారంగా ఎలక్షనుకు దానిని విడిచిపెట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి). అధ్యక్షా, నేను చెప్పబోయే దానికి ప్రాతిపదికగా శ్రీ కృష్ణావతారంగారు చక్కగా ఒకమాట చెప్పారు. వారు సమిష్టివ్యవసాయానికి ప్రారంభించిన మొదటి సంఘంలో ఎలాంటి

రాజకీయ జోక్యం కలిగించబడిందో చెప్పారు. దాని ప్రతిఫలంకూడా చెప్పారు వెయ్యిమంది 20, 30 సంవత్సరాలనుండి సాగుచేస్తున్న వారిలోనుంచి 675 మందిని తొలగించారనికూడా వారు చెప్పియున్నారు. ఈ సమిష్టి వ్యవసాయం ఫలితం ఇంతకుముందు ఎవరు సాగుచేసుకుంటున్నారో వారిలోనుండి సుమారు రెండు వంతులమంది పూర్తిగా తొలగిపోవలసి వచ్చింది. మూడు భాగాలలో రెండు భాగాలు తొలగిపోవాలని స్పష్టంగా తెలుస్తున్నది. తొలగిపోయినవారికి భూములు ఇవ్వలేదనికూడా స్పష్టంగా తెలుస్తున్నది. రాజకీయ జోక్యంవల్లనే అక్కడ ఎవరైతే సాగుచేసుకుంటున్నారో వారినికూడా సొసైటీలో మెంబర్లుగా చేర్చుకోలేకపోయినారని తెలుస్తోంది రాజకీయజోక్యం తప్పనిసరిగా ఇందులో ఉంటుంది. అందువల్ల అలాంటి విధానం చాలా నష్టదాయకమని చెప్పవలసి ఉంటుంది. అసలు మీరు అధ్యక్ష స్థానాన్ని అలంకరించినపుడే సంజీవరెడ్డిగారు ఇక్కడ చెప్పారు. జాయింట్ ఫార్మింగ్ అమలుచేస్తున్నాము. కాని సమిష్టి వ్యవసాయ విధానము మా విధానము కాదని వారు చెప్పారు అపుడు సహకారశాఖా మంత్రిగావున్న జంగ్‌గారికి సంజీవరెడ్డిగారికి మధ్య ఆ విషయంలో ఘర్షణ జరగడం, మీరు వినడం జరిగింది. ఈ సమిష్టి వ్యవసాయ విధానాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరింపచేయడానికి ప్రభుత్వం పూనుకునే ఉంది. దానిని తప్పనిసరిగా చర్చించవలసివుంది. మీరు తక్కువ టైమ్ ఇచ్చారు కాబట్టి ఎక్కువగా ఈ విషయమై చెప్పదలచుకోలేదు ఒక విషయం మాత్రం చెప్పాలి. ఈ సమిష్టి వ్యవసాయ సంఘాలకు సంబంధించి లెక్కలు ఇచ్చారు ఇవన్నీ వ్యవసాయ సంఘాలు చక్కగా బాగా పనిచేస్తున్నాయని మనకు చెప్పడానికి—

మిస్టర్ స్పీకర్ : Collective farming చైనాలోవుంది. కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌లో ownership of the land వుంటుంది. Collective farmingలో ఉండదు. అంతా ఉమ్మడి అయిపోతుంది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : జాయింట్ ఫార్మింగ్‌లో title deed మాత్రం ఉంటుంది. అంతేకాని ఆ ownership లో management కాని enjoyment కాని పూర్తిగా ఉండనేవుండవు. రాజ్యాంగం ప్రకారం తీసివేయడానికి వీలులేదు కాబట్టి title deed ఒక్కటే వుంచారు. నా భూమి ఇతరుల చేతిలో వున్నా నష్టమే.

మిస్టర్ స్పీకర్ : మీ ఒప్పుదలతో పెట్టాలి, కలిసి elect చేసుకుంటారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : మా ఒప్పుదల అనేదిలేదు. కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీల లెక్కలు చెబుతూ అంతలాభం వచ్చింది, ఇంతలాభం వచ్చింది అని చెప్పారు.

కాని యిది సరియైన విషయంకాదు. నిజమైన లెక్కలు యివ్వవలసివస్తే ఎకరానికి ఎన్ని బస్తాలు ఉత్పత్తి అయినదని మంత్రిగారు సభవారికి సమాధానం చెప్పవలసి ఉంటుంది. కూలీలకు ఎంతకూలి యిచ్చినారు, వారికి ఎన్ని దినాలు కూలి దొరికింది వారికి చాలుతుందా, సక్రమంగా సంతోషంగా ఉన్నారా అనే విషయం తెలియజేయవలసి ఉంటుంది. అది లేకుండా ఏదో లాభం వచ్చిందని చెబుతున్నారు. ప్రక్కన వ్యవసాయం చేస్తున్న రైతులకు ఆదాయం ఎంత వచ్చింది, వ్యవసాయ ఖర్చులు ఎంత అయినవి అని లెక్కపెడితే దానికంటె రెండు మూడు రెట్లుగా ఉంటుంది. లెక్కలు యివ్వకుండా దేశంలో అయోమయ అవస్థ సృష్టించి కలెక్టివ్ ఫార్మింగ్ వల్ల చాలా లాభం ఉందని మంత్రిగారు చెప్పదలిస్తే లాభం లేదని చెబుతున్నాను అంతేకాదు, సహకారం అనేదాంట్లో రాజకీయ జోక్యం లేకుండా చేయాలని యీ మధ్య ఒక పెద్దవారు చెప్పారు. నేను చెబితే స్వతంత్రపార్టీ నుంచి చెబుతున్నానని చెప్పవచ్చు మన ప్రభుత్వంలో జరుగుతున్నటువంటిదే చెబుతున్నాను. చిత్తూరు బ్యాంకును యే విధముగా రద్దు చేసినారో రెండు నిముషాలు వినవలసినదిగా కోరుతున్నాను. ఒక వర్గానికి చెందిన 12 మంది సభ్యులు వస్తే మరొక వర్గానికి చెందిన 5 మంది వస్తే తల క్రిందులు చేయడానికి అప్పటి చీఫ్ మినిస్టరు శ్రీ సంజీవరెడ్డిగారు తిరుపతిలో ఒక డైరక్టరును పిలిచి మీరు ఎలా అయినా వోటు చేయాలని చెప్పడం, వారు ఒప్పుకోకపోవడం, మిగతా వారు ఒప్పుకోక పోవడం దానికోసం స్టే ఆర్డరు యిచ్చి దానిని కొంత 'పోస్టుపోను' చేయించడం ఇంకా వీలుకాకపోతే ప్రెసిడెంటు ఎన్నిక కాకముందే సూపర్‌సీడ్ చేయడం జరిగింది. దానికి హైకోర్టు వారు సూపర్‌సెషన్ తప్పు అని చెప్పారు. అంతేకాదు. ఈమధ్య చిత్తూరులో చక్కెర ఫ్యాక్టరీ పెట్టాలన్నారు. సహకారం అన్నది విస్తరించింది అని చెప్పారు. ఆ ఫ్యాక్టరీకి 10 లక్షల రూపాయలు ఎవరు కష్టపడి వసూలు చేసినారో వారిని మూడేళ్లు అవుతూనే మీరు అవసరంలేదు మీ ప్రయోజనం లేదు అని తమ యిష్టం వచ్చిన వారిని ఆ దినమే డబ్బుతెచ్చి కట్టమని డైరక్టర్సుగా చేసినారు. ఎలా చేస్తే మంచిది. 20, 30 లక్షలు వసూలు చేసినవారిని వద్దని, 19 నెలల్లో 60 వేలు వసూలుచేసి దానికి 40 వేల రూపాయలు ఖర్చుపెట్టిన వారిని పెడుతున్నారు. 1961-62 లో ఆ ఫ్యాక్టరి ఉత్పత్తిలోకి రావలసిఉంది. ఎలా ఉత్పత్తిలోకి వస్తుంది. ఫైనాన్సు కార్పొరేషన్ వారు మిగతా పది లక్షల రూపాయలు

వసూలు చేయకపోతే వర్కింగు కాపిటల్‌కు కావలసిన డబ్బు యివ్వనే యివ్వరు. ఎలా నడుస్తుంది. రాజకీయ జోక్యంవల్ల ఏ సంస్థలైతే బాగా పనిచేస్తున్నవో వాటిని తలక్రిందులు చేసి తమ వర్గానికి మెజారిటీ తెచ్చే ప్రయత్నం చేస్తుంటే నష్టం వస్తుంది. ఈ నాటైనా ముందు ఎవరైతే పనిచేసి 10 లక్షలు వసూలు చేశారో వారికైనా యిస్తే తప్పనిసరిగా ఫ్యాక్టరీకి ఉత్పత్తిశక్తి రావడానికి వీలుంటుంది. సహకారామాత్యులు ఆవిషయం తప్పనిసరిగా అంగీకరిస్తారని నేను అనుకొంటున్నాను. Land Mortgage Banks విషయంలో 7½% రైతులు వడ్డీ చెల్లించుకోవలసి వస్తుంది. అది సాధ్యంకాదు. దానిని తగ్గించడానికి సహకార శాఖామాత్యులు ఆలోచిస్తే తోవలేకుండా పోదు. Land improvement కోసం డబ్బు సహకార బ్యాంకులద్వారా యిస్తున్నప్పుడు ప్రభుత్వం సబ్సిడీ యివ్వడానికి వీలుంది. వడ్డీ 7½% అయితే కనీసం 1½% గాని, 1¼% గాని ప్రభుత్వం కంట్రిబ్యూషనుద్వారాగాని సబ్సిడీద్వారాగాని భరించడానికి వీలుంది. బొంబాయిరాష్ట్రంలో యీ పద్ధతి అనుసరిస్తున్నారు. కాబట్టి మనరాష్ట్రంలో కూడా, వ్యవసాయికరాష్ట్రం కాబట్టి హెచ్చుగా ధాన్యం ఉత్పత్తి చేయడానికి వీలుంటుంది. కనుక అలాంటి సౌకర్యాలు కలిగించాలని నేను కోరుతున్నాను. ఈనాడు మాధ్యమికవ్యవధి రుణాలు తక్కువగా యిస్తున్నారు ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేయాలి. దానికోసం అమెరికావారు యిస్తున్న loan ఉంది. ఆ loan కు సంబంధించి కనీసం కొంతడబ్బు Mortgage Banks కి Credit Societies కు యిస్తే తప్పనిసరిగా మాధ్యమికరుణాలు ఎక్కువకాలం యివ్వడానికి వీలుంటుంది 200 రూపాయలు తీసుకున్నా mortgage చేయాలనే నిబంధన లేకుండా 500 రూపాయలకంటె తక్కువకు mortgage అవసరం లేదని పొందుపరచాలి. రైతులు తమ భూమిని తనఖా పెడుతున్నట్లు డిక్లరేషన్ యిస్తే దానికి సమ్మతించి రిజిస్ట్రేషన్‌తో నిమిత్తంలేకుండా చేయాలి మంత్రిగారు తేబోయే Integrated Co-operation Act లో సవరణచేస్తే రైతు లందరూ 30-40 మంది రిజిస్ట్రారు ఆఫీసులదగ్గిర వందలరూపాయలు ఖర్చుపెట్ట నవసరం లేకుండా ఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత అంశం విద్య - శిక్షణ. ఇది చాల అవసరం. దీనికిసంబంధించి వైకుంఠలాల్ మెహతాగారు 'Education and training is a third arm' అని చెప్పినారు నిజమే. శిక్షణ ఉద్యోగస్థులకు యిస్తున్నారు. Masses కు కూడా యివ్వాలి. క్రెడిట్ సొసైటీలలోని సభ్యులకుకూడా శిక్షణ యివ్వకపోతే చాలాకష్టం. అందువల్ల యీ మధ్య దేశం మొత్తంమీద ⅓ భాగం (d) (e) కాటిగరీ సొసైటీలు ఉన్నాయి. పదివేల సంఘాలున్నాయి. వాటిని strengthen చేయాలంటే తప్పనిసరిగా వారందరికీ శిక్షణ యివ్వడానికి ఏర్పాటుచేయాలి. Study Team

on Co-operative Training పెట్టినారు. వారు Statutory Board ఒకటి ఏర్పాటుచేసి ట్రెయినింగు ఎడ్యుకేషను యివ్వాలనుకుంటున్నట్లు వినికిడింది. అలాచేస్తే చాలానష్టం వస్తుంది. యూనియన్సుద్వారా ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్ ఉంచేటట్లుచేస్తే మంచిదిగాని officialization చేస్తే సహకారం అనేపేరు పూర్తిగా నిరర్థకం అయిపోయి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. Statutory Board ద్వారా training and education లేకుండా చేయాలి. ఎరువుల పంపకంగురించి చెప్పినారు ఎరువుల పంపకంలో చాల అధ్వాన్నపరిస్థితి ఏర్పడినది. చిత్తూరు, రాయలసీమ ప్రాంతాలలో ఏదో ఒక సీజనులో ఎరువుల పంపకం చేయవలసిన అవసరం వస్తుంది. అలాంటి పరిస్థితిలో వెను వెంటనే వచ్చిన ఎరువులను అమ్మడానికి కో-ఆపరేటివు మార్కెటింగు సొసైటీలకు వీలులేకుండా ఉంది. ఎందువల్లనంటే ఎరువు నిలువవుంచితే వడ్డీ చల్లించవలసివస్తుంది. ఈనాడు cash and carry basis మీద మార్కెటింగ్ సొసైటీలకు అన్ని ఎరువులు తీసుకురావలసిన అవసరంవుంది. నిలువవుంచకుండా వెనువెంటనే అమ్మేస్తారు. రైతులకు అందడానికి consignment basis మీద అంగీకరించవలసినదిగా మార్కెటింగ్ సొసైటీలు ప్రభుత్వాన్ని కోరినాయి దానికి ప్రభుత్వం ఒప్పుకోలేదు. వ్యవసాయశాఖ ఎరువులను సప్లయిచేస్తున్నటు వంటి పరిస్థితులలో consignment basis వుంది. ఇప్పుడు cash and carry basis పెట్టినారు. అది నష్టదాయకం అని చెబుతున్నాను. ఎరువుల పంపకం పంచాయతీసమితులకు యివ్వడం చాలానష్టదాయకమని చెబుతున్నాను. ఎక్కడో రైతుకు ఎరువు కావాలంటే ఇంటిదగ్గర యివ్వడానికి బదులు కరణం దగ్గర, V.L.W. దగ్గర, కో-ఆపరేటివు ప్రెసిడెంటు దగ్గర, B. D O. దగ్గర, పంచాయితీ సమితీప్రెసిడెంటుదగ్గర నాలుగైదు ప్రదక్షిణాలు చేస్తాడా, వ్యవసాయం చేస్తాడా అనేసమస్య యీనాడు వస్తుంది ఇంతచేసినతరువాత కో-ఆపరేటివు సొసైటీలో వెల రాలేదని, ఇవ్వడానికి ఆర్డర్సు రాలేదని, ఎరువు లేదుకాబట్టి తిరిగి పొమ్మంటున్నారు. ఈ విధముగా వుంటే వ్యవసాయం సక్రమంగా జరుగదు కాబట్టి ప్లానింగు మినిస్టరుగారుకూడా ఆ విషయం తప్పనిసరిగా ఆలోచించాలని కోరుతున్నాను. అంతేకాకుండా గ్రెయిన్‌బ్యాంక్సు తెలంగాణాలో చాలబాగా వున్నట్లు రైతులకు సౌకర్యం కలుగుతున్నట్లు తెలుస్తోంది. గ్రెయిన్‌బ్యాంకు సిస్టం ఆంధ్రలో విస్తరింప చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాము స్త్రీలకు సంబంధించి ఏమి చేస్తున్నారో తెలియడంలేదు. మెంబర్లు చేరినవారిలో పురుషులనే ఎక్కువగా తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. స్త్రీలను మెంబర్లుగా తీసుకోడానికి ప్రయత్నంచేయడంలేదు కుటుంబంలో ఒకరు చేరితే సంతృప్తి చెందుతున్నారు. స్త్రీలుకూడా సహకార సంస్థలలో పనిచేయ

డానికి వీలుంది వారందరూ ఎక్కువగా సహకారోద్యమానికి తోడ్పడడానికి వీలుంది. Thrift Societies పెడితే తప్పనిసరిగా వారు పాల్గొనడానికి వీలుంది స్త్రీలదగ్గర డబ్బు ఎక్కువగా save చేయడానికి వీలుంది. కుటీర పరిశ్రమలలో స్త్రీలనుచేర్చి కుటీరపరిశ్రమలను ఎక్కువచేస్తే Japan model లో ఎక్కువగా చేయడానికి వీలుంటుంది.

స్త్రీలకు సంబంధించి మరికొన్ని సొసైటీలు కో-ఆపరేటివ్ బేసిస్ మీద పెట్టడానికి ప్రయత్నించాలి. సహకార సంఘాలు వున్నాయి వాటి ద్వారా అప్పులు ఈనాడు పేదవారికి హెచ్చుగా రావడానికి వీలులేకుండా వుంది. దీనికి కారణము ఏమిటి ? పరిమితి లేని పూచీమీద ఈ సహకార సంఘాలన్నీ నిర్మాణంచేయబడి వున్నవి. దీనిని మార్చి పేదవారికి ఎక్కువ అప్పులు ఇచ్చే సౌకర్యం కలుగచేయాలి. ఇవాళ లాండ్ రిఫారమ్స్ తెస్తున్నారు. Tenants కు protection ఇస్తామన్నారు వారందరికి. వ్యవసాయ కూలీలకు అప్పులు ఇవ్వడానికి వీలువుంది దానికోసం ప్రయత్నించేస్తే తప్ప ఈ దేశములో వున్న నూటికి నూరు కుటుంబాలను ఈ సహకారం క్రిందకు తీసుకొనిరావడానికి వీలుండదు. అలా చేయాలన్నట్లయితే కొంత risk వుంది అని మంత్రిగారు చెప్పవచ్చు Risk వున్నా దీనిని experiment చేయవలసిన అవసరము వుంది. అలా చేయాలన్నప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కొంత contribution ఇవ్వాలి. దీనినంతా bad debts reserve క్రింద పెట్టినట్లయితే కొంత నష్టము కలిగినా పేదవారికి కొంత సౌకర్యము ఏర్పడేదానికి వీలుంటుంది. ఎక్కువ మందిని ఈ సహకార ఉద్యమం క్రిందకు తీసుకొనిరావడానికి వీలు వుంటుంది

*(Sri P. Narasinga Rao in the Chair)*

*శ్రీ పి. వెంకటసుబ్బయ్య (రాజంపేట-రిజర్వుడ్) : అధ్యక్షా, సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండు నేనుబలపరుస్తూ కొన్నిసూచనలు చేయ దలచుకొన్నాను. ఈ సహకార వ్యవస్థ మన దేశములో 1904 వ సంవత్సరములో ప్రారంభించబడి దినదినాభివృద్ధి చెందుతూ అనేకమైన విజయాలను సాధించినది. టైము లేదు కాబట్టి 2, 3 సూచనలుచేసి విరమిస్తాను. వ్యతిరేక పార్టీలో వున్న కొంతమంది ఈ సహకారవ్యవసాయం మంచిదికాదని దానివల్ల దేశానికి ప్రయోజనంలేదని చెపుతున్నారు. మన చుట్టుప్రక్కలనున్న దేశాలలో పెట్టుబడి వ్యవసాయపద్ధతులనే అనుసరిస్తున్నారు. భూములన్నీ పెట్టుబడిదారులచేతికి ఇవ్వడం, వారు యంత్రాలు ఉపయోగించి వ్యవసాయం చేయడం, దానివల్ల ఎక్కువ పండించడానికి అవకాశము వుంటోంది మన దేశములోని చిన్నచిన్న భూఖండాలన్నీకూడ వ్యవసాయానికి యోగ్యముకాకుండా వుండడమువల్ల ఎంతో

సత్తువచేసి పండించినా ప్రయోజనం లేకుండా పోతోంది. అందుచేత ఇటువంటి చిన్న చిన్న భూఖండాలన్నీ పెట్టుబడిదారులచేతికి ఇచ్చి వ్యవసాయం చేయించడం. అది కాకపోతే కమ్యూనిస్టువిధానం ప్రకారం భూములన్నీ ప్రభుత్వ స్వాధీనముచేసి వారు ఇచ్చే కూలి తీసుకొని జీవించడం- ఈ రెండు విధానాలు ఏర్పాటు చేసుకొనవచ్చు. మన దేశకాలపరిస్థితులను బట్టి ఇవి మనకు పనికిరావు కాబట్టి మధ్యే రకముగా సహకార వ్యవసాయం ఆచరించడానికి యోగ్యముగా వుంటుందని National Development Council వారు తీర్మానం చేశారు దానిని అనుసరించి తమ ఇష్టంప్రకారం సభ్యులుగా వుండవచ్చు తొలగి పోవాలని అనుకొన్నపుడు తొలగి పోవచ్చును. బలవంతము ఏమీలేదు. భూమి మీద హక్కు వుంటుంది Title deeds వుంటాయి సహకారవ్యవసాయము మనదేశానికి సరిపోయినది. మన దేశములోవున్న భూఖండాలు అంతా నిరంతరం వ్యవసాయం చేస్తూచేస్తూ రాగా దానిలోనిసారం అంతాపోయి law of diminishing returns అంటే ఫలితం శూన్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. సహకారసంఘాలు ఏర్పాటుచేసి ఉమ్మడిగా వ్యవసాయంచేసి అందులో వచ్చే ఫలితాన్ని వారివారిభూములయొక్క వాటాలప్రకారము భాగాలు తీసుకొనవచ్చు ఈ సహకారవ్యవసాయాన్ని అమలులో పెట్టడానికిప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను. 2 సంఘాలు పనిచేస్తున్నవని, వాటి ఫలితాలు 5 వ పేజీలో చూపించారు. 948 ఎకరాలు సాగుచేస్తే రు. 31588 లు లాభము వచ్చింది. అంటే ఒక్కొక్క ఎకరానికి రు 33 21 నయాపైనలు అవుతుంది. ఇది అక్కడ పని చేసేవారి జీవనోపాధికి చాలదు. దీనిలో లోపమువుంది. సాగుచేయడానికి మంచి పనిముట్లు లేకనో ఎరువులు బాగా ఉపయోగం చేయకనో బాగా ఫలితాలు రాలేదు. రెండవ సంఘంలో 1232 ఎకరాలు సాగుచేస్తే రు 1,23,644 లు వచ్చింది సరాసరిని రు 99 లు అవుతుంది. ఇటువంటి ఫలితాలు చూస్తే సహకార వ్యవసాయం నిరుపయోగమని, బాగుగా పనిచేయడంలేదనే కారణాలచేత అందరికి దీనిమీద అభిమానం వుండదు. ఈ లోపాలను సవరించడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను Audit separate చేయబడింది. జిల్లాలలో audit officers ను వేశారు. అయితే state level లో Chief Auditor ను వేయిలేదు. ఆ కారణముచేత audit లో వున్న లోపాలపైన తుదినిర్ణయము చేయవలసినది Registrar అవుతున్నాడు. అలాంటి లోపాలను సవరించడానికి Chief Auditor ను appoint చేయవలసినదని మనవిచేస్తున్నాను. Estimates Committee ద్వారా వికేంద్రీకరణను ప్రవేశపెట్టాలని సిఫార్సు చేయబడింది. వికేంద్రీకరణ సిద్ధాంతాలను ప్రభుత్వము అంగీకరించినా అమలులో

పెట్టడానికి సాహసించడంలేదు. కారణము తెలియదు State level లో ముగ్గురు, నలుగురు జాయింటు రిజిష్ట్రార్సు వుంటూ ఇక్కడనుంచే వ్యవహారం జరపడంవల్ల చాల జాప్యం జరుగుతోంది కాబట్టి 3 ప్రాంతాలలో 3 జాయింటు రిజిష్ట్రారు ఆఫీసులు పెట్టి వ్యవహారం జరపినట్లయితే చాల బాగుంటుంది సహకారచట్టము 1904, 1908, 1912, 1928, 1932 సంవత్సరాలు 4, 5 సంవత్సరాల తేడాలతో 1932 వ సంవత్సరములో సవరించబడిన చట్టమే ఇప్పటికి అమలులో వుంది. ఈ పాత చట్టాన్ని సవరించవలసిన అగత్యము చాలవుంది. ఒక బిల్లు తీసుకొనివచ్చి అమలు జరుపుతామని చెపుతున్నారు. వెంటనే బిల్లును తీసుకొని రావడానికి ప్రయత్నం చేయాలి. కో-ఆపరేటివ్ వ్యవస్థ అంతా ధనికులకే ఉపయోగపడుతోంది పేదవారికి ఉపయోగం లేకుండా వుంది Poor men's Co-operative Societies రైతుయొక్క నిజాయితీని character ను తెలుసుకొని, అక్కడున్న పంచాయితీ అధ్యక్షుల సర్టిఫికెటుతో నూరు రూపాయలకు మించకుండా అప్పులు ఇచ్చే విధానము ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

*శ్రీమతి వాణి రమణరావు (భద్రాచలం-రిజర్వుడు) అధ్యక్షా, సహకార శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ రెండు, మూడు విషయాలు చెప్పదలచుకొన్నాను. గ్రామాభివృద్ధికి ముఖ్యమైన అంగాలు రెండు! ఒకటి పంచాయితీలు, రెండవది సహకారసంఘాలు. అయితే గిరిజన ప్రాంతాలలో పంచాయితీలు లేకపోవడంచేత ఎక్కువ పంచాయితీలు నెలకొల్పాలి. సహకారసంఘాలు నెలకొల్పాలి. ఈ మధ్య భద్రాచలం తాలూకా గౌరవరం అనే గ్రామములో సహకార వ్యవసాయక్షేత్రాన్ని నెలకొల్పి 42 గిరిజన కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి కలుగచేసే ఏర్పాటు చేసినందులకు మంత్రిగారిని ప్రత్యేకముగా అభినందిస్తున్నాను. ఈ సహకార క్షేత్రాలు నెలకొల్పడానికి అనువైన గ్రామాలు ఎన్నోవున్నవి. ఆ మాదిరిగ ఎక్కువ సహకార వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పి గిరిజనాభివృద్ధికి పాటుపడవలసినదిగా కోరుతున్నాను. సహకారసంఘాలలో గిరిజనులను మెంబర్లుగా చేర్చుకొనేటప్పుడు షేరుధనము కట్టుకోలేని వారున్నారు అటువంటి గిరిజనులకు షేరు ధనము గవర్నమెంటు వారే కట్టి, ఆస్థిపాస్తులు చూచుకోకుండా సెంట్రల్ బ్యాంకునుంచి అప్పులుఇప్పించే ఏర్పాట్లు ఈ సహకారసంఘాల ద్వారా చేయించవలసినదిగా మనవి చేస్తున్నాను. గిరిజనప్రాంతాలకు ప్రత్యేకంగా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈమధ్య భద్రాచలం ప్రాంతంలో బెల్లం సొసైటీలను ఏర్పాటు చేశారు. దానివల్ల గిరిజనులకు చాల నష్టం అవు

తుంది కనుక వాటిని రద్దుచేసి గిరిజనులకు మేలు కలుగచేయాలని కోరుతూ ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను

*శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట) : అధ్యక్షా, సహకారమంత్రిగారు ఈ డిమాండును ప్రవేశపెడుతూ ఒక స్టేట్ మెంట్‌ను మనముందు వుంచారు. అది స్టాటిస్టికల్ ఆఫీసర్స్ ఇచ్చిన రిపోర్టువలె వుంది తప్ప ఈ శాఖ కార్యక్రమాలను అమలు జరిగేటప్పుడు వున్న ఇబ్బందులేమిటో చేయవలసిన మార్పులు ఏవో వాటినేమీ వివరించలేదు. ఈ కో-ఆపరేషన్ పది సంవత్సరాలక్రింద మనం నిర్వహించిన వైఖరికి, నేడు నిర్వహించవలసిన వైఖరికి పునాదిలోనే పెద్ద బేదం వుంది కో-ఆపరేషన్ నేషనల్ పాలసీగా తీసుకోవాలనే యాక్సెప్టెడ్ ఫాక్ట్ ఒకటి వుంది. అలాంటప్పుడు పాత చట్టంలో వున్న అభ్యంతరాలు ఏమిటి? వాటిని ఎట్లా తొలగించాలి? ఎప్రోచ్ ఏమిటి? అనే విషయాల గురించి మంత్రిగారు ఏమి చెప్పలేదు దేశంలో వుండే అన్ని గ్రామీణ ప్రాంతాలలోనూ, కో-ఆపరేటివ్స్‌ను తీసుకువచ్చి, వ్యవసాయంలో కాని, కుటీర పరిశ్రమలలో కాని, అందరినీ తీసుకువచ్చి సర్వవ్యాప్తం చేయాలంటే పాత చట్టం పనికిరాదు. ఆ రూల్స్ పనికిరావు. ఆ మెథడ్ పనికిరాదు అని 5, 6 సంవత్సరాలనుండి మేము వత్తిడి చేస్తున్నప్పటికీ, రాష్ట్రప్రభుత్వం కొన్ని వాగ్దానాలు చేసినప్పటికి బిల్లు రూపంగా మన ముందుకు తీసుకురాలేదు. కేంద్రప్రభుత్వం కూడ రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాబోతున్నప్పుడే అంటే 55 నుండే వివిధ రాష్ట్రాలలో వుండే చట్టాలను ఏవిధంగా మార్చాలో తాఖీదులు పంపారు. వారు మోడల్ బిల్లు కూడా పంపించివుంటారు. అయినప్పటికీ వీరు ఇంతవరకు ఈ విషయం గురించి కృషిచేయకపోవటానికి కారణం లేకపోలేదు మంత్రిగారు ఆ కారణాలను ఏ విధంగా చెబుతారో తరువాత విందాము. కొన్ని ప్రత్యక్ష సాక్ష్యాలవల్ల మనం వూహించుకోవలసినది ఏమిటంటే ఈ కోపరేటివ్ సొసైటీల నేవి పర్సనల్ వెస్టెడ్ ఇంటరెస్ట్‌గా తయారవుతున్నాయి. ఒక చిన్న నాయకుడు అయితే గ్రామంలో ఒక ప్రైమరీ సొసైటీ. పెద్ద నాయకుడు అయితే జిల్లాలో ఒక మార్కెటింగ్ సొసైటీ. ఇంకా బడా నాయకుడు అయితే ఒక ఎపెక్స్ సొసైటీ. ఈ రకంగా నాయకులయొక్క స్థానాన్నిబట్టి, గ్రూపులలో రాజకీయాలలోగల పలుకుబడిని బట్టి, వాటిలో వారియొక్క లెవెల్ బట్టి ఆ యా స్థానాలలో ఎస్టేట్స్ ఏర్పాటు చేశారు. ఆ ఎస్టేట్స్ చుట్టూ వారు కంచెకట్టుకొని కూర్చున్నారు. దానిలోకి తమను బలపరిచేవారు రావాలి తప్ప మిగిలినవారు రావటానికి వీల్లేదు. అలాంటివారు రాకపోతే తమ ఎస్టేట్ పాడైపోతుందనే విధముగా వాటిని ఏర్పాటు చేసుకొంటున్నట్లు

ప్రత్యక్షసాక్ష్యాల ద్వారా కన్పిస్తున్నది ఉదాహరణకు గత 5, 6 సంవత్సరాల నుండి బెజవాడలో వున్న కోఆపరేటివ్ హాండ్‌లూమ్ ఎపెక్స్ సొసైటీలో కొన్ని లక్షల డబ్బు దుర్వినియోగం అయినదని పేపర్స్‌లో స్టేట్‌మెంట్స్, ఎసంబ్లీలో బాధ్యతగలవారు చేసిన నేరాలు, బోర్డ్ డైరెక్టర్లు ఇచ్చిన రిపోర్టుల వల్ల తెలిసింది. అవన్నీ డిపార్టుమెంటుకు వెళ్ళాయి వైస్-ప్రెసిడెంట్ ఛార్జ్ ఫ్రేమ్ చేశాడు. దానిగురించి మేము అడిగితే ఎంక్వయిరీ చేయిస్తామని మంత్రిగారు చెప్పారు. కాని ఆ తరువాత డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ అన్నారు పోనీ అదైనా సరే కానివ్వండి అని అన్నాము డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ రిపోర్టు వస్తుందేమోనని ఎదురుచూశాము. దానిలో లక్షలకు లక్షల కరప్షన్ ఛార్జెస్ వున్నాయి మిస్‌యూజెస్ వున్నాయి. వేస్ట్ వుంది ఒక గ్రూపుపై మరొక గ్రూపువారు చేసుకొన్న ఆరోపణలు వున్నాయి. గుంటూరు మార్కెటింగ్ సొసైటీ విషయంలో మంతెన వెంకట్రాజువారి అధ్యక్ష్యం క్రింద కొన్ని తగాదాలు ఇమిడివున్నట్లుగా కొన్ని ప్రత్యారోపణలు చేసుకోవటంకూడా జరిగింది. అవన్నీ పేపర్లో పడ్డాయి. కాని వాటి గురించి చివరకు ఏమైందో ఎవరికీ తెలియదు డబ్బు ప్రజలది. ప్రత్యక్షసాక్ష్యాలతో రుజువుచేస్తామని కాంగ్రెసు వారే తమలో తాము ఛాలెంజ్ చేసుకొన్నారు. కాని చివరకు ఏమి జరిగిందో తెలియకుండాపోయింది. గురజాడ అప్పారావుగారు గిరీశం అనే కారెక్టర్‌ను కన్యాశుల్కం అనే నాటకంలో ప్రవేశపెట్టారు. రామన్నపంతులు, గిరీశం జుట్టూ జుట్టూ పట్టుకొన్నప్పుడు సగం అయిన తరువాత ఒక కాంప్రొమైజ్‌కి రావాలనే ఉద్దేశంతో అప్పారావుగారు వారిద్దరిచేత చక్కని మాటలు చెప్పించారు "యోగ్యతలలో కాని, స్థాయిలో కాని మనిద్దరిదీ ఒకటే కనుక నీవు నా పిలక పట్టుకొన్నా, నేను నీ పిలక పట్టుకొన్నా ఒకటే" అని కాంప్రమైజ్ అయినారు అట్లాగే రుజువుచేస్తామని ఒకరిపై ఒకరు ఛాలెంజి చేసుకొన్నారు. ఎంక్వయిరీ చేయిస్తామని మంత్రిగారు చెప్పారు. కాని ఆ పిదప ఏమైనదో ఎవరికీ తెలియదు. మొత్తం కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ అంతా కాంగ్రెస్‌కు ఒక పర్సనల్ ఎస్టేట్‌గా, పర్సనల్ ప్రాపర్టీగా ఏర్పడింది. మాలో మాకు తగాదాలు వున్నా సరే, అది మా పర్సనల్ వ్యవహారం దానిలో ఎవరికీ సంబంధం లేదనే ధోరణిలో అవి నడుస్తున్నాయి. ఈ ధోరణి చాలా ప్రమాదకరమైనది. ఇది భారతదేశంలో నేషనల్ పాలసీగా ఎక్స్‌టెండ్ చేయటానికి ఏ విధంగానూ సహాయపడదు. మంత్రిగారు ఇచ్చిన అంకెలు భవిష్యత్తులో మనకుగల టార్గెట్‌ను ఏ విధంగా రీచ్ కాగలం ? దాని స్వభావం ఎట్లా మారుద్దామనే భావాన్నే ఎక్కడా చెప్పటం లేదు వారు ప్రధానమైన విషయాలను చెప్పకుండా దాటివేయటం విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి దాదాపు 5 సంవత్సరాలు దాటినా ఇంత వరకు ఎపెక్స్ కోపరేటివ్ ఇన్స్టిట్యూషన్స్ ఎందుకు మెర్జు చేయలేదని అడుగుతున్నాను. లాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్స్ వున్నాయి హాండ్ లూమ్ వీవర్స్ ఎపెక్స్ సొసైటీలు వున్నాయి. స్టేట్ బ్యాంక్ వుంది. ఇంకా అనేక బ్యాంకులు వున్నాయి హైదరాబాదులో వుండి విడిపోయిన మహారాష్ట్రులు అభ్యంతరం పెట్టారా ? లేక మైసూరువారు అభ్యంతరం చెప్పారా ? అని అడుగుతున్నాను. ఎకౌంట్ తెలితే కాని కొన్ని పేచీలు వస్తాయని మంత్రిగారు ఒకసారి చెప్పారు. అభ్యంతరాలు వున్నా, లేకపోయినా అనేక చట్టాలను సవరించుకొని అవసరమైతే పాత చట్టాలను ఎమెండ్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించిన ఉదాహరణలు వున్నాయి మరి వీటిలో జాప్యం ఎందుకు జరుగుతున్న దంటే వారిలో వారికి సంపకాలు కుదరటంలేదు. దానివల్ల ఎస్టాబ్లిష్ మెంట్ లో ఎక్కువ ఖర్చును రాష్ట్రప్రభుత్వం భరించవలసివస్తున్నది. నాయకుల యొక్క, డైరెక్టర్లయొక్క సంపకం కుదరకపోవటం మూలంగానే ఎక్కువ జాప్యం జరుగుతున్నది. అలాంటి ఒత్తిడులకు ప్రభుత్వం లొంగకుండా న్యాయంగా ప్రవర్తించాలని నేను కోరుతున్నాను. మరొకవిషయం ప్రత్యేకంగా మన సహకారశాఖామంత్రిగారిని కఠినంగా విమర్శించడం చాలా కష్టం మిగతా మంత్రులకువలె గాక ఆయనకు ప్రత్యేకత ఉన్నది. ఆయన భక్తుడు. జీర్ణదేవాలయ పునరుద్ధరణలో ఆయన ఎక్కువ interest తీసుకొని దాదాపు జీవితాన్ని అంకితము చేశారు కొన్ని అసాధారణమైనటువంటి విలువలు జీర్ణంచేసుకొన్నటువంటి ఒకవ్యక్తి. నాకు personalగా ఆయన యందు గౌరవం ఉన్నది నేను ఆయనను వినయపూర్వకముగా ఒక విషయం అడుగుతున్నాను. కంబం Central Bank ను supersede చేసినారే ఏ కారణాలవల్ల చేసినారని అడుగుతున్నాను ఏ కారణాలైతే వారి table మీద ఉన్నవో, అవి అంత బలవత్తరమైన కారణాలు కాదుసుమా అనేటటువంటి వైఖరిని వారు తీసుకొనడం తటస్థించింది. దానిని తొందరపడి మీతో చెప్పకుండా మేము supersede చేయముసుమీ అని సుందరయ్యగారికి వాగ్దానం కూడా చేశారు. అయినా చెప్పకుండానే, ఆ వాగ్దానాన్ని భంగపరచి supersede చేశారు. కాని, చిన్నప్పటినుంచి భక్తిప్రపూరితమైనటువంటి వారి అంతరాత్మ దానికి కారణమని నేను అనుకోను. దీనికి కారణాలు ఆ మనస్సుకు బాహ్యంగా ఉంటాయి. లోపల ఉండకపోవచ్చు కాని ఒక విషయాన్ని వారికి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఏ కారణాలవల్ల దానిని శిక్షించారో అవి ఇక్కడ పెట్టండి. రెండవది, ఏ ఏ నేరములైతే ఆరోపింపబడినాయో, బెజవాడలో

ఉన్నటువంటి handloom apex society మీద, గుంటూరులో ఉన్నటువంటి marketing society మీద, వగైరా వగైరాలమీద, ఆ పార్టీవారు నడుపుతున్నటువంటి సొసైటీల మీద, ఆ ఆరోపణలను challenge చేసి రుజువు చేస్తామని ప్రకటింపబడి నటువంటి సొసైటీల యొక్క ఈ ఆరోపణలను అక్కడ పెట్టండి. ఈ రెండిటిని కూడా విచారించి న్యాయం చేయడానికి వారి అంతరాత్మ అంగీకరిస్తుందేమో చెప్పమనండి. వారు దానికి సమాధానం చెప్పేటప్పుడు, కంబంలో తీసుకొన్న చర్యను సమర్థించడానికి పూనుకోవడం మంచిదికాదు, అనవసరం ఎందుకంటే, అసలు చేసిందే తప్పు కనుక దానిని కాస్తా మౌనంగా విడిచిపెట్టడం మంచిది ఆ aspect వదలివేసి ఈ aspect తీసుకొని, ఏ కారణాలవల్ల దానిని supersede చేశారో, ఏలాటి వ్యవహారాలు ఆ సొసైటీలో కన్పిస్తున్నాయో, అలాంటివి ఉన్నప్పుడు ఏమి చేయవలసి యుంటుందో, ఏ చర్యలు వారు తీసుకోడానికి సిద్ధంగా ఉండాలో ఆ విషయాన్ని మాత్రం చెప్పితే సరిపోతుందని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక చాలా విషయాలు ఉన్నాయి. అధ్యక్షా, ఈ రెండు Demands రెండుసార్లు వస్తాయి అనుకొంటే, ఒకేసారి రావడంవల్ల time లేక త్వరగా చెప్పుకోవలసివచ్చింది. Handloom గురించి, మరికొన్ని విషయాలు గురించి నేను మనవిచేస్తాను, ఇప్పుడు ఆంధ్రప్రభుత్వం కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి డబ్బును మాత్రం ఖర్చుపెడుతున్నదే గాని మరొకటి కాదు. అయితే, కొన్ని కొన్ని విషయాలలో కేంద్రప్రభుత్వానికి matching grants ఇస్తున్నమాట వాస్తవమే. Handloom కు గనుక యిచ్చినట్లయితే, ఇంకా ఇట్లాంటివాటికి ఎన్నింటికో ఇవ్వవలసివస్తుంది వాటన్నిటికి ఇవ్వడానికి మాకు వనర్లు లేవని చెప్పవచ్చు కాని ప్రభుత్వానికి ఒక basic policy ఉండాలి. Unemployment బ్రహ్మాండంగా ఉన్నది దానిని తగ్గించడానికి ప్రభుత్వానికి ఉన్నటువంటి వనర్లులో ఏ వైఖరిని అవలంబించాలి ? భూములు యిస్తారా అంటే అది ఎగ్గొట్టారు. పెద్ద పెద్ద పరిశ్రమలను పెట్టి, వీళ్ళను వాటిలో absorb చేయగలమా అంటే దానికి ఉన్న సావకాశాలు మనవిచేస్తాను. 1958 సంవత్సరంలో మన ఆంధ్రప్రభుత్వంవారు census of manufacturing industries అని ఒక report తయారు చేశారు. ఆ report ను బట్టి, మన రాష్ట్రములో ఉన్నటువంటి పరిశ్రమలు, వాటిమీద ఎంతెంత పెట్టుబడి ఉన్నదో ఒక్కొక్క worker కు ఎంత పెట్టుబడి అయిందో, అందులో లెక్కలు నేను క్రోడీకరించి వేరే ఒక table తయారు చేశాను దానినిబట్టి మనకు ఉన్న industrial policy ఎంత లోపముగా ఉన్నదో బోధపడుతుంది. ఆ లెక్కలను చెప్పుతున్నాను Rice Mills లో 4 కోట్లు పెట్టుబడి ఉన్నది, 16,000 మంది

కూలీలు ఉన్నారు ఒక్కమనిషికి పని చెప్పాలంటే 2,400 రూపాయలు కావాలి. పంచదారమిల్లులలో 10 కోట్లు పెట్టుబడి ఉన్నది, 7,600 మంది labourers ఉన్నారు. ఒక్క మనిషికి పని చెప్పాలంటే 13,188 రూపాయలు కావాలి సిమెంటు ఫ్యాక్టరీలలో 8 కోట్లు ఆంధ్రలో పెట్టుబడి ఉన్నది. 2,200 మంది పని చేస్తున్నారు. ఒక్క మనిషికి పని చెప్పాలంటే, 36,300 రూపాయలు కావాలి. Textiles లో 7 కోట్లు రూపాయలు పెట్టుబడి ఉన్నది. 11,000 మంది పనిచేస్తున్నారు ఒక్క పనిమనిషికి పనిచెప్పాలంటే 5,900 రూపాయలు పెట్టుబడి కావాలి. Chemicals లో కోటి రూపాయలు పెట్టుబడి ఉన్నది, 1400 మంది పని చేస్తున్నారు. ఒక్క మనిషికి పని చెప్పాలంటే 7,143 రూపాయలు పెట్టుబడి కావాలి Engineering లో 2 కోట్లు ఉన్నాయి. 4000 మంది మాత్రం పని చేస్తున్నారు. మనిషికి దాదాపు 4,500 రూపాయలు పెట్టుబడి కావాలి. మొత్తంమీద దామాషా కట్టినట్లయితే, average లో మనిషి ఒకంటికి 8,000 రూపాయలు పెట్టుబడి కావాలి కనుక ఈ భారీపరిశ్రమల ద్వారానే నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తాము అనేటటువంటి భ్రమలో గనుక మనము వున్నట్లయితే, మనిషి ఒకంటికి 8,000 రూపాయలు పెట్టుబడి పెట్టగలిగిన స్తోమత ఆంధ్రప్రభుత్వానికి ఎప్పుడువస్తుంది. ఎప్పుడు ఈ సమస్య పరిష్కారం అవుతుంది ? ఎప్పుడు అవుతుంది అంటే, 20 శతాబ్దాలకు గాని కాదు. 21 వ శతాబ్దమువరకు మనం వేచియుండవలసిందేనా ? అందుచేత, మన వైఖరిలో ఎక్కడో ఒకదోషము ఉన్నది. దాదాపు వంద రూపాయలుపెట్టి కనీసం జీవితావసరాలను తీర్చుకొనేటట్లుగా ఒక్క కుటుంబం జీవించడానికి, కుటీర పరిశ్రమలు, వ్యవసాయం తప్ప మరొక మార్గంలేదు. ఇప్పుడు land-lord class యొక్క అధ్వర్యమున నడుస్తున్నటువంటి ruling party లో భూములు ఉచితంగా పంచిపెట్టబడుతాయనే ఆశ ఎవరికీ లేదు కనుక కుటీరపరిశ్రమలలో ఈ రాష్ట్రప్రభుత్వము ధృఢమైన వైఖరి తీసుకుంటే ఇప్పుడు కాంగ్రెసులో ఉన్నటువంటి ఎంత ప్రబలమైన వర్గానికైన నష్టంలేదు. ఎక్కడైనా బొంబాయిలోనో, అహమ్మదాబాద్‌లోనో నష్టంవస్తే రావచ్చు, ఇక్కడమాత్రం నష్టంరాదు. ఈ విషయములో uniformity అక్కరలేదు. మన రాష్ట్రానికి ఒక ప్రత్యేక policy తీసుకోడానికి తగినటువంటి కేసు ఉన్నది. ఇది ఏలాగజరగాలంటే, దీనికి, ఒకటేమార్గము. ఇందులో కూడా కొంత matching grant ఈ ప్రభుత్వము ఇవ్వవలసి యుంటుంది. ఇప్పుడు అఖిల భారత చేనేత బోర్డువారు ఏదో కొంతడబ్బు ఇస్తున్నారు. దానికి matching grant గా అంత ఈ ప్రభుత్వముకూడా ఇచ్చి, మొదట ఈ cottage industries లో ధారాళంగా ఎక్కువమందికి పనిచూపినట్లయితే ఒక్కొక్క

కుటుంబానికి 50, వందరూపాయలు పెట్టుబడి పెడితే, కాలక్షేపము చేయగలరు. ఈ ప్రభుత్వము మరొక 50, లేక వందో పెట్టుబడిపెట్టి Marketing Organization నిర్మాణంచేస్తే వ్యవహారం అంతా చక్కగా జరుగుతుంది కాబట్టి ఖాదీపరిశ్రమలలోనే మీరు అందరిని absorb చేసి పూర్తి పరిష్కారం చేస్తాము అనేటటువంటి వైఖరిమాత్రం చాలా తప్పుఅని నేను మనవిచేస్తున్నాను ఇప్పుడు ప్రభుత్వము తీసుకొనే వైఖరి చూస్తే, Co-operative Department ను నిర్వహించేటటువంటి ఖర్చునుకూడా Central Government వారు ఇచ్చే డబ్బునుంచే ఖర్చుపెడుతున్నారు. ఇది చాలా అన్యాయము. న్యాయంగా వాళ్ళు ఒక కోటిరూపాయలు ఇస్తే, ఈ ప్రభుత్వము మరొక కోటిరూపాయలు వేసుకొని మొత్తం రెండుకోట్లరూపాయలు ఖర్చుపెట్టి వ్యవహరించవలసి యుండగా ఈవిధంగా చేయడంమాత్రం ఎంతమాత్రం మంచిదికాదు. రెండవది, పరిపాలనకు సంబంధించినటువంటి కొన్ని చిక్కులు ఉన్నాయి ఇప్పుడు co-operative అనేదానిలో స్థూలంగానైనా గుణములో మార్పు లేకపోయినప్పటికినీ, సంఖ్య మాత్రం బాగా పెరిగింది ఈ సంఖ్య పెరిగినమీదట పాత rules, పాత చట్టము ప్రకారం ఎక్కడో ఒక వెయ్యిజనాభా కలిగినటువంటి శ్రీకాకుళంజిల్లాలో ఒక గ్రామసొసైటీ తాలూకు వ్యవహారం ఏదైనాఉంటే, రానుపోను 300 రూపాయలు ఖర్చుపెట్టుకొని స్వయంగా వచ్చి దగ్గరఉండి కాగితాలు కదిలిస్తే కదులుతాయిగాని లేకపోతే కదలడంలేదు. ప్రభుత్వం ఈరకంగా public డబ్బును చాలా waste చేస్తునారు నేను ఒక కేసును represent చేశాను. నాలుగు సంవత్సరాలక్రితం, గుంటూరుజిల్లాలో ఒక సొసైటీ మరొక సొసైటీ మీద దావావేసింది. అది రిజిస్ట్రార్ దగ్గర, నాలుగుపళ్ళనుంచి ఇప్పటివరకు ఒక వాయిదాకూడా పడలేదు. దానికి కారణం ఏమిటి అంటే, మాకు ఎక్కడా తీరుబడిలేదు, special staff లేదు అంటున్నారు. ఇది వాస్తవము. మంత్రిగారు కూడా దీనిని అంగీకరిస్తారు. అందుచేత ఇంత కాలయాపన జరుగుతూంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఒకేచర్య లాభంలేదు, రెండుచర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. Appeals భాగం వేరుచేసి, దానిని చూడడానికి ఒక Tribunal వేసి, ఈ చిల్లర వ్యవహారాలు అన్నీ పరిష్కరించడానికి ఒక Regional Deputy Registrars ను వేస్తేనే కొంతవరకు ఈ సమస్య పరిష్కారం అవుతుంది ఈ రెండుచర్యలు ఒకే సంవత్సరములో తీసుకొంటేనే దీని ఫలితము స్పష్టంగా, perceptible గా కనిపిస్తుంది. లేకపోతే ఇబ్బంది వస్తుంది. అందువల్ల వ్యవసాయంలో, లేకపోతే local administration లో 3, 4 జిల్లాలు కలిపి ఒక regional establishment ప్రారంభంలో ఎట్లాగూ మనం చేశాము. అట్లాగే, ఇందులోకూడా రాయలసీమకు ఒకటి, సర్కార్లకు

ఒకటి, తెలంగాణాకు ఒకటి ఈవిధంగా మూడు regions గా భాగించి, వాటికి మూడు regional institutions ఏర్పరచి, అక్కడే వ్యవహారాలన్నీ పరిష్కారం అయిపోయేటటువంటివిధంగా ఏర్పాటుచేయాలి.

తరువాత గ్రామాలలో ఉండే తగాదాలు ఎక్కువగా ఉండుటవల్ల అయిన దానికి, కానిదానికి అప్పీల్సు వస్తున్నవి. డిపార్టుమెంటు dead-lock లో పడుతోంది కనుక ట్రిబ్యునల్స్‌ను వేస్తే బాగుంటుందని తోస్తుంది. కేంద్ర ప్రభుత్వం వత్తిడి చేయగా చేయగా చట్టాన్ని అంతా సవరించకపోయినా రూలులో ఒకచోట నాలుగు మాటలు మార్చారు Democratisation చేయాలంటే ఎస్టేటుదార్లు రానివ్వటంలేదు కనుక కొత్తగా సొసైటీలో చేరటానికి వచ్చేవాడిని తప్పకుండ చేర్చుకొని తీరవలె అది అతనికి జన్మహక్కు, డైరెక్టరు అంగీకరించకపోతే రిజిస్ట్రారుకు అప్పీలు చేసుకొనవచ్చును అన్నారు కాని ఇది నిష్ప్రయోజనంగా ఉన్నది ఇది చేసిన తరువాత కూడ వేలకొద్ది కాగితాలు అక్కడ ఉన్నవి. అతీగతీ లేదు. కొన్ని వందల కేసులలో—చేర్చుకొనుట న్యాయం, చేర్చుకోవాలి అని తీర్పులు యిచ్చారు కాని క్రిందఉన్న డైరెక్టర్సు ఆ వందల తీర్పులలో పదులను కూడ అమలు జరుపలేదు. ఇక్కడ ఏ మంత్రి వద్దకో రావటం, దానిమీద stay order యిప్పించుకొనటం జరుగుతోంది. మంత్రిగారు లేకపోతే ఒక ఆర్డరు వేసేస్తాడు. దీనిమీద తనకు ఒక కాగితము వచ్చిందని, తన ఆర్డరు వచ్చేదాకా మాట్లాడుటకు వీలులేదని అంటాడు. దానితో అది ఆగిపోతుంది. ఆ రూలుకు చేసిన సవరణలో అడ్మిషన్సు విషయములో రిజిస్ట్రారుకు అప్పీలు చేసుకోవచ్చునని చెప్పారుగాని, ఆ రిజిస్ట్రారు యిచ్చిన నిర్ణయం అమలు జరపకపోతే ఆ సొసయిటీని ఏమిచేయాలనేది అందులోలేదు. ఆ రూలును fool proof గా, పకడ్ బందీగా ఉండటము కోసం దానిని మరి కొంత సవరించి, ఆ రకమైన తీర్మానం చేసిన తరువాత క్రింది సంస్థలు అమలు జరపకపోతే తీవ్రమైన చర్య తీసుకొనే అవకాశం కూడ యిస్తేనే కొంతవరకు పని జరుగుతుంది.

అనేక సొసయిటీలలో పూర్వం కులాలను బట్టి తగువులు వస్తూండేవి. పార్టీలనుబట్టి కూడ—కమ్యూనిస్టు, కాంగ్రెసు, ప్రజాపార్టీ అని—యీ విధముగా టెన్షన్ వస్తూండేది. ఇప్పుడు కాంగ్రెసులోనే గ్రూపులు బయలుదేరి మొత్తం రాష్ట్రంలోనే రాజకీయరంగం అంతా కలుషితమైపోయిన తరువాత నూటికి 50 సొసైటీలలో బాగా టెన్షన్ ఏర్పడుతోంది. డైరెక్టర్సు వీరు 50%, వారు 50% ఉంటారు. అసలు సాగనివ్వరు. డబ్బు బ్యాంకులోనుంచి రాదు. అక్కడ అప్లికేషన్సు యిచ్చేవారు లేరు. చేనేత సొసయిటీలలో నేతలు

నేయించేవారు లేరు. నూలుకొనేవారు లేరు. ఈ టెన్షన్ సందర్భంలో ఏమి చేయలో డిప్యూటీ రిజిస్ట్రారుకుగాని, రిజిస్ట్రారుకుగాని తెలియదు. ఇందులో Provision ఏమీలేదు మళ్ళీ ఎన్నికలు జరుపుకొనో లేక వారంతట వారే సమర్థించుకోవాలి తప్ప. లేకపోతే deadlock ఏర్పడి functioning ఆగిపోయి, ప్రొడక్షన్ సొసయిటీలలో ఎంతో ఇబ్బంది వస్తోంది, క్రెడిట్ సొసయిటీలలో అప్పులు దొరకవు. ప్రజలు ఎంతో యిబ్బంది పడుతున్నారు అట్లాంటి dead-locks వస్తే, ఆ సొసయిటీని గవర్నమెంటు తీసుకొనటమో, మరేదో చేయుటకు ఆ క్లాజును మార్చాలి. లేనిచో ఈ dead locks పెరిగిపోతున్నాయి.

సొసైటీలలో అప్పులకు దరఖాస్తు పెడతారు 100 రూపాయలు అప్పు కోరితే 300 రూపాయలు ఆస్తి చూపిస్తాడు అదిగాక ఇంకొక 500 రూపాయలకు ఒక ఆసామిని హామీ యిస్తాడు పరిస్థితి బాగున్నదని ప్రెసిడెంటు వప్పుకొంటాడు. కాని డైరెక్టర్సు అంతా కూర్చొన్నప్పుడు గ్రూపు తగాదాలు వచ్చేటప్పటికి ఆ అప్లికేషను తొక్కిపెట్టేస్తారు. ఇది వ్యక్తుల విషయంలోనే కాదు, సొసయిటీల విషయంలోకూడ జరుగుతోంది అనేక ప్రాథమిక సొసయిటీలు సెంట్రల్ బ్యాంకులో అప్పులకు దరకాస్తులు పెట్టుకొన్నప్పుడు, మొదట అప్పు యిస్తామని వాగ్దానము చేసి, తరువాత గ్రూపు తగాదాలవల్ల అప్పు యివ్వకుండ దెబ్బకొట్టిన వ్యవహారాలు ఉన్నవి. ఏవైన ఎన్నికలు-సమితులకు, పరిషత్తులకు, అసెంబ్లీకి ఎన్నికలు వచ్చినప్పుడు, అంతకుముందు వచ్చినవన్నీ రాసిక్రిందచేసి వుంచి, ఎన్నికల నమయంలో బేరాలు చేయటం జరుగుతోంది. "ఎన్నికలలో నాకు వోటు చేస్తే సరేసరి, లేకపోతే నీకు కాన్సిల్ చేస్తామనే పద్ధతిలో నడుస్తోంది. అందువల్ల దీని విషయములో ఒక తరుణోపాయము కనిపెట్టాలి. సర్టిఫికేట్ తీసికొనటం అనే కొత్త సిస్టమ్ ప్రవేశపెట్టితే, ఈ తగూ నివారణకు ఒక చిన్న ఉపాయముగా పనికివస్తుందేమో ఆలోచించ కోరుతున్నాను. ఏ సొసైటీకి ఆర్థిక వనరులు sound గా ఉన్నవని తోస్తే ఆ సొసయిటీ, రిజిస్ట్రారునుంచి లేక డిప్యూటీ రిజిస్ట్రారునుంచి సర్టిఫికేటు తెస్తే అది సెంట్రల్ బ్యాంకుమీద బైండింగ్, ఇది పార్టీ పాలిటిక్సుకు అతీతంగా ఉండవచ్చు అయితే అసలు రిజిస్ట్రారుయొక్క డెసిషనే పార్టీ పాలిటిక్సుకు లోబడి ఉంటుందేమోననే విషయం వేరే ఉన్నది. అది పెద్ద సామాజిక ప్రశ్న దానికి మనం ఏమీ చేయలేము. ఉన్నంతలో ఈ సవరణ మేలు అనిపిస్తోంది దానిని ఆలోచించాలి.

భద్రాచలం సొసయిటీలో రెండు మాసాలక్రింద ఒక ఎన్నిక జరిగింది. కొత్త బోర్డు వచ్చింది. కాని యిదికూడ అక్కడ పార్టీపాలిటిక్సులో పడింది.

ఆ పార్టీ పాలిటిక్సుయొక్క భద్రాద్రి గోదావరి నీరు యిక్కడవరకు వచ్చి మూసీలో కలిసి, సెక్రెటేరియట్‌లోకి కూడ పారింది ఆ సొసయిటీలో తప్పులు ఉంటే వెతకమన్నారు. తప్పులు దొరికాయి. సూపర్‌సీడ్ చేస్తూ నోటీస్ ఇచ్చామన్నారు. చూస్తే ఆ తప్పులు, రెండు మాసాల క్రిందట ఉన్న పాత బోర్డు చేసిన తప్పులే. వారు చేసిన తప్పులకు ఈ బోర్డును సూపర్‌సీడ్ చేస్తామని నోటీసు యిచ్చారు. ఇలాంటివి సవరించుకోవాలి.

బంటుమిల్లిలో (బందరుతాలూకా, కృష్ణాజిల్లాలో) ఋజువు అయిన దగా, అక్కడ ప్రెసిడెంటు చేసినది ఉన్నది. ఎరువుల పంపకానికి రైతులనుంచి అదనంగా 14 వేల రూపాయలు వసూలు చేశాడు. అది దర్యాప్తు చేయమని నోటీసు యిచ్చారు. ఆ సెక్రెటరీ గవర్నమెంటు ఉద్యోగి అయినప్పటికీ, పార్టీ పాలిటిక్సులో తనుకూడ కొంత పాత్ర వహించి ఈ వ్యవహారం అంతా నడిపించాడు. అతనిమీద చర్య తీసుకోవాలి. ఇప్పుడు వెంటనే ఎలెక్షన్ పెట్టి కొత్త బోర్డును ఎన్నుకోవాలి కాని నామినేటెడ్ మెంబర్లనే చేయమని అరడజను మంది వచ్చి సెక్రెటేరియట్ చుట్టూ తిరుగుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని, వారియొక్క వలలో పడకూడదని కోరుతున్నాను

రాజోలు, కొత్తపేట భూమితనఖా బ్యాంకును బైఫర్కేట్ చేశారు. ఇంతవరకు రాజోలులో నామినేటెడ్ బోర్డు ఉన్నది. కొన్ని కారణాలవల్ల కొత్తపేటను విడదీశారు. కొత్తపేటకు నామినేటెడ్ బోర్డు వస్తుందితప్ప, డైరెక్టర్సును ఎన్నుకోరు. కాని, విడిపోగా మిగిలిన రాజోలు బోర్డులో పాలిటిక్సు పై స్థాయికి పోయినవి. ఒక law-point తీశారు అదివరకు కొత్తపేటతో కూడిన రాజోలు బ్యాంకుబోర్డు; అది చచ్చిపోయింది. ఇప్పుడు కొత్తపేట మినహా ఒక కొత్త బ్యాంకు సృష్టించబడింది కాబట్టి దానికికూడ నామినేషన్ జరగాలి అంటున్నారు ఎలెక్షన్ పెట్టితే వారు రాలేరేమోనని భయం. నామినేషన్స్ అయితే సెక్రెటేరియట్ చుట్టూ తిరిగి వ్యవహారం చేయించుకోవచ్చునని వారి భావం. ఈ రకమైన చిక్కులు వస్తున్నాయి గనుక ఈ విషయంలో జాగ్రత్త వహించాలని కోరుతున్నాను. నేను హృదయపూర్వకంగా చెబుతున్నాను—ఎవరూకూడ కేవలం పాలిటిక్సులోకి వచ్చిన తరువాత మాత్రమే కాదు, మొదటినుంచికూడ భక్తిప్రపత్తులతో ఉంటారో వారి అంతరాత్మ సామాన్య మనుష్యులకంటె కొంచెం పవిత్రంగా ఉంటుంది.

ఇప్పుడు జరుగుతున్న వ్యవహారాలన్నీ మీఅంతట మీరే కోరి చేస్తున్నారని నేను అనుకోవటం లేదు. మన అంతరాత్మను పవిత్రంగా ఉంచుకొంటే చాలదు.

ఇతరులు చేసే చెడు ఇన్‌ఫ్లుయన్స్‌లకు లొంగకుండా ఉండగలిగినపుడే మేలుజరుగు తుంది తప్ప లేకపోతే లాభం లేదని మనవిచేస్తూ ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను

*శ్రీ కె చంద్రమౌళి : అధ్యక్షుమహాశయా, ఈనాడు ప్రవేశపెట్టిన సహకారశాఖ పద్దుపై చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఆ శాఖలో ఉన్న మంచిచెడులను ముచ్చటించారు గౌరవసభ్యులు తెలిపిన ప్రతి విషయానికి సమాధానం చెప్పటం సాధ్యం కాదేమోగాని, జనరల్‌గా నా శక్తి కొలది తమ ద్వారా వారికి సమాధానంచెప్పటానికి ప్రయత్నంచేస్తాను. ప్రత్యేక విషయాలు చెప్పబోయేముందు ఒకటి రెండు జనరల్ విషయాలు తమ ఎదుట మనవిచేయ దలచుకొంటున్నాను సహకారశాఖ తదితర శాఖలన్నిటికన్నా చాలా చిక్కులతో కూడుకున్న శాఖ అన్నది గౌరవ సభ్యులకు కూడ తెలుసును జీవిత రంగంలో ఇది ప్రవేశించనటువంటి శాఖ లేదు. ఈ శాఖ అన్ని శాఖలతోను ఎక్కువగా సంబంధాలు కలుగజేసుకోవలసివస్తుంది ఫిషర్‌మెన్ సొసైటీలు ఉంటే, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌తో సంబంధం ఉంటుంది మిల్క్ సప్లయి సొసైటీలు ఉంటే, యానిమల్ హజ్‌బెండ్రీ డిపార్ట్‌మెంట్‌తో సంబంధం ఉంటుంది. లాండ్‌కు సంబంధించిన సొసైటీలు ఉంటే, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌తో సంబంధం ఉంటుంది. కాటేజ్ ఇండస్ట్రీస్ సొసైటీస్ ఉంటే, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌తో సంబంధం ఉంటుంది ఈ రకంగా, యీ సహకారశాఖ ప్రతి శాఖతోను సన్నిహితసంబధం పెట్టుకొని పనిచేయవలసిన వ్యవహారం ఉన్నది. ఈ విధంగా ఈ సహకారశాఖ అన్ని శాఖలయొక్క సహకారాన్ని తీసుకోవటంలో అనుకోకుండా కొంత కాలయాపన, జాప్యం జరగటంలో ఆశ్చర్యం లేదు. ఈ శాఖలో పొరపాట్లు జరగవని, లోపాలు ఉండవని నేను అనను; ఉంటాయి కాని, యీ శాఖను విమర్శించేటప్పుడు గౌరవ సభ్యులు కొంచెం ఉదారమైన దృష్టితో విమర్శించాలని నేను హృదయపూర్వకముగా కోరుతున్నాను. ఈనాడు— ఒకటి రెండు విషయాలలో తప్ప, చాలా సవ్యమైన విమర్శలు జరిగినవి అని మనవిచేస్తున్నాను. అందుకు గౌరవ సభ్యులందరకూ నా హృదయపూర్వక నమస్కారములు

ఈ "సహకారము" అన్న దాంట్లో కొంత డెమాక్రటిక్ ఎలిమెంట్ ఉన్నది. కొంత సభ్యత్వము, పరిపాలనాశాఖలతో సంబంధాలు ఉన్నవి డెమాక్రటిక్ ఎలిమెంట్ ఉన్నప్పుడు— సహజంగా ఎన్నికలు అని, పార్టీలని, కక్షలని ఉంటూ ఉంటాయి. ఇవి లేవు అని త్రోసివేయటానికి లేదు అవి లేవని చెబితే, పిల్లి కళ్ళుమూసుకొని పాలు త్రాగినట్లే అవుతుంది ఆ విధంగా అనుకోవటంవల్ల ప్రయోజనం లేదు. అక్కడ ఉండే కొన్ని కొన్ని పరిస్థితులనుబట్టి,

అప్పుడప్పుడు ప్రభుత్వము కొన్ని విషయాలలో జోక్యం కలుగజేసుకోవటం కూడ జరుగుతూ ఉంటుంది. అన్ని సంఘాలకు యూనిఫారమ్ బై_లాస్ ఉండవు. ఒక సంఘానికి ఒక రకమైన బై_లా, ఇంకో సంఘానికి ఇంకోరకమైన బై_లా ఉండటంవల్ల ఒక సంఘములో అప్లయిచేసిన న్యాయసూత్రాన్ని, నీతిని ఇంకో సంఘంలో అప్లయి చేయటానికి వీలుండకపోవచ్చును. అందువల్ల ఒక సంఘానికి అప్లయిచేసిన న్యాయసూత్రాన్ని ఇంకో సంఘానికి అప్లయి చేయలేదు, ఆ సంఘాన్ని ఫలానాదృష్టితో చూశారు, ఈసంఘాన్ని ఫలానాదృష్టితో చూశారు అని విమర్శచేయటం న్యాయంకాదని అనుకొంటాను. అక్కడ ఉన్న బై_లాస్‌ను బట్టి అక్కడ ఉన్న పరిస్థితులనుబట్టి, వ్యవహారం చేయవలసి ఉంటుంది. ఈ రెండు విషయాలు జనరల్‌గా మనవిచేస్తూ, గౌ. సభ్యులు తెలిపిన విషయాలుగురించి మనవి చేస్తాను. ప్రయిమరీ సొసైటీలను, ఇతరసంఘాలను రిజిష్టర్ చేయటంలో కొంతజాప్యం, కాలాహరణం జరుగుతున్నది అని ఒక గౌరవసభ్యులు విమర్శించారు. సహకారశాఖ చాలా విస్తృతమైన శాఖ. ఎన్నో సంఘాలు స్థాపించాలని అంటున్నాము. పంచవర్షప్రణాళికలలో సహకారసంఘాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలని అంటున్నాము. తృతీయప్రణాళికలో ఇంకా ఎక్కువ సంఘాలను పెట్టాలని అంటున్నాము. సంఘాలు త్వరత్వరగా స్థాపించాలంటే, కొన్ని చిక్కులు ఉన్నవి. క్వాంటిటీతోపాటు, క్వాలిటీకూడ తగ్గకుండా చూసుకోవాలి. క్వాలిటీ-క్వాంటిటీ-యీ రెండింటిని సమన్వయం చేసుకోవాలి కేవలం క్వాలిటీయేమాస్తే సంఘాలసంఖ్య పెరగటంలేదనే సమస్య వస్తుంది. "లేనిచోట్ల సంఘాలు పెట్టటంలేదు. ఉన్నచోట్లనే సంఘాలు కట్టుబాట్లు చేస్తున్నారు" అని అంటారు ఉన్న సంఘాలకు కొన్ని కట్టుబాట్లు చేయాలి, లోపాలను సవరించాలి. అవి ఆర్థికంగా బలంగా ఉండేటట్లు చేయాలి. కొత్త సంఘాలనుస్థాపించటానికికూడ పూనుకోవాలి. ఈ సంఘాలను మనం బలవంతంగా స్థాపించటానికి వీలులేదు. అక్కడ సభ్యులు కొంతమంది చేరి వారుకోరితేగాని సంఘాన్ని ఏర్పాటుచేయటానికి వీలుండదు. కొందరుసభ్యులువచ్చి సంఘంకావాలనిఅంటే, మరికొందరు సభ్యులువచ్చి ఆసంఘం కాదు, యీ సంఘం కావాలని అంటూ ఉంటారు. లేక, ఆ సంఘంలో మేముకూడ చేరతామని మరికొందరు సభ్యులు చెప్పవచ్చును ఇటువంటి విషయాలన్నీ సహకారశాఖ యోచన చేయవలసి ఉంటుంది. ఉన్నవాళ్ళందరినీ-లేదా ఎక్కువమందిని—సంఘంలో చేర్చుకోటానికి ప్రయత్నం చేయాలి. ఒక ఊరిలోనే రెండు సంఘాలు పెట్టటానికి అవకాశం లేదుకదా. కాబట్టి ఇవన్నీ ఆలోచించవలసి వచ్చినప్పుడు, ఈశాఖలో కొంత జాప్యం అనివార్యంగా జరుగుతుందేగాని, బుద్ధిపూర్వకంగా జరగదు అని మనవిచేస్తున్నాను. గౌ. సభ్యులు సవ్యమైన విమర్శలు చేస్తే నేను బాధ

పడేవాడిని కాను లోపాలు జరగవచ్చు. గౌరవసభ్యులు "ఈలోపాలు జరుగు తున్నవి ; యీ పొరపాటు జరిగింది ; దానిని సవరించాలి" అని చెప్పినపుడు, వాటిని గురించి తప్పకుండా ఆలోచించటం, పరిశీలనచేయించి, ఆలోపాలను సరిదిద్దటం ప్రభుత్వముయొక్క ధర్మము. గౌ. సభ్యులు తెలిపిన విషయాలు విచారించినప్పుడు కొన్ని రుజువు అవుతాయి. కొన్ని కావు. ఎంత సత్యమైన న్యాయమైన విషయం అయినప్పటికీ, రుజువు కాకపోతే, ఆధారాలు లేకపోతే ఏమి చేయటానికి వీల్లేకుండా పోతుంది ఇన్ని చిక్కులు, సాధకబాధకాలు, యీ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఉన్నవిఅని మనవిచేస్తున్నాను. శ్రీ సత్యనారాయణగారు మాట్లాడుతూ, ఒక సంఘం డైరక్టర్సు సమావేశమై ఫలానావారికి లోన్స్ ఇవ్వాలి అని అంటే - సెంట్రల్ బ్యాంకులో కొంతమందికే లోన్సు దొరుకుతున్నవి, కొంతమందికి దొరకటం లేదు అని చెప్పారు. నిజమే కావచ్చును. కాని, ప్రభుత్వం కేవలం సెంట్రల్ బ్యాంకును బలవంతపరచి, వత్తిడిచేసి ఫలానావారికి ఇవ్వాలని చెప్పటానికి వీల్లేని పరిస్థితి ఉన్నది ఒకవేళ ప్రభుత్వమే ఆవిధంగా చెబితే "అదిగో ప్రభుత్వం సెంట్రల్ బ్యాంక్ వ్యవహారాల్లో జోక్యం కలిగించుకొంటున్నది ; మీ రిజిష్ట్రార్ జోక్యం కలిగించుకొంటున్నారు" అని అంటారు. ఆ సంఘానికి అప్పు ఇస్తే తిరిగి రాదని ఆ బ్యాంకువారు అనుకోవచ్చును. ఇది కేవలం డబ్బుతోకూడిన విషయము. అది నోటిమాటలతో చెప్పటానికి వీలులేదు. "దానికి లోన్ ఇస్తే తిరిగిరాదు ; నీవు బాధ్యత ఉంటావా ? ఇస్తాను" అని బ్యాంకు ప్రభుత్వాన్ని అడిగితే, ప్రభుత్వం ఆ బాధ్యత వహించటానికి వీలులేదు సెంట్రల్ బ్యాంకుకూడ ఎలక్టెడ్ బాడీయే. ప్రయిమరీ బ్యాంక్సుకూడ ఎలక్టెడు బాడీస్‌యే. వారిలోవారికి సామరస్యం ఉంటే — నాకన్నా సంతోషించేవారు ఉండరు. కాని అక్కడ కొన్ని పర్సనల్ ఫేక్టర్స్ వల్ల, అనేకమైన విషయాలుకూడ జరుగుతున్నవి.

ఒక rural society అప్పు అడిగినప్పుడు, తీర్చేతాహతు ఉన్నది. అన్ని లాభాలు ఉన్నాయని తెలిసినప్పటికీ కూడ Central Banks యివ్వకపోతే నేను Central Banks ను గట్టిగా మందలించాను. "మీరు అప్పులు యివ్వకపోతే గట్టిగా చర్యతీసుకోవలసివస్తుందని చెప్పాను. Village societies లో affiliated societes, non-affiliated societies అని రెండు రకాలు ఉన్నాయి. Affiliated societies కు Central Banks అప్పులు యిస్తూవుంటారు. non-affiliated societies కు అసలు అప్పులే యివ్వరు. గత పర్యాయం బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు చాలమంది సభ్యులు ఈ సంఘాలనన్నిటిని సాధ్యమైనంతవరకు affiliated చేస్తేనే బాగా ఉంటుందనే దృక్ప

భావాన్ని ప్రకటించారు. ఆ భావంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను తీసుకు రాబోయే శాసనంలో ఆ clause ను incorporate చేస్తాము ఒక సొసైటీలో సక్రమంగా సభ్యులు share ధనం యిచ్చారు, ఈ సొసైటీను register చేయడానికి అర్హత ఉన్నదని చెప్పినప్పుడు ఆ సొసైటీ register అయితే affiliated society గానే ఉండాలి ఆ సొసైటీ నాకు అక్కరలేదు అని అంటే తప్పు సొసైటీలన్నీ affiliated societies గానే ఉండాలిగాని non-affiliated societies గా ఉండకూడదు అనే clause ను incorporate చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. బిల్లులో వున్న లోపాలన్నీ elections లో గాని, యితరంగా గానిఉన్నవాటిని గత పర్యాయం మనవిచేశాము మళ్ళీ వాటినిగురించి చెప్పడం భావ్యంకాదు. సొసైటీలకు Central Banks కు సామరస్యం తేవాలంటే దౌర్జన్యంతోనో, అధికార చలాయింపుతోనో చేయడానికి సాధ్యమయ్యే విషయంకాదు. అందువల్లనే అప్పుడప్పుడు కొన్ని న్యాయమైన కేసులకుకూడ ధనసహాయం లభించకుండా ఉండడం తటస్థిస్తున్నమాట వాస్తవమే. మార్కెటింగ్ సొసైటీస్ గురించి చెప్పారు. కంట్రోల్స్ సమయంలో మార్కెటింగ్ సొసైటీస్ ఎక్కువ ప్రాధాన్యంలోకి వచ్చినాయి అప్పుడు ఇవి ఎక్కువగా controlled articles మీద ఆధారపడి, వాటిని పంచిపెట్టడం మొదలైన వ్యవహారాలు నడుపుతూ ఉండేవి. ఇప్పుడు కంట్రోల్సు పోయినాయి. అయితే అవి యిప్పుడు ఏ article మీద వ్యాపారం చేయకూడదనే నిషేధం ఎక్కడా లేదు. పసుపు వ్యాపారం చేస్తాము—ఉల్లిపాయల వ్యాపారం చేస్తామని అన్నా దేనిమీద నిషేధంలేదు అది వారివారి ఆర్థికస్థోమతలనుబట్టి ఉంటుంది సహకార విధానంలో యిప్పుడున్న ధనాన్ని చూసుకున్నప్పుడు ప్రజలయొక్క అవసరాలతో పోల్చిచూస్తే చాలతక్కువ percentage లో ఉన్నది. Central Banks లో గాని, rural banks లో గాని ప్రజలు విరివిగా deposit లు చేస్తే ఎక్కువ సౌకర్యాలు కలుగజేయడానికి అవకాశం ఉంటుంది. ఉన్న ధనంతో ఏమేమి చేసుకోవాలో ఆ మార్కెటింగ్ సొసైటీలు నిర్ణయం చేసుకుంటే ప్రభుత్వం ఎప్పుడూకూడ అడ్డంరాదు

శ్రీ ఎమ్. బాగారెడ్డి : తెలంగాణా మార్కెటింగ్ సొసైటీస్ కమిషన్ ఏజెంట్లుగా పనిచేయవచ్చుగాని వ్యాపారం చేసేందుకు వీలులేదు

శ్రీ కె. చంద్రమౌళి : కమిషన్ ఏజెంట్లు అని కాదు తెలంగాణాలో టాకాస్ అని ఉన్నాయి. టాకాస్‌లో చాలభాగం మార్కెటింగ్ సొసైటీస్‌గా మార్చారు. మార్చిన తరువాత వ్యాపారం చేసుకోడానికి అవకాశం ఉన్నది, నిషేధం ఎక్కడాలేదు నాకు తెలిసినంతవరకు శాసనంలోగాని, byelaws లో

గాని, rules లో గాని ఎక్కడా నిషేధంలేదు ఇవి కేవలం వ్యాపార సంస్థలు గానే తయారై పెద్ద పెద్ద వ్యాపారాలుచేస్తే ఎక్కువ నష్టాలు పడడానికికూడ అవకాశం ఉంటుంది. ఒక్కొక్కసారి లాభం నష్టం అనేవి risks తో కూడిన వ్యవహారాలు కనుక, యివి సహకారసంఘాలు కనుక కొంచెం ఎక్కువ cautious తో ఉండాలనే దృక్పథం తప్ప నిషేధం ఏమిలేదు. అంతేకాకుండా ఈ సందర్భంలో యింకో విషయంకూడ మనవిచేస్తాను Processing విధానం మార్కెటింగ్ సొసైటీస్ లో ఉన్నది అక్కడక్కడ చిన్న చిన్న factories పెట్టుకోవచ్చు, oil mills పెట్టుకోవచ్చు, rice mills పెట్టుకోవచ్చు sugar-cane factories పెట్టుకోవచ్చు 'ఇవన్నీ గౌరవసభ్యు లందరికీ తెలిసిన విషయాలే ఆ విధంగా అవి చేస్తున్నప్పుడు కూడ కొన్ని చిక్కులు ఉన్నాయి తెనాలితాలూకాలో ఏ ఊళ్ళో చూసినా rice mill ఉన్నది మళ్ళీ సహకార సంఘం యింకో rice mill పెట్టాలని అనుకుంటుంది అనుకోండి నిజంగా దానివల్ల ఎక్కువ లాభం ఉంటుందా ? పోటీపడడానికి ఎక్కువ అవకాశం ఉంటుందా ? ఎక్కువ నష్టపడడానికి కూడ అవకాశం ఉండడానికి వీలుఉన్నదా అనేవి ఆలోచించాలి. ఇదివరకు ఎక్కువగా ఉన్న వాటినే పెట్టేదానికన్నా యితర processing వ్యవహారాలు పెట్టుకొంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో అప్పుడప్పుడు కొన్ని processing plants పెడతామంటే Registrar మొదలైన వాళ్ళు permission యివ్వనటువంటివి కూడ ఉన్నాయి. ఇవన్నీ చూసుకొని నడపాలిగాని ఏమిలేకుండా సాగిద్దాము అనేటట్లయితే సాధ్యమయ్యే విషయం కాదు. బసవమానయ్యగారు తెలంగాణాలో grain banks గురించి చెప్పారు. Grain banks లో audit లేదు అన్నారు నిజమే. Grain banks కూడ control time లో వచ్చినాయి. అప్పుడు అవి కొంతవరకు లాభదాయకంగా ఉండవచ్చు. Police action తరువాత records తో సహా పోయి చాల గందరగోళమైన పరిస్థితులు ఏర్పడినాయి. సరైన రికార్డ్లే దొరకలేదు. Audit చేయలేదని అంటున్నారు. ఉన్న record లను బట్టి audit చేయడానికి చాల ప్రయత్నాలు జరిగినాయి. ఏదోఒకటి partial గా చేసి యిదేనని చూపించడానికి వీలులేదు. చాల జాప్యం జరుగుతున్న మాట యదార్థమే.

శ్రీ బసవమానయ్య : అధ్యక్షా, police action లో చాల record పోయిందని మంత్రిగారు అన్నారు. ఇది ఈ రోజే వినడం, ప్రభుత్వ record అంతా గ్రామ వ్యవహారాలకు సంబంధించినది. యితర విషయాలకు సంబంధించినది record అంతా ఉంటే యిది ఒక్కటే పోయింది అనడం విచిత్రం

శ్రీ కె. చంద్రమౌళి : నేను అన్ని రికార్డులు పోయినాయి అని చెప్ప లేదు. కొన్ని రికార్డులు పోయినాయి అన్నాను. ఈ department లోనే కాదు. ఇతర డిపార్టుమెంట్ లలో కూడ పోయినాయి అవన్నీ నేను చెప్పనక్కరలేదు. బసవమానయ్యగారికి నాకన్న ఎక్కువ తెలుసునేమో ననుకుంటాను. Auditing Department లో తగినంత staff లేదు Departmental గా audit చేయించడం చాల మంచిదే, చాల ప్రశంశనీయమైనది కూడ కాని ఆ రకంగా చేయాలన్నప్పుడు చాల జాప్యం జరుగుతుందనే ఉద్దేశ్యముతో ఆయా సొసైటీస్ Private chartered accountants ద్వారా audit చేయించుకుంటాము అంటే దానికి కూడ అవకాశం యిచ్చాము. ఆ రేట్లు వగైరా వారు వారు మాట్లాడుకొని సమంజసంగా ఉన్న రేట్లతో చేసుకుంటాము అంటే అభ్యంతరం లేదని కూడ చెప్పాము

ఏమైనప్పటికీ, యీ విషయంలో యింకా ఎక్కువ శ్రద్ధతీసుకుని యీ ఆడిటింగ్ చాలా త్వరలో పూర్తిచేయడానికి ప్రయత్నించమని నేను ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తున్నానని మాత్రం మనవిచేస్తున్నాను.

తరువాత మరొక విషయం ఉన్నది. శ్రీ బసవ మానయ్యగారు రిబేట్ ఆన్ హాండ్లూమ్ క్లాత్ గూర్చి చెప్పారు ఈ బిల్సు అన్నీ ప్రిపేర్ అయి, ఆడిట్ స్టాఫ్ చెక్ చేసి, శాంక్షన్ ఫర్ పేమెంటుకు వచ్చిన తరువాత మాత్రమే యివన్నీ చెల్లించడానికి అవకాశం ఉంటుంది గాని, అదేమీ లేకుండా చెల్లించ డానికి వీలులేదు. అందువలన, యీ ఆడిట్ ఆలస్యమువలన రిబేటు పేమెంటు విషయములలో కూడా కొంత ఆలస్యం అవుతున్న మాట నిజమే ఈ ఆడిట్, యిదంతా అయిన తరువాత యీ రిపోర్ట్సును ఆ యా సొసైటీలకు యివ్వాలని శ్రీ ప్రగడ కోటయ్యగారు, యింకా యితర మిత్రులు కూడా చెప్పారు. ఆ విషయంలో కూడా అభ్యంతరం ఏమీ వున్నట్లుగా కనపడటం లేదు

తరువాత, లేబర్ కాంట్రాక్టు సొసైటీల గురించి శ్రీ ప్రగడ కోటయ్య గారు ఒక పాయింట్ రైజ్ చేశారు. దీనికి సంబంధించి ఆంధ్రలో ఏమీ చూపించలేదు అని. ఈ సంవత్సరం 20 లేబర్ కాంట్రాక్టు సొసైటీలు, తెలంగాణాలో ఒక లక్ష రూపాయిలు, ఆంధ్రలో 50 వేల రూపాయిలు ప్రొవిజన్స్ మాత్రం చూపించబడినవి. దానికి యింకా అవసరమయితే ఏదయినా ఏర్పాట్లు చేయడానికి అభ్యంతరం ఏమీ లేదు.

తరువాత, హౌసింగ్ విషయంలో కూడ జాప్యం జరుగుతున్నదని, కేవలం బిల్డింగ్ కొరకే యిస్తున్నారని, స్థలాలకు కూడా సహకార సంఘాలు పెట్టమని శ్రీ కోటయ్యగారు రైజ్ చేసినట్లుగా నాకు జ్ఞాపకం. ఈ సహకార సంఘ

ముల స్థాపన విషయములో ఎక్కడ ఏ విధానమునకు లోబడి సంఘము ఏర్పాటు చేయవలయునన్నా, ప్రభుత్వముగాని యీ సహకారశాఖలుగాని అభ్యంతరము తెలుపుతుందని నేను అనుకోనడం లేదు

పోతే, ఒకటి రెండు విషయాలు ఖమ్మం జిల్లా సొసైటీ సూపర్ సెషన్ గురించి ముచ్చటించారు దానిని గురించి యిదివరకే చెప్పడం జరిగింది. గత బడ్జెటులో తరువాత శ్రీ సుందరయ్యగారికి కూడా నేను దాంట్లో జోక్యం కలుగజేసుకోనని, ఆ విషయం వారికి మనవిచేశాను. ఏ ఏ కారణాలవలన సూపర్ సీడ్ చేశారని సత్యనారాయణగారు అడిగారు. ఆ విషయాలు యిదివరకు ప్రశ్నల సమయంలోను...

శ్రీ పి. సత్యనారాయణ : నేను అలా అడగలేదు. నేను అడిగేదల్లా— ఏ లోపముతై తే ఖమ్మంసొసైటీ చేసిందో, ఏ లోపముతై తే బెజవాడ అపెక్సు వీవర్సుసొసైటీ చేస్తున్నదో, ఏ లోపములు గుంటూరు మార్కెటింగ్ సొసైటీ చేస్తున్నదో గమనించి ఒకేవైఖరిని అవలంబిస్తారా ? అని అడిగాను.

శ్రీ కె. చంద్రమౌళి : కంపేరిటివ్ స్టేట్ మెంటు చేయడంకాదు ముఖ్యమైనది. ఒక సొసైటీని చేశాముకాబట్టి, తక్కిన సొసైటీలలో లోపములు లేవనిగాని, లేక 'మీరు ఎందుకు వాటిని చేయలేదు ?' అనిగాని అడిగితే దానికి అనేకమైన కారణములు వుండవచ్చును. ఒక్కసారి అన్నీ చేయడానికి, సాధ్యం కూడా కాకపోవచ్చును. దానికి సంబంధించి యిదివరకే సమాచారం సభఎదుట పెట్టబడింది. అంతకంటే ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదనుకుంటున్నాను ఈ సందర్భములో ఒక విషయంమాత్రం నేను వారికి మనవిచేస్తాను నేనుచేసే స్టేటుమెంటు వారు నమ్మేటట్లయితే, నమ్మవలసినదిగాకూడా నేను కోరుతున్నాను. నేనుగా రిజిస్ట్రారును 'నువ్వు సూపర్ సీడ్ చెయ్యి' అనిగాని, 'చెయ్యవద్దు' అనిగాని చెప్పలేదు. దానినిగురించి ఎంక్వయిరీ చేయమనిమాత్రం చెప్పాను. అంతవరకే చెప్పాను, నావద్దకు వచ్చిన పెటిషన్నునుబట్టి తరువాత, ఇంకొక విషయముకూడా నేను యీ సందర్భములో మనవిచేస్తాను. నేను ఏమనుకున్నానంటే—తరువాత అప్పీలు నావద్దకు వస్తుందని నేను అనుకున్నాను. అదే పొరబాటు. నేను అనుకున్న మాటమాత్రం మనవిచేస్తున్నాను. అందువలన సుందరయ్యగారు నన్ను క్లైము కోరినప్పుడు నేను యింటర్ ఫియర్ కావడం మంచిదికాదేమో—ఎందుకంటే అదివరకే కొంతక్లైము యిచ్చారు—మళ్ళీ జోక్యం కలుగజేసుకోనడం మంచిది కాదేమోననే ఉద్దేశంతో నేనుమాత్రం రిజిస్ట్రారుకు చెప్పలేదు. ఆవిషయమే నేను వారికి మనవిచేశాను. 'నేను చెప్పలేదు' అందుకు వారు దురుద్దేశపడనక్కరలేదు. నేను మీకు రిప్లయ్

వ్రాయలేదు అని అంతవరకుమాత్రం వారికి నేను చెప్పాను అందువలన నేనుగా యిందులో జోక్యం కలుగజేసుకొని యీవిధంగా చేశానని అనుకొనవద్దు వారికి కావలయునన్న తిరిగి అందులోనున్న కారణములు నేను చూపించగలను. రిజర్వుబ్యాంకు ఇన్‌స్ట్రక్షన్స్ ఫాలో కాలేదు, రిజిస్ట్రారు యిచ్చిన బైలాస్ ఫాలో కాలేదు, తరువాత కొన్ని ఫండమెంటల్‌గా కామ్‌కు సంబంధించిన లోపాలుకూడా వున్నాయి. అందువలన జరిగిందనిమాత్రం మనవిజేస్తున్నాను

శ్రీ పి. సుందరయ్య. నాతో మంత్రిగారు చెప్పిన విషయమొకటి, అప్పీలు తమవద్దకు వస్తుందని రాకపోతే పొరబాటై తే వుండవచ్చును. కాని, ఆ ఫైలు చాలాకాలంనుండి పెండింగుగా వుంది దానిని డిస్‌పోజాఫ్ చేయడానికి, ఎంక్వయిరీ చేసి, సంజాయిషీ తమవద్దకువచ్చాక మమ్మల్నిపిలిచి, మాతో సంప్రదిస్తాం అన్నారు. అప్పీలు ఫార్మల్‌గా వారివద్దకు రాకపోయినా సహకార శాఖామంత్రిగా వారు వాగ్దానం చేశారు గనుక, వారు ఆఫైలు తెప్పించి డిస్కస్‌చేసి వుండవలసింది. లేదూ—డిస్కస్ చేయడానికి, కనీసం మాట్లాడడానికి అవకాశం లేకపోతే ఆ విధంగా పిలువకుండా యాక్షన్ తీసుకోవచ్చును. మంత్రులకు అన్ని అధికారాలు వున్నాయి అదేమీ లేకుండా యీ విధముగా చేయడం ఒకటి, యిది నావల్ల జరిగింది కాదని తరువాత చెప్పడం మరొక ముఖ్యమైన విషయం. ఎవరివల్ల జరిగిందో వారు చెప్పలేదనుకోండి — నేను చేయగలిగింది ఏమీలేదు గాబట్టి, నన్నుమాత్రం పొరబాటుగా అర్థంచేసుకోవద్దు' అంటే దానినుండి మేము రావలసిన కంక్లూజన్ ఏమంటే—వారు స్వయంగా చేయలేకపోతే వారి మంత్రివర్గంలో ఎవరైన గట్టిగా చెప్పి చేయించివుండాలి- అని. ఆవ్యవహారమంతా సరియైనదికాదని గత పర్యాయం చెప్పాము ; ఇప్పటికి కూడా నా అభిప్రాయం అదే.

శ్రీ కె. చంద్రమౌళి. నేను చెప్పాను. వారు నాతో చెప్పిన మాట నిజమే. ఆ రిపోర్టు అంతా నా వద్దకు వస్తే నేను వారితో డిస్కస్ చేస్తానని చెప్పినమాట నిజమే. దానిలో అబద్ధం లేదు. కాని నేననుకున్నదేమంటే......

శ్రీ పి. సత్యనారాయణ · బెజవాడ సొసైటీ గురించి వారికి అనేక రిపోర్టులు వచ్చాయి వాటిని తొక్కిపట్టారు. కాని, ఖమ్మం సొసైటీమీద రిపోర్టు వస్తే మాత్రం పైకి తీశారు.

శ్రీ కె. చంద్రమౌళి · రిపోర్టు నావద్దకు రాలేదండి, అది చెబుతుంటే, వారు వినకపోతే ఏమీ చేయాలి, ఆఫైలు నావద్దకు రాలేదు.

శ్రీ పి. సుందరయ్య : ఆ రిపోర్టు మంత్రిగారికి రాకపోయి వుండవచ్చును. రావలసిన అవసరం లేదనుకోండి. కాని, మంత్రిగారు 'ఆ రిపోర్టులన్నీ నాముందు పెట్టండి' అని అంటే ఏ ఆఫీసరయినా వద్దు అని ఆపు చేయకలడా ?

శ్రీ కె చంద్రమౌళి : నేను అడగలేదు అని చెబుతున్నాను

శ్రీ పి సుందరయ్య : ఎందుకు అడగలేదు ? మేము కోరింది ఒకటే. అన్యాయం జరిగిందని వారు ఫీల్ అవుతున్నారు, మీరు దీంట్లో జోక్యం కలుగజేసుకోండి అని చెప్పాము. వారివద్దకు ఫార్మల్‌గా ఫైల్ వస్తుందా, రాదా అనే విషయం మాకు అవసరం లేదు వారి ఫైలు విషయం మాకు అక్కర లేదు సంజాయిషీ వచ్చిన తరువాత ఆ రెండు ఫైల్సు తెప్పించుకుని చూసేపని ఎందుకు చేయలేదు ? అనేదే నా పాయింట్

శ్రీ కె. చంద్రమౌళి : నేను అదే చెబుతున్నాను. నేను అనుకున్న దేమంటే- రిజిస్ట్రారుకు చెప్పడం న్యాయం కాదనుకున్నాను, నేను జోక్యం కలుగజేసుకో లేదు. తరువాత, నా వద్దకు వచ్చినప్పుడు మాత్రం నేను సుందరయ్యగారితో ఆలోచిద్దామనుకొన్నాను. నేను పిలవకపోవడం పొరపాటు అనుకుంటే అనుకో వచ్చు. అందులో తప్పులేదు. అప్పీలుకు నావద్దకు వస్తుంది, అప్పుడు అంతా తెప్పించుకుని తుణ్ణంగా వారితో డిస్కస్ చేయవచ్చు ననుకున్నాను ఆ విష యంలోమాత్రం పొరపాటు పడ్డానని మాత్రం నేను వారితో మనవిజేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, అంతేకాదు. ముఖ్యమంత్రిగారికి కూడా రిప్రజెంట్ చేశాము. వారు ప్రస్తుతం ఇక్కడలేరు రిజిస్ట్రారుకూడా చెప్పిం దేమంటే—చిన్న చిన్న లోపాలుంటే వుండవచ్చును గాని దీనిని రద్దు చేయ వలసిన అవసరం ఏమాత్రం కూడా లేదని చెప్పారు. ఫైలు వచ్చిన తరువాత తాము చూడందే ఏ చర్య తీసుకోమనికూడా వారు చెప్పారు. అందువలన ఏ రిజిస్ట్రారు ఈ విధంగా చేశాడు ?

శ్రీ కె. చంద్రమౌళి : ఫైలు నావద్దకు రాలేదుగదా ? నేను పిలవలేదు. ఏది ఏమైనా జరిగిన విషయం యిది.

శ్రీ బి. ఎల్లారెడ్డి అధ్యక్షా, ఆ ఫైల్సు తెప్పించుకుని చూస్తామని, అప్పుడు పిలుస్తామని మంత్రిగారు వాగ్దానం చేశారు. అటువంటప్పుడు ఆ ఫైల్సు కొరకు ఎందుకని పిలువలేదు ? లేకపోతే వాటంతటవే నడిచివస్తా యనుకున్నారా ? ఎందుకు వారా ఫైల్సుకొరకు అడగలేదు ?

శ్రీ కె. చంద్రమౌళి : నేను చెప్పింది వారు అర్థం చేసుకోలేదు. నా దగ్గ రకు అప్పీలుకు వచ్చినప్పుడు ఆ ఫైల్సు అన్నీ నా వద్ద వుంటాయి. అప్పుడు

వారితో డిస్కస్ చేద్దా మనుకున్నాను. అది పొరపాటు అయితే కావచ్చునని నేను ఒప్పుకుంటున్నాను. అంతేగాని, రిజిస్ట్రారువద్ద వుండగానే రికార్డ్సు తెప్పిద్దామనే ఉద్దేశం నాకు కలుగలేదు

శ్రీ పి. సుందరయ్య : శాసనసభ్యులు మంత్రులకు నివేదిస్తారు: వారు వారు నేను files చూచిన తరువాత చేస్తానంటారు. Routine procedure ఏమి అయినా..మంత్రిగారి దగ్గరకు రాకుండా రిజిస్ట్రారు దగ్గరనో, డెప్యూటీ రిజిస్ట్రారు దగ్గరనో final orders అయితే కావచ్చు. అదికూడ సరైనపద్ధతి కాదనుకోండి. మేము శాసనసభ్యులముగా "యీ డిపార్టుమెంటులో యిది జరుగబోతోంది, యిది అన్యాయం" అని మంత్రిగారి దగ్గరకు వెళ్ళి చెప్పినప్పుడు 'నేను చూస్తాను' అని వారు చెప్పి చూడక పోవడమనేది మినిస్టీరియల్ రెస్పాన్సిబిలిటీని పూర్తిగా చేతగాకుండా చేయడంతప్ప మరొకటి కానేకాదు. లేకపోతే దురుద్దేశంతో చేసి వుండాలి తప్ప యింకొకటి వుండదు

టెంపొరరీ చైర్మన్ : మంత్రిగారూ, మీరు file తెప్పించుకొని చూస్తానని సుందరయ్యగారితో చెప్పారా ?

శ్రీ కె. చంద్రమౌళి. File నాదగ్గరకు వచ్చినప్పుడు నేను వారితో discuss చేస్తానని చెప్పాను. అంతవరకే నేను చెప్పాను. File నేను తెప్పించుకొంటానని చెప్పలేదు. File నేను తెప్పించుకొంటానని చెప్పలేదు. File నా దగ్గరకు వచ్చినప్పుడు నేను వారితో discuss చేస్తానని చెప్పాను. అదే నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు నేను చెప్పినది.

శ్రీ పి. సుందరయ్య · అక్కడ షేపురికార్డర్లు లేవు. వారు మంత్రులుగాను, మేము శాసనసభ్యులముగాను సంప్రదించుకొన్నవి. రికార్డ్సు చూపించడం కష్టం. కాని ఆ విషయం గురించి నేను స్పీకరుగారి గదిలో కూర్చొని చెప్పాను నేనడిగినప్పుడు వారు "సుందరయ్యగారూ ; నేను రిజిస్ట్రారుకు ఏదో ప్రత్యేకంగా పంపించానని అనుకోవద్దు, ఇదివరకు నేను రాకముందే, నేను మంత్రిపదవి స్వీకరించకముందే యీ ఫైలు చాలకాలంనుంచి pending లో ఉన్నది. ఈ pending file మీద orders పాస్ చేయాలి. చేయడానికి ముందు రిజిస్ట్రారును దీనిమీద ఎంక్వయిర్ చేసి note put-up చేయమని చెప్పాను. Bank కు supersession notices యిచ్చిన తరువాత రెండూకూడ— enquiry report సంజాయిషీకూడ వస్తాయి. అవి వచ్చిన తరువాత మీకు చూపించి, మీకు యింకొక అవకాశం యిస్తాను, మీతో చర్చించిన తరువాతనే నేను ఏదైనా action తీసుకొంటాను." అని స్పష్టంగా చెప్పారు: అవి

న్యాయంగా మంత్రి చెప్పవలసినమాట. నేను సంతృప్తిపడ్డాను. అవతల వారు ఏమి ఆర్డర్లు pass చేసినా అది వేరు. వారది చేయలేదు.

శ్రీ కె. చంద్రమౌళి : నేను వారికి చెప్పినమాట యిది దానికంటె నేను ఎక్కువగా చెప్పేదేమీలేదు. నేను చెప్పినది యిది

భద్రాచలం urban bank విషయం ఉన్నది. Politics ఉన్నాయి, పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారు అంటే దానికి చెబుతున్నాను. భద్రాచలం నేను అనేకసార్లు వెళ్ళాను అక్కడ ఒక్క డైరెక్టరు కూడ నాకు కనబడలేదు. నేను bank గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. నాకు తెలియనే తెలియదు. ఒక urban bank ఉన్నది, పని జరుగుతోంది అనేదృష్టి తప్ప అంత కంటె నాకు తెలియదు. దానిని గురించి ఏవో నోటీసులు వచ్చినవి. అందులో కూడ arrears చాల ఎక్కువగా వున్నవి Collections లేవు కొంతవరకు loans యివ్వడంలేదు. ఇది నా దగ్గరకు వచ్చిన తరువాత డబ్బు యివ్వడానికి ఎందుకు hesitate చేస్తున్నారని నేను వారిని అడిగినప్పుడు ఎక్కువ భాగం arrears ఉన్నాయనీ తరువాత, మొదటి set of directors లోని ముగ్గురు ప్రధానమైనవారు రెండవసారి కూడ డైరెక్టర్లుగా ఉన్నారా, వీరు వచ్చిన తరువాతకూడ collections ఏమీ చేయడంలేదు, అందువల్ల నోటీసులు యిచ్చామని చెప్పారు దానిమీద నేను వారితో discuss చేసినప్పుడు వారితోకూడ నేను యీ విషయమే చెప్పాను. దాంట్లో పాలిటిక్స్‌గాని, ఒక పార్టీనికాని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నదేమీలేదు. సామాన్యంగా యివన్నీ మంత్రుల దృష్టికికూడ రావు రిజిష్ట్రారుగారు, అక్కడవున్న డిపార్టుమెంటువారు చూస్తూ వుంటారు ఇనప్పటికీ యిప్పుడైనా కొంతవరకు collections చేస్తామంటే తొందరపడి action తీసుకోనివ్వను, యీ విధంగా వారితోకూడ చెబుతాను అని చెప్పాను. ఆ విధంగా వెంటనే వారికికూడ చెప్పాను. ఎక్కువగా loans పడివుండి, వసూళ్లు లేకపోతే ఏ purpose కోసం urban banks పెట్టామో, ఏ ప్రజలకు సేవచేయాలని పెట్టామో అదిపూర్తికాదు అందువల్ల నేను గౌరవ సభ్యులను కోరేదేమంటే—

శ్రీ పి. సత్యనారాయణ : ఎంతోకాలంనుంచి పడివుంటే ఏమీ చర్య లేదు కాని రెండు మాసాలనుంచి తొందరపడడానికి అవకాశం వచ్చింది

శ్రీ కె. చంద్రమౌళి : అంతకుముందు కూడ చాల ఉన్నాయి. ఆ సెట్ ఆఫ్ డైరెక్టరులు వచ్చారు. అదే కంటిన్యూ అవుతోంది. ఏమీ వసూలుచేయకుండా కూర్చుంటామంటే-అడుగుతున్నాను. కొంత పర్సంటేజ్ అయినా కలెక్ష

నులు జరుగుతూ వుంటే ఏదైనా చేయవచ్చు ఇప్పటికి కూడ నేను ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాను గౌరవ సభ్యులను కలెక్షనులు రావడానికి తోడ్పడవలెనని కోరు తున్నాను.

ఇంకొక చిన్న విషయమున్నది. ఇది కేవలం పర్సనల్ ఎఫెయిర్ కాబట్టి, జనరల్ డిస్కషనులో యింతాక శ్రీ జగన్నాథరాజుగారు కొంత వరకు తెచ్చారు కాబట్టి చెబుతున్నాను. నామినేషన్స్ ఎక్కువగా ప్రాసెసింగ్ సొసైటీలకు, మార్కెటింగ్ సొసైటీలకు తప్ప ఎక్కడా లేవు ఈ విధానం కొత్తగా ఆంధ్రదేశంలో ప్రవేశపెట్టిన విధానం కాదు. అన్ని రాష్ట్రాలలో కూడ నామినేషనుల విధానం కొంతవరకు వున్నది. దానికి ప్రధాన కారణం ప్రభుత్వం సెక్యూరిటీకి స్టాండ్ కావడం, ప్రభుత్వం డబ్బు యివ్వడం. ఇవన్నీ జరుగుతున్నప్పుడు ప్రభుత్వం ధన రక్షణకొరకు కొన్ని సొసైటీలను— మొదటిలో చేస్తున్న పాలసీ, జనరల్‌గా, హోల్ సేల్‌గా ఏమీ అక్కరలేదనే జనరల్ పాలసీ అట్లావుంచి జరుగుతున్న విధానం యిది. మొదటి తడవ రిజిస్ట్రారుగారే ఇండిపెండెంట్‌గా నామినేట్ చేస్తాడు.

శ్రీ పి. సత్యనారాయణ : ప్రభుత్వం తరపున ఒకరిద్దరధికారులు నామినేట్ కాబడవచ్చును. వారే ప్రభుత్వంయొక్క, పబ్లిక్ ఫండ్స్‌ను కాపాడగలుగుతారు. అటువంటప్పుడు నాన్‌అఫీషియల్స్‌ను నామినేట్ చేయడమెందుకు ?

శ్రీ కె. చెంద్రమౌళి. అధికారులను నామినేట్ చేయాలని కాదు. పాలసీ గురించి చెబుతున్నాను. మార్కెటింగు సొసైటీలకు, ప్రాసెసింగ్ సొసైటీలకు ముఖ్యంగా ప్రభుత్వం ఎక్కువగా ఋణం ఇస్తున్నది కాబట్టి నామినేట్ చేసే విధానం ఉన్నది. ఇది మన స్టేటులోనే కాదు. చాలా స్టేట్సులో వున్నది ఆ విధానం తప్పని కాని, పాలసీ గురించి కాని చెప్పడం కాదు. తప్పా, ఒప్పా అంటే అభిప్రాయభేదా లొస్తాయి. అక్కరలేదనుకుంటే ప్రజాభిప్రాయం ప్రకారం ఆ విధంగా చేయడానికి కూడ అభ్యంతరం ఏమీ వుండదు కాని ఉన్న పద్ధతి యిది పర్సనల్ ఎఫెయిర్ వచ్చింది కాబట్టి చెబుతున్నాను.

ఏలూరు సొసైటీకి సంబంధించి రిజిస్ట్రారుగారు నామినేట్ చేశారు. అంతే. హైకోర్టులోని తీర్పుకు ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. అయితే రిజిస్ట్రారు పొరపాటు చేశాడు అని యింకా అథారిటేటివ్‌గా ఒరిజినల్ కాపీ రాలేదు. మాకు ఎడ్వకేటు జనరల్ యిచ్చిన ఒపీనియన్‌మీద నేను కొంచెం చెబుతున్నాను.

శ్రీ పి. సత్యనారాణ : పార్టీ గురించి జడ్జిమెంటులో ఏమి చెప్పారు ?

శ్రీ కె. చంద్రమౌళి : జడ్జిమెంటు కాపీ నా దగ్గరలేదు రెండు మూడు సార్లు అప్లయిచేశాము, యింకా రాలేదు. పర్సనల్ మాటర్ కాబట్టి నేను దీనిలోంచి చదువుతాను దానిలోంచి కొంతమంది కాపిటల్ చేస్తున్నారు కాబట్టి నేను యీ విషయం తెస్తున్నాను

"There is no basis for the charge that the Government dictated to the Registrar and the Registrar appointed the nominees of the Government. The State Government is not directly concerned with the nomination."

శ్రీ పి. సుందరయ్య : అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. మంత్రిగారు దేనినుంచి చదువుతున్నారు ? ఆథరైజ్డు జడ్జిమెంటు రాలేదని ఒకప్రక్క అంటున్నారు ఆథరైజ్డు జడ్జిమెంటు రాలేదు, రిజిస్ట్రారుమీద ఏమి స్ట్రిక్చర్సు పాస్ చేసిందో తెలియదు అంటున్నారు పత్రికలలో వచ్చినది అంటే అది వేరు సంగతి అది వారు చూచారు. మేము చూచాము. ఆథరైజ్డు జడ్జిమెంటు మా దగ్గర ఉన్నది. నేను తీసుకొన్నాను. మరి ప్రభుత్వమునకు ఎందుకు రాలేదో నాకు తెలియదు.

శ్రీ కె. చంద్రమౌళి : అయితే దాంట్లోంచి చదవవచ్చు.

శ్రీ పి. సుందరయ్య : నేను తేలేదు. నాదగ్గరలేదు.

శ్రీ కె. చంద్రమౌళి . నాకు రాలేదు, వస్తే నేనే చదివేవాడను.

శ్రీ పి. సుందరయ్య : అది ఆథరైజ్డు జడ్జిమెంటు కానప్పుడు ఒక్క పోర్షన్ మాత్రం చదవడంవల్ల ఉపయోగం లేదు. రెండవ పోర్షన్ కూడ చదవవలెను.

శ్రీ కె. చంద్రమౌళి : బ్లూప్రింట్, మొదలైనవి వస్తాయి. దానిమీద వచ్చిన విషయం మాత్రం చదువుతున్నాను. నాకు అభ్యంతరం లేదు జడ్జిమెంటు వచ్చేంతవరకు ఆగుదాము, జడ్జిమెంటు చూచుకుందాము అంటే నాకు అభ్యంతరము లేదు. ప్రభుత్వానికి బాధ్యత ఉన్నదో లేదో జడ్జిమెంటే చెబుతుంది, ఇతరులు చెప్పనక్కరలేదు.

టెంపొరరీ చైర్మన్ : మంత్రిగారు చదివినది ఆథరైజ్డు జడ్జిమెంటులోని ఎక్స్ట్రాక్టా ?

శ్రీ కె. చంద్రమౌళి . అడ్వకేటు జనరలుగారి ఆథరైజ్డు ఎక్స్ట్రాక్ట్ అని మొదటిలోనే మనవి చేశాను.

శ్రీ పి. సుందరయ్య : అడ్వకేటు జనరలుకు వచ్చిన అథరైజ్డు జడ్జిమెంటు టేబిలుమీద పెట్టమని డిమాండు చేస్తున్నాను రూల్సు ఆఫ్ ప్రొసిజర్ ప్రకారం......

శ్రీ కె. చంద్రమౌళి : జడ్జిమెంటు కాపీ వస్తుందికదా.

*Sri P. Sundarayya:* మంత్రిగారు document లో ఒక portion చదివారు. Every member has a right to ask that copy be put on the table according to the rules of procedure.

అడ్వకేటు జనరల్‌గారికి వచ్చిన వర్షన్‌కు ఎక్స్ట్రాక్టు అని చదవకుండా ఫుల్ రిపోర్టు పెట్టినట్లయితే బాగుంటుంది. ఆ తరువాత నేను రెండవభాగం చదవి వినిపిస్తాను.

శ్రీ కె. చంద్రమౌళి : గౌరవ సభ్యులు hasty గా స్టేటుమెంటు చేయ కుండా జడ్జిమెంటు వచ్చినతరువాత చూచుకుంటే బాగుంటుందనే ఉద్దేశం బలపర్చుటకు చెప్పాను కాని నన్ను సమర్థించుకోడానికి కాదు. జడ్జిమెంటు కాపీని చూచి దానిమీద కామెంట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. సుందరయ్య . I want your protection, Sir, మంత్రిగారు ఒక ప్రక్కన హైకోర్టు అథరైజ్డు జడ్జిమెంటు రాలేదని చెబుతున్నారు. రెండవ ప్రక్కన అడ్వకేటు జనరలుకు వచ్చిన అథరైజ్డు వర్షన్ ఆధారంగా చేసుకొని కొన్ని ఎక్స్ట్రాక్ట్సు చదువుతానని అంటున్నారు. న్యాయంగా అడ్వకేటు జనరలుకు హైకోర్టునుండి సరాసరి సీలుతో వచ్చిందో లేదో we are not just concernd అడ్వకేటు జనరలుకు వచ్చిన అథరైజ్డు వర్షన్‌నుంచి చదువుతానని చెప్పారు. ఆ జడ్జిమెంటు కాపీ టేబుల్ మీద పెట్టమంటున్నాను వారు పెట్టి తీరాలి పెట్టకుండా, ఇతర సభ్యులు బాధ్యతారహితంగా, జడ్జిమెంటు చూడ కుండా రిమార్క్సు చేస్తున్నారనే ఆపాదన చేయడం చాల అన్యాయం అని గట్టిగా చెప్పవలసి యున్నది బాధ్యతారహితంగా వారు చేస్తున్నారు గాని మేము ఏమీ చేయడంలేదు.

శ్రీ కె. చంద్రమౌళి నేను అనలేదు. గౌరవసభ్యులను కాని, వారిని కాని అనలేదు

శ్రీ పి. సుందరయ్య నన్ను అనడంకాదు. శాసనసభ్యులను ఎవరిని అనడ మైనా తప్పే.

శ్రీ కె. చంద్రమౌళి : పర్సనల్‌గా ఒక వ్యవహారము వచ్చినప్పుడు జడ్జిమెంటుకాపీ లేకుండా చెప్పడం న్యాయంకాదు. అది నా దగ్గరకు రాలేదు.

శ్రీ పి. సుందరయ్య నేను మీ రూలింగు కోరేది అక్కడే.

డిప్యూటీ చైర్మన్ : గౌరవసభ్యులు శ్రీ సుందరయ్యగారు చెప్పింది ఏమిటంటే - authorised copy మా దగ్గర ఉందని చెప్పారు. మీ దగ్గరకు authorised copy రాలేదని కేవలం extract నుంచి చెబుతున్నామని చెబుతున్నారు. Authorised copy లేనిదే ఎవరయినా extract తో విషయాలను చెప్పడం సమంజసమా, కాదా అనేదే సమస్య. సుందరయ్యగారు కోరింది ఏమిటంటే — Authorised extract అడ్వకేటు జనరల్ ఇచ్చారని అంటున్నారు, దానిని బల్లమీద పెట్టాలని కోరారు ఒక డాక్యుమెంటును మీరు ఇక్కడ use చేసి చెప్పారు కాబట్టి దానిని అడిగే అధికారం సభ్యులకు ఉంటుంది దానిని బల్లమీద పెట్టిస్తారా ?

శ్రీ కె. చంద్రమౌళి నేను నా కేసు బలపరచడానికి చెప్పలేదండి. నాకు authorised copy వచ్చేవరకు యిటువంటి comments చేయకుండా ఉంటే బాగుంటుంది అని చెప్పానుకాని, అంతమాత్రంచేత అవును, కాదు అని...

డిప్యూటీ చైర్మన్ మీకు వచ్చిందా, లేదా అనేదానితో సభ్యులకు నిమిత్తంలేదు. వారివద్ద ఉన్నదానిని వారు ఉపయోగించుకోవచ్చును. దానిని contradict చేయడం, లేకపోతే support చేయడం అది మీది

శ్రీ పి. సుందరయ్య మా పాయింటు అదికాదు వారు చెబుతూ అడ్వకేటు జనరల్‌నుంచి authorised extract వచ్చింది అన్నారు నాకు తెలిసినంతవరకు హైకోర్టు ప్రాక్టీసులో జడ్జిమెంటుకు ఒక చిన్న extract ఇవ్వడానికి — even the High Court is not competent, I think. అట్లా ఏ హైకోర్టు చేస్తుందని అనుకోను. అడ్వకేటు జనరల్‌కు ముందుగా కాపీ పంపి ఉండవచ్చును. సర్టిఫైడ్ కాపీకోసం ముందే ఇచ్చివుండవచ్చును. డిపార్టుమెంటు వారికి రావడానికి నెలరోజులు పట్టవచ్చును మరొక అడ్వకేటు పెడితే రెండు రోజులు ఆలస్యంగా రావచ్చును అడ్వకేటు జనరల్‌నుంచి authorised extract అంటే ఆయనకు authorised copyవస్తే అందులోనుంచి extract చేసి ఇస్తారు. కాబట్టి extract ను authorise చేసిఇచ్చి మిగిలింది అవతల చేస్తామనే ప్రొసీజరు ఇంతవరకు లేదు. ఎప్పుడైతే మంత్రిగారికి extract వస్తె ఇస్తారని అన్నారో — that means దానిఅర్ధం ఏమిటంటే అడ్వకేటు జనరల్‌వద్దకు authorised version వచ్చిందని, వచ్చినపుడు మంత్రిగారు extract పంపించాలి అనకుండా whole judgment ను తీసుకువచ్చి ఉండవలసింది తీసుకురాకపోయినా వచ్చిన extract వరకు ఇదే అని చెప్పి టేబిల్‌పై పెట్టినతరువాత మిగిలింది చూస్తాము.

శ్రీ కె. చంద్రమౌళి : నాకు అభ్యంతరం లేదు. జడ్జిమెంటు కాపీనితెచ్చి ఇక్కడ పెడతాను తరువాత దానినిగురించి discuss చేయవచ్చును. నాకు అభ్యంతరం లేదు

శ్రీ ఎన్. పి. చంగల్రాయనాయుడు : On a Point of information Sir, సభ్యులు పత్రికలలో చూచినదానిమీద comment చేసేహక్కు ఉంటే మంత్రిగారికి ఏదైనా information వస్తే దానిపై comment చేసేహక్కు లేదా, comment చేసి దానిని ఖండించేహక్కు లేదా ?

డెంపొరరీ చైర్మన్ : మంత్రిగారికి హక్కు లేదనడంలేదు. మంత్రిగారు ఒక రిఫరెన్సు ఇచ్చారు అడ్వకేటు జనరల్ రిఫరెన్సు ఇచ్చారు. అది authorised copy అయివుంటుంది. దానిని బల్లమీద పెడతారా అనేది విషయం

శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు : కంప్లీటు జడ్జిమెంటు లేదు.

శ్రీ కె. చంద్రమౌళి : సభ్యులఎదుట పూర్తి జడ్జిమెంటు కాపీ పెడతాను. అపుడు చెబితే బాగుంటుంది.

*Sri P Sundarayya*. I am again asking your protection. He is making a reflection on the member, of this House.

ఇక్కడ authorised judgment copy లేదు. అటువంటిది లేకుండా శాసనసభ్యులు బాధ్యతారహితంగా రిమార్కులు చేయడం మంచిదికాదు అని వారు ఒక పర్యాయం ఇదివరకు అన్నారు. దానిపై I got up and asked your protection. ఇక్కడ చెప్పిన సభ్యులు బాధ్యతతో జడ్జిమెంటు చూచి చెప్పారుతప్ప మరొకటి కాదు. ఆ రకంగా మంత్రిగారు presume చేసి శాసన సభ్యులపై aspersions చేస్తున్నారు. అందుచే మంత్రిగారే బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారనేది నా పాయింటు. వారి మాటలు పొరపాటు అనైనా అంగీకరించాలి. లేకపోతే మీరు రూలింగ్ ఇవ్వాలి.

శ్రీ కె. చంద్రమౌళి : ఇందులో పొరపాటు ఏమీ లేదు. సుందరయ్య గారు జడ్జిమెంటులో గవర్నమెంటుకు సంబంధంఉందని చూపిస్తే బాగుంటుంది. నేను ఒప్పుకుంటాను.

శ్రీ పి. సుందరయ్య : నేను raise చేసిన పాయింటు ఒకటి. గవర్నమెంటులో...

శ్రీ కె. చంద్రమౌళి : లేనిదానికి ఎందుకు చేయాలి ?

శ్రీ పి. సుందరయ్య : Merits లోనికి పోవాలనుకుంటే I am prepared to go into that. ఈ రోజు అది కాదు సమస్య. ఇక్కడ ఒక రిమార్కు—I am protesting against that remark— జడ్జిమెంటును చూడకుండా ఒక extract ను చూసుకుని మీరు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. శాసన సభ్యులు కాదు. అది నా పాయింటు

శ్రీ కె. చంద్రమౌళి · నా కేసు బలపరచడానికి నేను చెప్పలేదు.

శ్రీ పి. సుందరయ్య · ఇంకెందుకు చెప్పారు ?

శ్రీ కె. చంద్రమౌళి : జడ్జిమెంటు కాపీ వచ్చేవరకు ఆగిఉంటే బాగుంటుం దనే ఉద్దేశంతో నేను పదేపదే చెప్పాను. జడ్జిమెంటు కాపీ వచ్చిన తరువాత కామెంట్ చేయండి లేకుండా చేసారని మాత్రం—

టెంపరరీ ఛైర్మన్ : సుందరయ్యగారు ఒక allegation చేస్తున్నారు. అది ఏమిటంటే—జడ్జిమెంటు కాపీ చూడకుండా బాధ్యతారహితంగా సభ్యులు మాట్లాడుతున్నారని మంత్రిగారు అన్నారని వారు అంటున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య · Point of order, Sir, బాధ్యతారహితంగా అని మంత్రిగారు అనలేదు. వారు చెబుతున్నారు. ఆ మాట వారు ఆరోపిస్తున్నారు కాని మంత్రిగారు చెప్పిన మాటలలో బాధ్యతారహితం అనే మాట వాడలేదు. రికార్డు ఉందికదా, చూడవచ్చుకదా !

శ్రీ కె. చంద్రమౌళి : అది వచ్చేవరకు ఆగాలి అని అన్నాను. గవర్నమెంటు interference ఉందని అంటున్నారు ఆ జడ్జిమెంటుకాపీ వచ్చేవరకు ఆగితే బాగుంటుంది అని అన్నాను.

*Temporary Chairman :* I will get that and verify.

శ్రీ కె. చంద్రమౌళి : అందువల్ల దయచేసి గౌరవసభ్యులను కోరేది ఏమిటంటే — జడ్జిమెంటు కాపీ వచ్చిన తరువాత అందులో ఉన్న యదార్థాన్ని మనం తెలుసుకుని ఏ comment చేసినా నాకు అభ్యంతరం లేదు. జడ్జిమెంటు ప్రకారం ఎవరమైనా బైన్డింగే. ఆ ప్రకారం అమలు చేయవలసిందే. జగన్నాథరాజుగారు అదిచేయాలి, ఇది చేయాలని కోరుతున్నారు. అందువల్ల ఆపేరుకూడా చెప్పాను. జడ్జిమెంటు కాపీ రానిది, అది చూడనిది...ఏ instructions జడ్జిమెంటులో ఇచ్చారో చూడకుండా నామినేషన్లు చేయాలా, ఏమి చేయాలి, ఎవరితప్పు అనేది ఇపుడు చెప్పడానికి వీలులేదని మాత్రం మనవి చేశాను. అందువల్ల జడ్జిమెంటు వచ్చినపుడు దానిని అక్షరాలా అమలుచేయ

డానికి ప్రభుత్వానికి, అందరికి కనీసధర్మం. ordinary duty. అది చేయకుండా ఎవరూ ఉండరు. Contempt of court తెచ్చుకోవాలని ఎవరికి అభిలాష ఉండదు.

శ్రీ పి. సుందరయ్య : అడ్వకేట్ జనరలు పంపిన extract లో 'ఆ రిజిస్ట్రారుగారు ప్రభుత్వవత్తిడివల్ల చేశారని చెప్పడానికి అధారాలు లేవు కాని - రుజువు చేయలేకపోయాము కాని-

శ్రీ కె. చంద్రమౌళి అందులో ఏమి ఉన్నాయో చూడాలి కదాండి!

శ్రీ పి. సుందరయ్య . రిజిస్ట్రారు ప్రవర్తన independent mind ను ఉపయోగించకుండా ఎవరో ఒత్తిడివల్ల చేసినట్లు suspicious order గా ఉన్నాయి... Suspicious అనేమాట ఉందా, లేదా ?

శ్రీ కె. చంద్రమౌళి ; ఎవరో వత్తిడివల్ల అంటే ప్రభుత్వ వత్తిడి అని ఎట్లా చెబుతారు ?

శ్రీ పి. సుందరయ్య : ఆ ఉద్యోగస్థునిమీద ఏమిచర్య తీసుకున్నారు ? హైకోర్టు ఒక రిజిస్ట్రారుమీద ప్రభుత్వ వత్తిడివల్ల చేసాడని రుజువు కాకపోయినా ఆయన behaviour independent mind ను ఉపయోగించి చేయలేదని Suspicious గా behave చేసాడని రిమార్కు ఉంటే ఆయనను సస్పెండు చేసారా—to prove Your own bonafides.

శ్రీ కె. చంద్రమౌళి : జడ్జిమెంటు కాపీ రాలేదు అన్నపుడు—సుందరయ్య గారి వాదనను ఒకవేళ ఒప్పుకున్నా ఎవరో ఒత్తిడివల్ల అంటే ఎవరి వత్తిడివల్ల అని చెబుతారు ? రుజువుచేయవలసిన బాధ్యత లేకుండా మాట్లాడకూడదని నా అభిప్రాయం.

శ్రీ పి. సుందరయ్య : ప్రభుత్వవత్తిడి తప్ప ఏ చిన్న ఉద్యోగస్థుడు వత్తిడి చేస్తారనుకోడం......

*Temporary Chairman :* He is not yielding.

శ్రీ కె. చంద్రమౌళి : నేను మనవిచేసేది—వాగ్వాదం లేకుండా జడ్జిమెంటు కాపీవచ్చిన తరువాత మాట్లాడుకుంటే బాగుంటుంది. ఆ పాయింటు కోసమే చెప్పాను. వేరే ఉద్దేశంలేదు. సభ్యులు చాలామంది చాలావిషయాలు మనవి చేసారు. వాటినిగురించి కొన్నివిషయాలు వివరంగా చెప్పకపోయినా తగిన నోట్సు తీసుకుని లోపాలు ఉన్నపుడు, పొరపాట్లు వాటిని rectify చేయడానికి ప్రభుత్వం తరఫున ప్రయత్నంచేస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. మరొక విష

యము పరిపాలన జరుగుతున్నపుడు అడ్మినిస్ట్రేషన్‌లో పొరపాట్లు ఉండవచ్చును. లోపాలుండవచ్చును ఉన్నపుడు వాటిని సరియైన ఆధారాలతో రుజువుచేసి చూపించి అపుడు ఏదైనా ఒక motive attribute చేస్తే మంచిది. అంతవరకు—

***Sri P. Sundarayya :*** Again I want your protection, Sir. వారు ఎవరికి సమాధానం చెబుతున్నారు? శాసనసభలో జరిగిన చర్చలకు సమాధానం కాని బహిరంగ సభలకు సమాధానం చెప్పడంలేదు

శ్రీ కె. చంద్రమౌళి జడ్జిమెంటుగురించి నేను మాట్లాడడంలేదు.

శ్రీ పి. సుందరయ్య Again you are inputing motives to the House, వారు చెప్పేది ఏమిటంటే ప్రభుత్వం తప్పులు చేస్తున్నపుడు—

శ్రీ కె. చంద్రమౌళి : నేను చెప్పేది—

శ్రీ పి. సుందరయ్య మరల యీ ప్రభుత్వం పొరపాటులు చేస్తూఉంది. చేస్తూఉన్నప్పుడు వాటిని గురించి ఆ పొరపాటు ఎత్తిచూపించి రుజువుచేసేదాకా motive attribute చేయవద్దు అని వారు అంటున్నారు కాని I am asking your protection Controversy అంతా ఏమిటంటే- హైకోర్టు జడ్జిమెంటు వచ్చినదానివల్ల సభ్యులు కొన్ని conclusions కు వచ్చి చెబుతున్నారు. It is not we who have proved it. ఒప్పుకోకపోవచ్చు, త్రోసివేయవచ్చు, కాని ఏమీ proof లేనట్లు- హైకోర్టు జడ్జిమెంటు కూడా proof కాదనుకొంటే...

***Sri K. Chandramouli :*** I strongly protest Sir.

***Sri P Sundarayya :*** I am not yielding Sir, హైకోర్టు జడ్జిమెంటు కూడా proof కాదని దానిమీద conclusions కి రాకూడదని చెప్పేసి, అట్లా వస్తే motives attribute చేస్తామని చెప్పడం- శాసనసభ్యుల మీద గౌరవంలేకుండా motives attribute చేస్తున్నారు అంటే- I am strongly protesting against it Sir.

టెంపొరరీ చైర్మన్ : గౌరవ సభ్యులు సుందరయ్యగారు మొదలు ఒక విషయం చెప్పినప్పుడు మంత్రిగారు "నేను ఆ విషయం అనలేదు" అన్నారు కాబట్టి proceedings copy, full extract తీసుకుని తరువాత opinion యివ్వవచ్చు కాని అది వచ్చేంతవరకు ఏమీ అభిప్రాయం యివ్వడానికి వీలులేదు.

శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజు (వడమల్‌పేట) : మంత్రిగారు "జడ్జిమెంటు సంగతి నేను చెప్పడంలేదు. ఇతరమైన విషయాలను గురించి, 'విమర్శ గురించి చెబుతున్నాను" అని చెబుతున్నారు. జడ్జిమెంటు విషయం కాదని వారన్నప్పుడు యిదంతా ఎందుకు ?

శ్రీ కె. చంద్రమౌళి : ఆ విషయం close చేద్దాం అని కూడా నేను మనవిచేశాను. ఏవైనా ఆధారాలు ఉంటే నేను తప్పకుండా దాని గురించి

విచారణచేసి తగిన వ్యవహారంచేస్తాం అని కూడా మనవిచేస్తున్నాను. ఆధారాలు ఉన్నవి చేయండి, ఆధారాలులేకుండా చేయవద్దు అని ఉద్దేశ్యం. అంతకంటే ఏదో యీ సభని అగౌరవపరుద్దామనికాదు. I will be the last man in this Assembly to do it I never did it. I have got more respect towards this Assembly than any other member

*Sri Pillalamarri Venkateswarlu :* Question.

*Sri K. Chandramouli.* I am always respecting the Assembly. I never did anything wrong to any member. అందువల్ల దానిగురించి ఊరికే ఆవేశంతో మాటలాడుకుంటే లాభంలేదు. విమర్శలుంటే ఏదైనా చేస్తే వాటికి రుజువు, ఆధారాలు ఉన్నప్పుడుమాత్రం చర్యలు తీసుకోడానికి వీలుంటుంది లేకపోతే ఎట్లా చేస్తాం? ఆధారాలులేకుండా రుజువులేకుండా తప్పులు చేసినవాటికైనా ఆధారాలు ఉంటేగాని చేయడానికి వీలులేదని మొదటిలో నా స్పీచిలో మనవిచేశాను అందువల్ల అటువంటి విషయాలలో గౌరవసభ్యులు ఉదారం చూపవలసినదని మాత్రం మనవి చేస్తున్నాను వారు తీసుకువచ్చిన Cut motions ను withdraw చేసుకొని యీ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ యస్ కె. వి. కృష్ణావతారం తోకలపిల్లి joint farming society గురించి చెప్పాను, ఆ లోపాలను సరిచేయడానికి.

శ్రీ కె. చంద్రమౌళి : ఇదివరకు చెప్పారు దానినిగురించి విచారణ జరుగుతోంది. "మిమ్ములను" కలుసుకుని మాటలాడదాం. చేయడానికి అవకాశం ఉంటుందేమో చూద్దాం.

*Temporary Chairman :* The question is:

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

రాజకీయ పక్షపాతంతోను, ముఠా పక్షపాతంతోను సక్రమంగా ఎన్నుకొనబడిన కో-ఆపరేటివ్ సంస్థలను రద్దుచేయుచున్న ప్రభుత్వ నిరంకుశ విధానమును విమర్శించుటకు కొత్త సహకారసంస్థలను నిర్మించుటలోనూ, డైరెక్టర్లను నియమించుటలోను అనుసరించుచున్న పక్షపాతమునకుగాను

The motion was negatived.

Sri P. Sundarayya demanded a division.

The House then divided.

Ayes: 17 Noes: 102

The motion was negatived.

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

ప్రతిపక్షం చేతిలోనున్న ఖమ్మం సెంట్రల్ బ్యాంకును అన్యాయంగా రద్దుచేసి నందుకూ, భద్రాచలం రూరల్ బ్యాంకుకు కారణం లేకుండానే సంజాయిషీ నోటీసు యిచ్చినందుకు.

The motion was negatived.

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా సాగాయగుంట ఎఫ్ ఎల్. సి. సొసైటీ రిజిష్టరు చేయుటలో ఆలస్యము జరుగుచున్నందుకు

The motion was negatived

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

To criticise the Ministers for interfering in the administration of Co-operative Institutions.

The motion was negatived.

Sri Beesetti Apparao demanded a division.

The House then divided.

Ayes : 17 Noes : 104

The motion was negatived.

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా, సూళ్ళూరుపేట తాలూకా వాటంబేరు మజరా, దేవుని కండ్రిక సర్వే నెంబరు 11 లో 250 ఎకరములు అస్వాధీన భూమిని ఆ గ్రామం లోని ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీకి స్వాధీనపరచకుండ మదరాసు

రాష్ట్రములో నివసించుచున్న కొంతమంది ధనవంతులకు మదరాసు మిల్కు సప్లయి అను పేరుతో వున్నదానికి అనుకూలంగావున్న యీ ప్రభుత్వవిధానము చర్చించుటకు మదరాసువారికి అనుకూలంగా స్టే ఆర్డరు యిచ్చినందుకు

The motion was negatived.

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

తేబరు కంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు సెంట్రల్ వర్క్సు విరివిగా లోను యివ్వకుండా వుంటే గవర్నమెంటు పట్టించుకొనకపోవు చున్నందుకు

The motion was declared adopted.

Smt. T. Lakshmikanthamma demanded a division.

The House then divided.

Ayes: 17 Noes: 105

The motion was negatived.

*Temporary Chairman :* The question is:

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా వల్లూరు మజరా బండ్లపాలెము హరిజన కో-ఆపరేటివ్ సొసైటీకి చేపలు పట్టుకొనుటకు హక్కుయిచ్చి యుండగా మంత్రివర్యులు జోక్యము కలిగించుకొని స్టే ఆర్డరు యిచ్చినందుకు నిరసన తెల్పుటకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా నాగారొుగుంట గ్రామ ల్యాండు కాలనీ సొసైటీ రిజిస్ట్రేషన్‌లో జాప్యము జరుగుచున్నందులకుగాను

The motions were negatived.

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Re. 1

To express that the audit is not being done regularly in all Registered societies.

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Re. 1

To express that the private audit is a great loss for the societies because the charges are much.

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

To express that the subsidy is not being issued in time.

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

To express that audit reports are not being sent to the Societies.

The motions were negatived

*Temporary Chairman:* The question is:

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

సహకార చట్టంలో ఉన్న అనేక లోపాలను సరిదిద్దుతూ చట్టం తేనందుకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరు జిల్లా కోవూరు వాస్తవ్యులు శ్రీ సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ధాన్యము లేక ధాన్యపు హామీపై అప్పుతీసుకొని సుమారు 8 సంవత్సరము లైనా ఇంతవరకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొనక పక్షపాతవైఖరి నవలంబిస్తూన్నందుకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా కోట రూరల్ బ్యాంకు ధాన్యము లేకనే ధాన్యము హామీపై అప్పులు తీసుకున్నట్లు స్టేటుబ్యాంకువారి విచారణపై చర్యలు తీసుకొననందులకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

వెంకటగిరికి రూరల్ బ్యాంకువారు ధాన్యపు కొట్లకు హద్దులు వగైరా అబద్ధాలు వ్రాసి, కొట్లుగూడ లేకుండా ధాన్యపు హామీపై అప్పులు తీసుకున్నట్లు స్టేటుబ్యాంకు ఆడిటరుగారి విచారణము రుజువైనప్పటికి అందులకు

బాధ్యులైన సిబ్బందిపైగాని సదరుబ్యాంకు పాలకవర్గముపైగాని ఎట్టి చర్యలు ఇంతవరకు తీసుకోనందులకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

తెలంగాణా ఆంధ్రప్రాంతాలకు ఒకే సహకారచట్టము అవడముతో యీ ప్రభుత్వము విఫలమైనందులకు

The motions were negatived.

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

For purposes of exposing nepotism rampant in the administration of the Department

The motion was negatived.

*Temporary Chairman :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,84,78,800 under Demand No. XXIII — Co-operation."

The motion was adopted.

Sri P. Sundarayya demanded a division.

The House then divided.

Ayes : 107 Noes : 18

The motion was adopted.

*DEMAND No. XXXV—Local Administration Rs. 68,13,800*

*DEMAND No. XXXVI—Community Development Projects, National Extension Service and Local Development Works—Rs. 5,34,19,300*

**Sri P. Ranga Reddy (Deputizing for the Chief Minister) :* Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 68,13,800 under Demand No. XXXV—Local Administration. The Demand has the recommendation of the Governor."

*Temporary Chairman :* Motion moved.

**Sri P. Ranga Reddy :* Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 5,34,19,300 under Demand No. XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works. The Demand has the recommendation of the Governor."

*Temporary Chairman :* Motion moved.

శ్రీ కె. యల్. నరసింహారావు అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు House లో వుండగా వారితరపున ఇంకొక మంత్రిగారు move చేయవచ్చునా? ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఆరోగ్యముగా క్షేమముగా వుండగా ఇంకొకరు move చేయ వచ్చునా ?

టెంపొరరీ చైర్మన్ ఎవరయినా ప్రవేశపెట్టవచ్చు, దానికి అభ్యంతరం లేదు.

శ్రీ డి. సంజీవయ్య : నేను ఇక్కడ ఆరోగ్యముగా, క్షేమముగా వున్నాను. కాని Local Administration అనేదానిలో పంచాయితీలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్లు వున్నవి. ఎక్కువగా పంచాయితీలకు సంబంధించిన డబ్బే వుంది కాబట్టి వారు move చేస్తారు ఒకవేళ అవసరమయితే, నేను మధ్యలో intervene అయి, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి కొన్ని విషయాలు చెపుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) Planning, Local Administration అని రెండు రకాలుగా వుంది. మునిసిపాలిటీలు చాల ప్రధానము. దాని తరువాత పంచాయితీలు వస్తాయి. మునిసిపాలిటీలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పితే, పంచాయితీలకు సంబంధించి చిన్న మినిష్టగారు సమాధానము చెప్పవచ్చు.

టెంపొరరీ చైర్మన్ : ఇద్దరికి సంబంధించిన విషయాలు ప్లానింగుమినిష్టరు గారే చెపుతారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య · ఇద్దరికి సంబంధించినవి వారే ఎట్లా చెపుతారు అధ్యక్షా, "మునిసిపాలిటీలకు సంబందించి తాను చెపుతానని, పంచాయితీలకు సంబంధించి శ్రీ రంగారెడ్డిగారు చెపుతార"ని ముఖ్యమంత్రిగారు అన్నారు.

శ్రీ డి. సంజీవయ్య . అలా కాదండి. Demand ను move చేసే సందర్భములో ప్లానింగు మినిష్టరుగారు move చేస్తారు. Discussion జరుగుతుంది.

Discussion జరిగే సందర్భములో ఎప్పుడయినా నేను intervene అయి మునిసిపాలిటీలకు సంబంధించిన విషయాలుంటే చెపుతాను అని అన్నాను పంచాయితీలకు సంబంధించినదే పెద్దది గ్రామగ్రామాల్లో పంచాయితీలకు సంబంధించిన పంచాయితీలు ఎన్నో వుంటాయి కాబట్టి వారు చెపుతారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, గ్రామపంచాయితీలకు సంబంధించిన పంచాయితీలుకన్న మునిసిపాలిటీలకు సంబంధించిన పంచాయితీలు జాస్తి అయినవి.

*శ్రీ పి. రంగారెడ్డి · అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి తరపున నేను ఈ ప్రతిపాదన చేసినాను ముప్ఫయిఅయిదవ నంబరు అభ్యర్థన స్థానిక పరిపాలనక్రింద రు 68,13,800 లకు మించని మొత్తమును ప్రభుత్వానికి మంజూరు చేయవలెనని, తరువాత ముప్ఫయి ఆరవ నంబరు అభ్యర్థనకూడ ప్రతిపాదన చేసినాను. సాంఘిక వికాస కేంద్రాలు, జాతీయ విస్తరణ సేవ, స్థానికాభివృద్ధి పనులక్రింద రు 5,34,19,300 లకు మించని మొత్తమును మంజూరు చేయవలసినదని కోరినాను 36 వ ప్రతిపాదనకు సంబంధించిన నా ఉపన్యాసాన్ని సభ్యులకు అందచేశాను. మునిసిపాలిటీస్‌కు సంబంధించిన portion లోని కొన్ని విషయాలు నేను ఇంగ్లీషులో చదువుతాను. ఆ భాగాన్నికూడ తర్జుమాచేసి రేపు ఉదయానికి గౌరవసభ్యులకు అందేటట్లు చూస్తాను.

The erstwhile Government of Hyderabad in the year 1954 sanctioned a grant of Rs. 10,28,500 to the Hyderabad Municipal Corporation for a period of 3 years from 1954-55 onwards for meeting the expenditure on account of payment of increased salaries and allowances under the recommendations of the Pay and Service Commission and to provide a few essential amenities in the City. The sanction of the grant was also intended to enable the Corporation to tide over the financial difficulties faced by it and stabilise its finances within a period of 3 years. The grant was continued, at the request of the Corporation in the year 1957-58 and 1958-59 subject to the condition that it will not be continued any longer. Again in 1959-60 the grant was sanctioned subject to the condition that it should be used for certain specified works and the grant will not be sanctioned in the ensuing years. Accordingly, the grant was not sanctioned for 1960-61.

The Corporation has again come up to the Government with a request for continuance of the grant so that it may show justifiable progress in the maintenance and improvement of public amenities. The Government have considered the request particularly in view of the constitution of a single Corporation for the Cities of Hyderabad and Secunderabad and provided a grant of Rs. 4,75,000 to City and Town Municipalities in the Telangana region.

A sum of Rs. 4 75 lakhs has been provided in the revised estimates for 1960-61 for sanction of grant to the City and Town Municipalities in Telangana Region and the Municipal Corporation, Hyderabad. These finances are intended to such of the City Municipalities and Town Committees whose finances are in deficit on account of the enforcement of the erstwhile Hyderabad Government. Out of Rs. 4.75 lakhs in the revised estimates for 1960-61, a sum of Rs. 4,71,675 has been sanctioned to the City and Town Municipalities and the Secunderabad Municipal Corporation and the balance of Rs. 3,325 which is not required, has been surrendered to the Finance Department. A similar provision of Rs. 4.75 lakhs has been made in the Budget Estimates for 1961-62 for the same purpose.

A sum of Rs. 30 lakhs has been provided in the Revised Estimates for 1960-61 for sanction of grants-in aid to the Municipalities and Local Bodies to meet 50% of the extra cost on account of the revision of pay scales and allowances of their employees. A sum of Rs. 18 lakhs has been allocated to the Health, Housing and Municipal Administration Department and Rs 12 lakhs to the Planning and Local Administration Department out of the provision of Rs. 30 lakhs. The provision has been made in accordance with the recommendation of the Pay Committee.

Under the Head 'Town Planning' a provision of Rs. 4,21,000 has been made in the Budget Estimates for 1961-62. This item consists of two heads of account as indicated below:

| | | |
|---|---|---|
| (a) Regular Establishment | | Rs. 1.67 lakhs |
| (b) Mobile Units | | Rs. 2.54 lakhs |
| | Total | Rs. 4.21 lakhs |

(a) *Regular Establishments :* Under this head, the usual expenditure required for the pay and allowances of the staff and other incidental expenditure is provided for both in the revised estimates for 1960-61 and budget estimates for 1961-62. Besides, this expenditure of Rs. 1.53 lakhs in the revised estimates for 1960-61 and Rs. 1 56 lakhs in the budget estimates for 1961-62, an amount of Rs 0.09 lakhs in the revised estimates for 1960-61 and Rs. 0.11 lakhs in the budget estimates for 1961-62 is also provided for towards expenditure on the T. P. staff employed for Community Development. This expenditure was previously being debited to the head of account 63-B. But now this staff is also considered as part and parcel of the regular establishment, as Community Development is also considered as a regular feature of the Department.

(b) *Mobile Units :* The Mobile Unit Organisation has been created temporarily to prepare Master Plans for the twin Cities of Hyderabad and Secunderabad and for certain other selected towns. This organisation is functioning since two years. This organisation consists of the City Mobile Unit and Urban Mobile Unit. Each Unit is functioning under a Deputy Chief Town Planner. The City Unit is expected to prepare the Master Plans for the twin cities of Secunderabad and Hyderabad within a period of 3 years.

The Urban Unit is located at Guntur. It has so far attended to the preparation of Master Plans in the following six Municipal Towns and the Master Plans of these towns are expected to be ready shortly ;

(1) Vijayawada,
(2) Visakhapatnam,
(3) Guntur,
(4) Rajahmundry,
(5) Kakinada,
(6) Nellore.

The Urban Unit will be taking up the work relating to preparation of Master Plans for the following 4 towns during the year 1961-62 :

(1) Tenali,
(2) Eluru,
(3) Masulipatam,
(4) Anantapur.

The entire expenditure on this organisation is recoverable from the local bodies concerned

Realising the growing importance and acuteness of housing problem, the former Government of Hyderabad enacted legislation to provide for measures to be taken to deal with and satisfy the need of housing accommodation. The legislation enacted in this behalf goes by the name : 'The Hyderabad Housing Board Act of 1956'.

The above act was enforced in Telangana Region in the first instance during 1960 and the Hyderabad Housing Board is brought into being in this region with effect from 1-7-1960. For the time being the Board is manned by a paid chairman and four members (three non-officials and one official).

A bill to extend the scope of the applicability of the Hyderabad Housing Board Act and its jurisdiction to the entire State of Andhra Pradesh is awaiting legislation. As per Sub-Section 3 of Section 58 of the Hyderabad Housing Board Act, 1956, the Government shall, every year, make a grant to the Board a sum equivalent to the administrative expenses of the Housing Board.

Keeping this obligation on the part of the Government in view, the State Finance Department have provided a sum of Rs. 5,63,600 in Budget Estimates for the ensuing financial year, i. e. 1961-62 under Major Head 57 Miscellaneous, Minor-Head - 1 - Mis. and unforeseen charges - Sub-Head T (iii) Grant to the Hyderabad Housing Board to enable the Board to meet its requirements under its administrative expenses.

## *DEMAND No. XXXV — Local Administratton Rs. 68,13,800*

*Sri P. Rajagopala Naidu :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

For not conducting secret elections to Panchayats.

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

For not alloting 75% of the revenue collections made in the Panchayats to them respectively and make them self-sufficient.

*Temporary Chairman:* Motions moved.

*Sri S. Vemayya:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by - Rs. 100

నెల్లూరు టవున్‌లో చెట్టిగుంటరోడ్డు హరిజనులకు బ్రిడ్జి కట్టుటలో అనేక సంవత్సరములు జాప్యం చేయుచున్నందుకు.

*Temporary Chairman :* Motion moved.

*Sri Besetti Appa Rao*: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

For not bringing integrated Act for Municipal Administration.

To reduce the allotment of Rs. 68,13,800 for Local Administration by Rs. 100

To criticise the Government for not conducting secret elections in Panchayats.

*Temporary Chairman :* Motions moved.

## *DEMAND No. XXXVI — Community Development Projects, National Extension Service and Local Development Works — Rs. 5,34,19,300*

*Sri P. Rajagopal Naidu :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,34,19,300 for

Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

To criticise the Government, for not appointing an independent Grants Commission to allot funds to various Zilla Parishads, Samithis and Panchayats in the State.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

For not reducing the number of officials in C. D. Blocks.

*Temporary Chairman*: Motions moved.

*Sri K. L Narasimha Rao :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

జిల్లా పరిషత్తు, సమితులకు ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిని అవలంబించనందుకు, యీ సంస్థలలో ఉపాధ్యాయులు ట్రాన్సఫర్సు విషయములోను, ఉద్యోగాల నియామకములోను, ఎరువులు, ఇతర అప్పులు యివ్వటంలోను రాజకీయ పక్షపాత వైఖరిని అరికట్టనందుకుగాను.

*Temporary Chairman :* Motion moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లా, సర్వేపల్లి గ్రామ హరిజనులకు మంచినీళ్లు బావిని త్రవ్వించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లా, ఆత్మకూరు తాలూకా పడగండ్ల గ్రామ హరిజనులకు మంచినీళ్ళు బావి త్రవ్వించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

జిల్లా పరిషత్తులలో ముఖ్యంగా నెల్లూరు జిల్లా పరిషత్తు నాన్ బ్లాకు ప్రాంతాలలో ఉపాధ్యాయులను ఏ నిబంధనలు లేకుండానే అక్రమంగా బదిలీ చేసినందుకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరు జిల్లా పొదిలి బ్లాక్ సమితి ప్రెసిడెంటు ఎన్నిక గత సంవత్సర అక్టోబరు నెల 4 వ తేదీ జరిగిన తర్వాత కూడా జిల్లా పరిషత్తువారు సమితి ప్రాంతంలో ఉపాధ్యాయులను అక్రమంగా బదిలీ చేసినందుకు

*Temporary Chairman :* Motions moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

మాచర్ల బ్లాకులో, జాతీయ నీటి సరఫరా పారిశుధ్య పథకం క్రింద నుంచిన నీటి సప్లయి పథకం అనేక గ్రామాలలో సక్రమంగా పనిచేయక, ప్రజలను యిబ్బందులకు గురిచేస్తున్నందులకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలో యింతవరకు ఒక బ్లాకు కూడా మంజూరు కాకుండ ప్రభుత్వము చేయుచున్న పక్షపాత విధానమును చర్చించుటకు.

*Temporary Chairman :* Motions moved.

*Sri Uppala Malsoor :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నల్లగొండ జిల్లా పరిషత్తులో ఉద్యోగాలు సెలక్టు చేసే కమిటీలోకి ప్రతిపక్ష సభ్యులను తీసుకోకుండా, లేక ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు తీసుకోకుండానే

ఏకపక్ష నిర్ణయాలు చేస్తూ పరిపాలనా యంత్రాంగాన్ని తమ రాజకీయ స్వార్థానికి ఉపయోగించుచున్నందున.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులు అప్పులు గాని లేక సబ్సిడీ బాపుల మంజూరీ యివ్వటంలో పాలకవర్గం రాజకీయ పక్షపాతం చూపించుతున్నందున

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

సూర్యాపేట బ్లాకు సమితి అధ్యక్షులు సమితి కారును ఎక్కి తిరగడానికి ఉపయోగిస్తూ, ఒక సందర్భములో ఎక్కువమంది కార్యకర్తలు ఎక్కి కారును విరగగొట్టినా దీని విషయంలో జిల్లా పరిషత్తు ఎలాంటి చర్య తీసుకోనందున

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

సూర్యాపేట బ్లాకు సమితి అధ్యక్షులు రైతులకు తక్కావి దరఖాస్తులను ఆపుచేసి తాము అనుకున్న వారికే వారి దరఖాస్తులు తర్వాత వచ్చినా మొదలు మంజూరి యిచ్చినందున

*Temporary Chairman :* Motions moved.

*Smt. A. Kamala Devi :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

రైతులకోసమనే పేరుతో నిత్యం కుమ్మరించబడుతున్న లక్షలాది అభివృద్ధి స్కీముల నిధులు కాంగ్రెసు నాయకుల పరం, భూస్వాముల పరం చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

ప్రజాతంత్ర వికేంద్రీకరణ పేరుతో కాంగ్రెసుపార్టీ నాయకత్వము భూస్వాములు తమ ఆదాయ వనరులుగా అధికార సాధనాలుగా ఉపయోగించుకుంటున్న విషయం చర్చించుటకై.

*Temporary Chairman :* Motions moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరుజిల్లా పరిషత్తువారు వెంకటగిరి హైస్కూలులో సైన్సు అసిస్టెంటుగా పనిచేస్తున్నవారు మెటర్నిటీ లీవుమీద వుండగా ఆమె ఫుల్లీ క్వాలిఫైడ్ నివాసి అయిఉండగా అట్టి పసిబిడ్డ తల్లిని విద్యా సంవత్సరం మధ్యలో (1960-61) బిట్రగుంటకు ట్రాన్స్‌ఫర్ చేసి—ఫుల్లీ క్వాలిఫైడ్ గాని టీచరును కావలినుండి వెంకటగిరికి మార్చగా యీ విషయాన్ని ప్రభుత్వానికి తెలిసినప్పటికి ఇంతవరకు ఆమెను వెంకటగిరికి మార్చని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అసమ్మతి తెలుపుటకు

To reduce the allotment of Rs. 5,34,19,300 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

నెల్లూరుజిల్లా పరిషత్తువారు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు హెడ్ మాస్టరుగారిని—ఒక సింగిల్ స్కూలు టీచరుగా శ్రీహరి కోటవంటి అనారోగ్య ప్రదేశానికి ట్రాన్స్‌ఫర్ చేయగా ప్రభుత్వం ఇట్టి అక్రమాన్ని అరికట్టనందుకు.

*Temporary Chairman :* Motions Moved.

*శ్రీ బి. నరసింహారెడ్డి (సూర్యాపేట-జనరల్) అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన కమ్యూనిటీ డెవలప్‌మెంట్, నేషనల్ ఎక్స్‌టెన్షన్ స్కీములకు సంబంధించిన డిమాండు చాలాముఖ్యమైనది అనుటలో సందేహంలేదు. కమ్యూనిటీ ఉద్యమాన్ని అమలు జరపటానికి మనం మనరాష్ట్రంలో కొత్త ప్రయోగాన్ని ప్రారంభించాము. 1¼ సంవత్సరాలైన తరువాత ఆ ప్రయోగం ఎంతవరకు జయప్రదమైనదని మనం ఈనాడు పరిశీలించుకొంటున్నాము. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అంటే సమస్త జనుల అభివృద్ధికి, సామాజిక అభివృద్ధి ప్రతిబింబించే ఉద్యమం అని ఆ సర్వే కమిటీవారి రిపోర్టులో చెప్పబడింది. దానిని ప్రజలు ఐచ్ఛికంగా పాల్గొనే ఉద్యమంగా ముందుకు తీసుకుపోవాలని చెప్పారు. అదేవిధంగా దేశ భవిష్యతుకు రూపురేఖలు దిద్దుకొనటానికి రెండవ పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా నడిపించుకొనటానికి జిల్లా పరిషత్తులు, పంచాయితి సమితులు ఏర్పాటు చేశాము ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రత్యక్షపాత్ర నిర్వహించే మహత్తర ఉద్దేశంతో వాటిని ప్రారంభించాము. కాని వాటిని పని

చేయించటంలో వాటి విలువలను తెలుసుకొని సిబ్బంది వాటిని అమలు చేయటం జరుగుతున్నదా? మన ఉద్దేశాలు సార్థకం అవుతున్నయ్యా? ఈ 1½ సంవత్సరాలలో ఆ spirit ను అర్థం చేసుకున్నారా లేదా అనేది ఒక్కసారి పరిశీలించుకోవాలి వాటిని పరిశీలించటానికి ఈ ఎసంబ్లి ఈనాడు ఒక గీటు రాయి కాబోతున్నదని నా అభిప్రాయం జిల్లాపరిషత్తులకు, పంచాయితి సమితులకు కొన్ని అధికారాలను ఇచ్చాము కాని ఆ అధికారాలను ఇవ్వటంలో ఆ చట్టంలో ఆ ఉద్దేశం స్పష్టంగా ప్రతిబింబించలేదని నా ఉద్దేశం. వయోజన వోటింగుద్వారా ఎన్నుకొన్నప్పుడే నిజమైన ప్రయోజనాలు ప్రతిబింబిస్తాయి. కాని అలా జరగటంలేదు ఒక జిల్లాలో 12, 15 లక్షలమంది జనాభావుంటే మొత్తం ఆజిల్లా అంతా 30, 35 మంది సమితి అధ్యక్షుల చేతుల్లో వుంచబడింది. అలా అశేష ప్రజానీకంయొక్క భవిష్యత్తు ఆ కొద్దిమంది చేతుల్లో పెట్టినప్పుడే మన ఉద్దేశాలకు విఘాతం కల్గింది

(*Sri P. Rajagopala Naidu in the Chair*)

రెండవది, ఈసమితులు నిజమైన majorityని, నిజమైన ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించేటటువంటివి కాకుండా, ఒకచోట అవసరమైతే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన majority ని minority గా కూడా మార్చగల గారడీ ఇందులో కల్పించబడినది. అక్కడ ఆ జిల్లాకు, స్థానిక ప్రయోజనాలకు, సమస్యలకు సంబంధం లేనటువంటివారిని అనేకమంది కొత్తవారిని వీటిలో దిగుమతి చేయడానికి అవకాశం కల్పించబడింది దాని ఫలితంగా నల్లగొండ జిల్లాలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైనటువంటి ఒక majority అక్కడ ఉండగా, ఆ majority తల్లక్రిందులు చేయబడి, అమాంతంగా దానికి సంబంధంలేని అనేకమంది కొత్తవారిని దింపి, అక్కడ majority ని minority గా చేయగలిగారు. అట్లాగే క్రిష్ణాజిల్లాలో అక్కడ ప్రజానీకంచే, వయోజనులచే ఈ చట్టంప్రకారంగా ఎన్నుకోబడినటువంటివారు majority లో ఉండగా, ఆ majority ని minority చేయగల అవకాశం ఈ చట్టములో కల్పించింది. ఇక ఈ పరిషత్తుల కార్యక్రమము, వివిధ స్కీములను అమలుజరిపేటటువంటి Standing Committees విషయం చూచినట్లయితే, ఇవి ఆ స్కీములను అమలుజరిపేందుకు సాధనాలుగా ఉన్నప్పుడు, అన్నిపక్షాల అభిప్రాయాలను, అన్నిరకాల ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేటటువంటివిగా ఉండవలసినదానికి బదులు కేవలం ఒక majority Party వారికి సంబంధించి ఉండేవిధంగా అవకాశం కల్పించబడింది కనీసం proportional representation basis మీదనైనా అన్ని పార్టీలవారికి అవకాశం ఇచ్చి, ఈ స్కీములను అమలుజరపడంలో అన్ని పార్టీల సహకారం

ఉండేటట్లు ఇందులో ఏర్పాటులేదు. ఆవిధంగా ఈ Standing Committees పార్టీ కమిటీలుగా తయారుకావడానికి అవకాశం కల్పించబడింది. ఈవిధంగా ఈనాడు ఈ పరిషత్తులు, సమితులు ఏ ఉద్దేశాలతో అయితే ఏర్పరచినారో, ఆ ఉద్దేశాలకు పూర్తిగా భిన్నంగా జరుగుతున్నది Community అన్నప్పుడు, community లో ఉన్నటువంటి అత్యధిక జనాభాయొక్క ప్రయోజనాలకు భిన్నంగా, కొద్దిమందివర్గాల చేతుల్లోకి ఈ పరిషత్తులు పోవడానికి అవకాశం ఏర్పడింది మనము చూచాయగా చూచుకొంటే, ఈవేళ కృష్ణాజిల్లా పరిషత్తు ఒక పెద్ద రాజావారి చేతిలో ఉంది. అలాగే మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తు, ఇంకా ఇతర జిల్లాపరిషత్తులు పెద్ద పెద్ద భూస్వాముల చేతుల్లోనో, లేక కాంగ్రెసు పార్టీ నాయకుల చేతుల్లోనో ఉన్నాయి. ఈ Standing Committes వారికి అనుకూలంగా ఉండేవిధంగా ఉన్నాయి. దీనికి మొదట ఈ చట్టములోనే అవకాశం కల్పించబడింది పునాదిల్లోనే ఈ విఘాతానికి కావలసిన బీజాలు వేసుకోబడినాయని మనవిచేస్తున్నాను. వాస్తవానికి మంత్రిగారి ఉపన్యాసాన్ని, వారి ప్రయత్నాన్ని ఇక్కడ శంఖించే సమస్యలేదు కాని ఇంతకాలం తరువాత ఈ మహత్తర ప్రయోగాన్ని అమలుజరుపడంలో ఈ పథకాన్ని మనం ఏ శక్తుల చేతుల్లోకి ఇచ్చామో, ఆ శక్తులు వీటిని నిజంగా అర్థంచేసుకొని నిజాయితీతో ఆ స్కీములు అమలుచేస్తాయని చెప్పడానికి సాహసించలేని పరిస్థితులలో మనము ఈనాడు పడ్డాము అంటే, నిజానికి మన ఆంధ్రప్రదేశ్ శాసనసభ చింతించాలి, మనమందరము కూడా చింతించాలి, అందరికంటె ఎక్కువగా మంత్రిగారు చింతించాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే, ఈ పరిషత్తులు వచ్చినతరువాత, వీటికి దఖలుచేయబడిన అధికారాలు అమలుజరపడంలో వీరు అనుసరించే విధానాలు, పద్ధతులు చూస్తే చాలా ఆశ్చర్యంవేస్తుంది అసలు వీటిని మన శాసనసభ చాలా తీవ్రంగా ఖండించే పరిస్థితులు కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు ఇప్పుడు education విషయంలో చూడండి. అనంతపురం జిల్లాలో ఆదినారాయణరెడ్డిగారు వ్రాసినటువంటిది అనుకోండి దానికి ఇంతవరకు ఎవరు కూడా, ఏ పత్రికలుగాని contradict చేయలేదు. అందులోని సారాంశము తీసుకొన్నప్పటికినీ ఈ విద్యావిషయంలో దానియొక్క ఉద్దేశానికి భిన్నంగా జరిగిందని అందరు కూడా ఒప్పుకుంటారని నేను ఆశిస్తున్నాను.

*శ్రీ కల్లూరి సుబ్బారావు (హిందుపూర్-జనరల్): ఏ ఆదినారాయణ రెడ్డో సరిగా చెప్పండి, ఆ పేరుగలవారు చాలామంది ఉన్నారు.

టెంపరరీ చైర్మన్: సరే కూర్చోండి.

శ్రీ బి. నరసింహారెడ్డి సరే, కంబదూరు సమితికి సంబంధించి ఓబయ్య గారు అనే అధ్యక్షులు ఉన్నారు. ఈ సమితిలో 118 మంది teachers ఉన్నారు. ఒక సంవత్సరంలో అంటే 1959 నుంచి ఆ డిసెంబరు 1961 వరకు 91 బదిలీలు 5 suspensions ఆ సమితిలో జరిగినాయి. ఆ suspensions కూడా చాలా విచిత్రంగా, హాస్యాస్పదంగా ఉన్నాయి శ్రీమారావు అనే ఆయనకు కుందుర్తి నుండి చింతర్లపల్లికి మారుస్తూ B. D. O order వేసినారు ఆ ఆర్డరుప్రకారం ఆయన చింతర్లపల్లికి పోయేదానికి తయారయ్యేసరికి ఓబయ్యగారు వెంటనే ఒక ఉత్తరం వ్రాశారు, వారు మరొక ఊరికి వెళ్ళవలసిందని, చింతర్లపల్లికి వెళ్ళడానికి వీలులేదని సరే అతను మహంతపురంనకు వెళ్ళవలసిందని వ్రాశారు. దాని ప్రకారం మహంతపురంనకు వెళ్ళాలని తిరిగి సిద్ధమవుతూ ఆ శ్రీమారావు అనే టీచరు ఆ మహంతపురములో కొత్త స్కూలు start చేయాలి కాబట్టి దగ్గర ఉన్న ఒక headmaster శ్రీమాశాస్త్రి అనే అతనిని తీసుకొని అక్కడికి వెళ్ళారు తీరా అక్కడికి వెళ్ళేసరికి అధ్యక్షులు అయిన ఓబయ్యగారు శ్రీమా శాస్త్రిని నీవు ఇక్కడే ఉండమని అన్నారు అంటే అప్పుడు వారికి ఆలోచన తోచిందన్నమాట. ఇది సమితి, సమితికి ఒక బాధ్యత ఉన్నదని, శ్రీమాశాస్త్రిని అక్కడ ఉంచి, శ్రీమారావును మరల ఇంకొక ఊరికి మార్చారు ఇంకొక ఉదాహరణ చూడండి. వెంకటేశ్వరరావు అనే టీచరును ఎన్నోసార్లు బదిలీ చేశారు కన్నిపల్లినుంచి బొచ్చుపల్లికి, బొచ్చుపల్లినుంచి కన్నిపల్లికి, కన్నిపల్లినుంచి బండమీదపల్లికి, బండమీదపల్లినుంచి నాగాయపల్లికి, నాగాయపల్లినుంచి నాగిరెడ్డిపల్లికి, ఇన్ని బదిలీలు అయిదు ఆరు నెలలలో జరిగాయి

శ్రీ పి. రంగారెడ్డి . ఆ పత్రిక ఏది, ఏ తేదీది ?

శ్రీ బి నరసింహరెడ్డి : 25-2-61 వ తేదీ విశాలాంధ్ర అట్లాగే శ్రీరాములు అనే teacher ఉన్నాడు. అతను ఇంతవరకు స్థానిక రాజకీయాలలో ఎక్కువగా సహకరించేవాడు. కాని, ఓబయ్యగారు అధ్యక్షులుగా వచ్చిన తరువాత, ఈయనతో రాజకీయాలలో ఆ teacher కొంచెం భేదించడం జరిగిన కారణమున, ఆ శ్రీరాములు అనే teacher ను ఏలాంటి కారణం లేకుండానే, ఏదో drama లో management permission లేకుండా act చేసినాడనే నెపముతో అతనిని వెంటనే suspend చేయడం జరిగింది. ఆ రకంగా మొత్తానికి ఒక సంవత్సరములో 118 టీచర్లకి, 91 మందిని బదిలీ చేశారు, అయిదుగురిని suspend చేశారు అట్లాగే వెంటికల్లదిన్నె అనేచోట ఒక కాంగ్రెసు ప్రముఖులు ఉన్నారు వారి అల్లుడు కూడలిలో కొంచెం దూరంగా ఉన్నాడు అల్లుడు దూరంగా ఉన్నాడని వెంటనే అతనికి అత్తగారింటికి transfer చేయించుకొనడం

అనేది జరిగింది. అక్కడ ఉండే teacher ను ఎక్కడో పారవేసినారు. వారు అధ్యక్షులుగా రావడం, ప్రముఖులుగా ఉండడవల్ల ఆ అవకాశాన్ని తీసుకొని ఆ విధంగా చేశారు అంట్లాగె ఈ teachers బదిలీలు విషయం, అదంతా చూస్తే చాలా ఆశ్చర్యంగా కనిపిస్తుంది ఈ పరిషత్తులు వచ్చిన తరువాత, మామూలుగా తమకు అనుకూలంగా లేనివారిని, కాంగ్రెస్ పార్టీలో పనిచేశామని వారిని బదిలీలు చేసే విషయంలోగాని ఇతర విషయాలలోగాని మామూలు administrative rules ను violate చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. కనుక కాంగ్రెసు పార్టీలో పనిచేయకపోతే గత్యంతరంలేదు. రామన్నపేట అనే గ్రామములోను, మోదుకూరు అనే గ్రామంలోను కొంతమంది teachers బాహాటంగా కాంగ్రెసు organisers గా పని చేయడం జరిగింది. ఈ విధంగానే అనేకచోట్ల వారు ఇష్టం వచ్చినట్లు organisers గా పని చేసినటువంటి సందర్భాలు చాలా ఉన్నాయి. సూర్యాపేట తాలూకాలో ఆత్మకూరు అనే గ్రామంలో 5, 6 ఏళ్ళనుంచి ఒకాయన organiser గా పనిచేస్తున్నాడు నేను స్వయముగా చూశాను పెద్ద పెద్ద మంత్రులు మొదలగువారు పోతే, అక్కడ ఆయన పార్టీ తరఫున ఏర్పాట్లు చేస్తూ ఉంటాడు ఈ రకంగా teachers organisers గాను, పార్టీ workers గాను పనిచేయడం అనేది అనేకచోట్ల జరిగింది. సూర్యాపేటలో ఒక teacher ఎంతోకాలంనుంచి organiser గా పనిచేసేవాడు, ఈమధ్య జిల్లా పరిషత్తులో ఆయన ఉద్యోగంనుంచి వదులుకోనవలసిందిగా తాఖీదు వచ్చింది అంతకు పూర్వంవరకు ఐక్యంగా ఉండేవారు, అతనిని బాగా ఉపయోగించుకొనేవారు ఆవిధంగా అతడు ఉపయోగపడినంతకాలం అతనిని మందలించిన పాపాన పోలేదు. ఇదంతా దేనిని తెలియజేస్తుంది? మామూలుగా అధికారంలోకి రాగానే, ఇంత అక్రమంగాను, ఇంత అరాజకంగాను జరిగిందంటే ఏమి తెలియజేస్తుంది ? ఏక్ దిన్ కా రాజా అన్నట్లు, ఏదో ఎవరినో కుర్చీలో కూర్చోపెడితే ఏదో చేసినట్లు, ఆ పద్ధతిలో ఈ అధికార దుర్వినియోగం చాలా బాహాటంగా జరిగిందని చాలా స్పష్టంగా కన్పిస్తూంది.

అట్లాగే డబ్బు దుబారా విషయంలో చూడండి. లెక్కా పత్రంలేదు. రుజువు అయి ఎంక్వయిరీలో తేలిన ఉదాహరణలు ఉన్నవి. భువనగిరిలో B. D. O. మీద విచారణ వచ్చింది. అంబోతుల లెక్క అధ్వాన్నంగా ఉన్నది. వాటిని కొన్నట్లు అక్కౌంట్సులో ఉంటుంది. కాని అక్కడ అంబోతులు ఉండవు. రైతులకు బావుల క్రింద డబ్బు యిచ్చినట్లు ఉంటుంది. కాని ఆడబ్బు రైతులకు ముట్టదు. గొల్లెపల్లి గ్రామంలో అంబోతులు మంజూరు చేశామని చెప్పారు. ఆచరణలో అది జరుగలేదు.

సమితుల నిర్వహణ సక్రమంగాలేదు. సభ్యులందరినీ consult చేయరు information యివ్వరు ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలన సాగిస్తూ నిర్ణయాలు చేస్తున్నారు అ విధంగా నల్లగొండజిల్లా పరిషత్తు అధ్యక్షులు చేసిన నిర్ణయం ఉదాహరణకు చెబుతాను ఢిల్లీలో వ్యవసాయ ప్రదర్శనకు కొందరిని పంపాలి అందు కొఅకు తమ చేతుల్లో ఉన్న వారిని అయిదుగురిని, వారు కాంగ్రెసు ప్రముఖులో, వర్కర్స్, నాయకులో అనుకోండి. సెలెక్టు చేశారు ఆ విషయం స్టాండింగ్ కమిటీలో తేలేదు పరిషత్తులో information యివ్వలేదు

పంచాయతీబోర్డు అధ్యక్షులకు ట్రైనింగు యిచ్చుటకు టీచర్సును ఏర్పాటు చేయవలసి వచ్చింది అందుకొరకు తమ మురా కొట్లాటలలో అవసరమైన వారిని కొంతమందిని టీచర్సును వేశారు టీచర్సు క్లాసులోకి వెళ్ళితే అంతవరకు అక్కడ కూర్చున్నవారు వెళ్ళిపోవటం, ఆ క్లాసులు సంపూర్ణంగా విఫలమవటం జరిగింది పరిషత్తులు, సమితులు, యీ రకంగా function అవుతున్నవి

అప్పులు మంజూరు చేయాలని శాంక్షన్ వచ్చినప్పుడు అప్పుల కమిటీ కంటె ముందు ఒక కమిటీ కూర్చుంటుంది. తమ అనుయాయులకు పంపకం చేయుటకు లిస్టులో వేసి, ప్రతిపక్షం సూచించినవి ఏమీ ఖాతరు చేయకుండ నిర్ణయించటం జరుగుతుంది. కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు రాజీనామా యిస్తేనే అప్పులు యిస్తామని. అనేక సందర్భాలలో అనేక పద్ధతులు వారు అవలంబిస్తున్నారు

సెలెక్షన్ కమిటీ ఉన్నది. కనీసం కమిటీలు డెమాక్రటివ్‌గా పనిచేయకుండా నిర్ణయాలు సాగించే పద్ధతిలో నడుపుతున్నారు సెలెక్షన్ కమిటీ నియామకం అందుకు ఒక ఉదాహరణ అందులో తమ యిష్టము వచ్చినవారిని ఏర్పాటు చేసుకొని తమవారికి ఉద్యోగాలు యిచ్చుకొనుటకుఅనేకమంది అర్హతకలవారిని తోసివేయటం, తమ పార్టీమురాను బలపరచుటకు దీనిని ఒక సాధనంగా ఉపయోగిస్తున్నారు. సెలెక్షన్ కమిటీ విషయమై శాసనసభలో కూడ చర్చ వచ్చింది. ఈ స్థానిక సంస్థల ద్వారా అధికార వికేంద్రీకరణ ఒక మహత్తర ప్రయోగం అయినప్పటికీ, దాని విలువ తెలియనివారి చేతుల్లో అది పడింది, అందువల్ల తీరని విఘాతం కలిగింది, ఆ ప్రయోగాన్ని ఖూనీచేయుట కూడ జరిగింది వికేంద్రీకరణ సిద్ధాంతంతో ఎవరికీ భేదాభిప్రాయంలేదు. ఆ సిద్ధాంతాలు, ఉద్దేశాలు అర్థంచేసుకొని అమలుచేయగలిగినవారి చేతుల్లో ఉంటేనే

సక్రమంగా అమలుజరుగుతాయి. లేనిచో తీరని విఘాతం కలిగించుట తప్ప మరొకటికాదు.

మొత్తం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఖర్చు యిందులో చూపించారు. అప్పులకోసం 30% యిచ్చామని చెప్పారు. అప్పులు సామాన్యరైతులకు అందుట లేదు. ఈ రూల్సు చూస్తే మాగాణీ 15, 20 ఎకరాల పైనఉన్నవారికే అప్పులకు అవకాశం ఉన్నది. తెలంగాణాలో 50 ఎకరాల లోపువారికి అవకాశం లేకుండా ఉన్నది అక్కడ సిబ్బందిని లోబరుచుకొని, తమ అనుయాయులకు, భూస్వాములకు యిచ్చే పద్ధతిలో అమలుజరుపుతున్నారు. తమ అనుయాయులకు, భూస్వాములకు ఆయిల్ ఇంజన్సు, వారికి కావలసిన పరికరాలు, ఎరువులు మొదలైనవి సప్లయిచేసే ఏజన్సీలుగా పరిషత్తులను, సమితులను తయారుచేశారు. అసలు కమ్యూనిటీ అభ్యుదయంఅంటే ఏమిటి ? మొత్తం ప్రజానీకంఅంతా పాల్గొనాలి అందుకొరకు దీని మొత్తం చట్టాన్ని మార్చాలి ఎన్నికల విధానం మారాలి Standing Committees పనిచేసే పద్ధతులు మారాలి ఇప్పుడు అవి ఎలా పనిచేస్తున్నాయి ? అధికారంలో ఉన్నవారు ఎజండాలు తీసుకువస్తే, వాటిని మంజూరుచేసేవిగా ఉన్నవి ఈ స్కీమ్సు అమలుజరిపే Executive Committees గా లేవు. చాల దుర్గతి పట్టింది

పంచాయితీబోర్డు ఎన్నికల సందర్భంలో చాల అరాచకం జరుగుతోంది అనేక సందర్భాలలో పక్షపాతం జరిగిన విషయం అందరికీ తెలుసు దివి తాలూకాలో మండలి కృష్ణారావుగారు, పార్లమెంటు సభ్యుడు ఉన్నారు. వారి కారణంగా ఉల్లిపాలెం గ్రామ అధ్యక్షుని ఎన్నిక వాయిదాపడింది ఏపూరు గ్రామంలో మాకు మెజారిటీవచ్చే పరిస్థితి ఉంటే, టెలిగ్రాం యిచ్చి ఎన్నికలు వాయిదావేయించారు మా నల్గొండ జిల్లాలో పంచాయితీలకు సక్రమంగా ఎన్నికలే జరగలేదు. అంతా దేశముఖుల దారిదోపిడీ, జీపులతో వచ్చి ఓటర్సును ఎత్తుకుపోవటం జరిగింది

గ్రామాలలో కర్ణాలు, మునసబులు పంచాయితీ బోర్డులకు దఖలుచేయవలసిన అధికారాలు దఖలుచేయుటలేదు. వారు పంచాయితీబోర్డు అధ్వర్యంలో లేకుండ ఇండిపెండెంటుగా పనిచేస్తున్నారు. పంచాయితీబోర్డు పన్నులు వసూలుచేసే ఏజన్సీలుగా ఉన్నవి. డెవలప్‌మెంట్ స్కీమ్సులో స్వతంత్రంగా పాల్గొనే అవకాశంలేదు. వీటి విషయంలో ప్రభుత్వ ఉద్దేశం సార్థకం కావటం లేదు. అందుకొరకు వీటి చట్టాన్ని పునాదులకు మార్చినప్పుడే వీటి ఉద్దేశాలు నెరవేరగలవని మనవిచేస్తున్నాను.

*శ్రీ బి అప్పారావు (అనకాపల్లి) : అధ్యక్షా, ఈ డిమాండుపై చర్చ- గొంగళిలో భోజనంచేస్తూ, వెంట్రుకలు వెతకటంలా ఉన్నది. ఇది అలక్షణాలతో నిండిఉన్నది స్థానిక సంస్థల పరిపాలనాచట్టం ప్రవేశపెట్టేటప్పుడు మంత్రిగారు దీనిని పరిశీలనార్థం ప్రవేశపెడుతున్నామని, యిందులో వచ్చే అనుభవాల రీత్యా యీ చట్టాన్ని సవరింమకోవచ్చునని చెప్పారు ఇది ఎంతవరకు చేస్తారో నిదానించి చూడాలి. ఇది అధికార వికేంద్రీకరణంలా లేదు ఏకపార్టీరాజ్యానికి దారితీస్తున్నది ఈ చట్టాన్ని యిప్పుడున్నట్లుగా వదిలివేస్తే కమ్యూనిస్టుల పోకడలో పోతున్నది తప్పితే, మహాత్మాగాంధిగారి సిద్ధాంతాల పోకడలో పోవటంలేదు.

ఈనాడు కాంగ్రెస్‌పార్టీ మెజారిటీలోఉండి, జిల్లా పరిషత్‌లలో ఎం.ఎల్. ఏ లను, ఎం పి లను, ఎం ఎల్. సి. లను తీసుకువచ్చి పెట్టటం జరిగింది ఇది ఏకపార్టీ నియంతృత్వం కాక మరేమిటని ప్రశ్నిస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీయటానికి, కొంతమంది కాంగ్రెసువారికి ఉద్యోగాలు కల్పించటానికి మాత్రమే యీ జిల్లా పరిషత్, పంచాయితీ సమితుల చట్టం చేయబడినట్లు స్పష్టంగా అర్థం అవుతున్నది కాంగ్రెస్‌వారు మహాత్మాగాంధీగారి పేరు చెప్పుకొంటున్నారు. కాని, మహాత్మా గాంధీగారి ఆశయాలను నెరవేర్చటానికి ఏ మాత్రం ప్రయత్నం చేయనటువంటి యీ ప్రభుత్వానికి గాంధీగారి పేరు చెప్పుకొనే అర్హత లేదు. కాబట్టి యీ ప్రభుత్వం వెంటనే జిల్లా పరిషత్‌లలో పంచాయితీ సమితిలలో సీక్రెట్ వోటింగ్ పద్ధతి ప్రవేశపెట్టాలి అక్కడ సీక్రెట్ వోటింగ్ పద్ధతి పెట్టనంతవరకు, అక్కడనుండి ఎం. పి. లను, ఎం ఎల్ ఏ లను ఎం. ఎల్ సి లను ఉపసంహరించనంతవరకు — పరిపాలనా వికేంద్రీకరణ అమలు జరిపామని, ప్రజలకు అధికారాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పటానికి హక్కు లేదు. జిల్లా పరిషత్‌లలో ఎం ఎల్ ఏ, ఎం. పి, ఎం ఎల్ సి. లు ఉన్నంతవరకు, వారి ఇంటర్‌ఫియరెన్స్ అక్కడి పరిపాలనా రంగంలో ఉండక తప్పదు. మన ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డిగారు పబ్లిసిటీ శాఖనుకూడ నిర్వహిస్తున్నారు. పబ్లిసిటీ శాఖకూడ వారి చేతిలోనే ఉండటంచేత, వారి ప్రచారం గోబుల్స్ ప్రచారం కాకుండా చూచుకోవలసిందిగా కోరుతున్నాను. లేకపోతే మంత్రి పి. రంగారెడ్డిగారు గోబుల్స్ ప్రచారం చేస్తున్నారని ప్రజలు అంటారు. ఆ విషయం మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. పురపాలక సంఘాలకు సంబంధించిన డిమాండ్స్‌నుకూడ నేను ప్రవేశపెట్టటం జరిగింది. పురపాలక సంఘాల చట్టాన్ని ప్రభుత్వం వెంటనే సవరించవలసిన అవసరం ఉన్నదని పురపాలకసంఘ అధ్యక్షులందరూ స్టాండింగ్ కమిటీస్‌లో

